
Ellen G. White Estate

# క్రీస్తు యొద్దకు మెట్లు



ఎలెన్ జీ. వైట్

# క్రీస్తు యొద్దకు మెట్లు

1వ అధ్యాయం - మానవుని యెడల దేవుని ప్రేమ................2
2వ అధ్యాయం - పాపికి అవసరమైన క్రీస్తు...................... 19
3వ అధ్యాయం - పశ్చాత్తాపం........................................31
4వ అధ్యాయం - పాపపు ఒప్పుకోలు.............................61
5వ అధ్యాయం - సమర్పణ...........................................72
6వ అధ్యాయం - విశ్వాసం, అంగీకారం............................84
7వ అధ్యాయం - పరీక్షించబడ్డ శిష్యత్వం.......................... 99
8వ అధ్యాయం - క్రీస్తు పోలికగా పెరుగుదల....................118
9వ అధ్యాయం - సేవా నిరతి, జీవితం...........................138
10వ అధ్యాయం - దేవుని గూర్చిన జ్ఞానం..................... 153
11వ అధ్యాయం - ప్రార్ధనాధిక్యత.................................. 168
12వ అధ్యాయం - సందేహం కలిగినప్పుడు................... 194
13వ అధ్యాయం - ప్రభువునందు ఆనందం....................213

https://m.egwwritings.org/te/

## 1వ అధ్యాయం - మానవుని యెడల దేవుని ప్రేమ

ప్రకృతి, దైవ ప్రత్యక్షతలు రెండూ దేవుని ప్రేమను గూర్చి సాక్ష్యమిస్తున్నాయి. పరలోక మందున్న మన తండ్రి జీవం, వివేకం, ఆనందానికి నిలయం. ఆశ్చర్యం కలిగించే ప్రకృతి సొగసుల్ని తిలకించినప్పుడు మానవుడి అవసరాలు ఆనందానికేగాక, సకల ప్రాణుల అవసరాలు సుఖ జీవనానికి అనుగుణంగా వాటి రూపకల్పన జరగడం గురించి ఆలోచించండి, భూమిని, కొండలను, సముద్రాన్ని, సువిశాలమైన్ల పంట భూముల్ని తెప్పరిల్లజేసి, ఉత్సాహపర్చే వర్షధారలు, సూర్యరశ్మి, సృష్టికర్త మన యెడల చూపుతున్న ప్రేమకు నిదర్శనాలు. తాను సృజించిన సకల ప్రాణుల దినదినావసరలను తీర్చేవాడు దేవుడే. కీర్తన కారుని ఈ చక్కని మాటలు గమనించండి...

“సర్వ జీవుల కన్నులు నీవైపు జూచుచున్నవి తగిన కాలమందు నీవు వారికి ఆహారమిచ్చుచుదువు నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి జీవి కోరికను తృప్తి

పరుచుచున్నావు

” కీర్తనలు 145:15,16

పరిశుద్ధంగా, సంతోషంగా జీవించేందుకు దేవుడు మానివుణ్ణి సృజించాడు. చూడ ముచ్చటగానున్న ఈ భూమి సృష్టికర్త చేతులనుండి వచ్చినప్పుడు క్షీణిత, శాపం చిహ్నాలు లేనేలేవు. ప్రేమ నిబంధనయైన దైవ ధర్మశాస్త్ర అతిక్రమణవల్ల దుఖ: మరణం ప్రాప్తించాయి. పాప ఫలితంగా చోటు చేసుకునే శ్రమల్లో సహితం దేవుని ప్రేమ ప్రదర్శితమౌతునేవుంది. మానవుడి నిమిత్తం దేవుడు నేలను శపించినట్లు బైబిలు చెబుబుతుంది. ఆదికాండము 3:17. ముళ్ళ తుప్పలు, గచ్చపొదలు, అనగా జీవితాన్ని శ్రమ ఆందోళనలతో దుర్భరంజేసే కష్టాలు, బాధలు, మానవుడి మంచికోరి ఏర్పాటయ్యాయి. పాపంవలన కలిగిన పతనం, దుస్థితినుంచి మానవుణ్ణి ఉద్ధరించడానికి అవసరమైన శిక్షణకు దేవుని ప్రణాళికలో ఇవి ఒక భాగం. నైతిక స్థాయి దిగజారినప్పటికీ ఈ లోకంలో ఉన్నది దుఖ:ము,

విచారముమాత్రమే అని అనుకోకూడదు. ప్రకృతి తీసుకోండి, అందులో నిరీక్షణ, ఆదరణ కలిగించే వర్తమానాలెన్నో వున్నాయి. ముళ్ళ పొదలపై పుష్పాలున్నాయి. ముళ్ళను కప్పివేస్తు గులాబీలున్నాయి. విచ్చుకుంటున్న ప్రతి మొగ్గమీద, మొలకెత్తుతున్న ప్రతీ గడ్డిపోచమీద "దేవుడు ప్రేమ అయిఉన్నాడు" అని వ్రాయబడివుంది. తమ ఉత్సాహ గీతాలతో వాయు మండలాన్ని కోలహాలపర్చే అందమైన పిట్టలు సున్నితమైన్ల రంగులు పులుముకొని గాలిలో సువాసనలు విరజిమ్మే పూలు, పచ్చని ఆకులతో ఆకాశాన్నంటే అడవి వృక్షాలు దేవుని శ్రద్ధాశక్తులకు తమ బిడ్డల్ని సంతోషంగా ఉంచాలి అన్న ఆయన అకాంక్షకు సాక్ష్యాలు.

దేవుని వాక్యం ఆయన శీలాన్ని ప్రత్యక్షపరుస్తుంది. తన ప్రేమను, కనికరాన్ని ఆయన తనంతట తానే ప్రచురపర్చుకొన్నాడు. "నీ మహిమను నాకు చూపుము'' అని మోషే ప్రార్థించగా "నా మంచితనమంతయు నీ ఎదుట కనబర్చెదను'' అని ప్రభువు సెలవిచ్చాడు (నిర్గమ 33:18,19)

ఇదే ఆయన మహిమ. మోషే ముందు దాటివెళ్తూ "యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములు గల దేవుడైన యెహోవా ఆయన వేయివేలమందికి కృపను చూపుచు, దోషమును, అపరాధమును పాపమును క్షమించును" అని ప్రకటించుకొన్నాడు (నిర్గమ 34:6,7)'' ఆయన జాలియును బహు శాంతమును" గలవాడు (యోనా: 4:2). "ఆయన కనికరము చూపుటయందు సంతోషించువాడు" (మీకా 7:18).

ఇహపర లోకాల్లోని అసంఖ్యాకమైన్ల చిహ్నాలు దేవుడు మన హృదయాలను తన తట్టుకు ఆకర్షించుకొంటున్నాడు. ప్రకృతి లోని అంశాలద్వారా మానవ హృదయాలకు సుపరిచితమైన మిక్కిలి సన్నిహిత బంధాల ద్వారా మనకు తనకు తాను ప్రత్యక్షపరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. అయినా ఇవి ఆయన ప్రేమకు అంతంత మాత్రపు సూచికలే. ఇన్ని నిదర్శనాలున్నా మంచికి విరోధియైన్ల సాతాను మనుషుల మనసులకు అంధత్వం

కలిగించినందున దేవుని పట్ల వారికి భయం ఏర్పడింది. ఆయన క్షమా గుణం లేని కర్కోటకుడు అని భావించారు. దేవుని న్యాయ వ్యవస్థపట్ల ప్రజల్లో దురభిప్రాయాలు పుట్టించేందుకు సాతాను కృషి చేసాడు. దయ, దాక్షిణ్యాలు లేని న్యాయాధిపతిగా, కఠినమైన్ల అప్పుల వాడిగా దేవుని చిత్రించాడు. కఠినమైన తీర్పు ఇచ్చేందుకు గాను ప్రజల దోషాలు, అపరాధాలు కనిపెట్టడానికి అసూయగా పరిశీలించే వ్యక్తిగా సృష్టికర్తను చిత్రీకరించాడు. మితిలేని దైవ ప్రేమను లోకానికి ప్రత్యక్షపర్చడం ద్వారా ఈ అంధకార ఛాయను తొలగించడానికి యేసు మానవుల మధ్య నివశించడానికి ఈ లోకానికి వచ్చాడు..

దైవ కుమారుడు తండ్రిని చూపించడానికి పరలోకంనుండి వచ్చాడు. “ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను” (యోహాను 1:18). “కుమారుడు గాకను, కుమారుడెవరికి ఆయనను బయలు పరచనుద్దేశించునో వాడు గాకను మరి ఎవడును

తండ్రిని యెరుగడు'' (మత్తయి 11:27). "తండ్రిని మాకు కనపరుచుము'' అని శిష్యుల్లో ఒకడు యేసును అడగ్గా, " ఫిలిప్పూ , నేనింత కాలము నీవద్దనుండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనబరుచుమని యేల చెప్పుచున్నావు? అని యేసు బదులు పలికాడు. (యోహాను 14:8,9).

లోకంలో తన కర్తవ్యాన్ని వివరిస్తూ యేసు ఇలా పలికాడు. ''బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డి వారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును, నలిగిన వారిని విడి పించుటకును, ప్రభువు హితవత్సరము ప్రకటిచుటకును ఆయన నన్ను పంపియున్నాడు" (లూకా 4:18) ఇదీ ఆయన సేవ. ఆయన మేలు చేస్తూ సంచరించాడు. సాతానుడి బాధితులందరిని ఆయన స్వస్థత పర్చాడు. ఏ ఇంటిలోను వ్యాధి మూలంగా బాధపడుతున్నవారు లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ఎందుకంటే యేసు ఆ గ్రామాల్లో తిరిగి

వ్యాధి గ్రస్తులను బాగు చేశాడు. యేసు దేవుని వలన అభిషేకం పొందినవాడని ఆయన సేవ నిరూపించింది. ప్రేమ, దయ, కనికరాలు ఆయన ప్రతికార్యంలోను గోచరించాయి. చిన్నారుల పట్ల ఆయన కరుణ కటాక్షాలు మెండు. మానవ అవసరాలు తీర్చగలిగేందుకుగాను మానవ నైజాన్ని ఆయన స్వీకరించాడు. నీరు పేదలు, అత సామాన్యులు నిర్భయంగా ఆయనను కలవగలిగారు. ఒదిగి మోకాళ్ళమీదకెక్కి మమతానురాగాలుట్టిపడే ఆ ముఖంలో చూడడానికి ముచ్చట పడేవారు.

ఒక్క సత్య వాక్కును కూడ యేసు అణిచివేయలేదు. ఎల్లపుప్పుడూ సత్యాన్ని ప్రేమతో పలికాడు. ప్రజలతో మసిలేటప్పుడు గొప్ప విజ్ఞతను దయతో నిండిని ఏకగ్రతను ప్రదర్శించాడు. ఆయన ఎన్నడును అమర్యాదగా ప్రవర్తించలేదు. ఎన్నడును అనవసరంగా ఒక్కమాటకూడ పలకలేదు. నొచ్చుకునే వ్యక్తికి అనవసరంగా నొప్పి కలిగించలేదు. మానవ బలహీనతను గర్జించలేదు. సత్యాన్ని

వచించాడుగాని దాన్ని ఎల్లప్పుడూ ప్రేమతోనేపలికాడు. వేషధారణను, అవిశ్వాసాన్ని, దుర్మార్ధతను ఖండించాడు. అయితే ఇది చేసినప్పుడు ఆయన స్వరంలో కన్నీళ్ళు నిండేవి. యేసు యెరుషలేమును బహుగా ప్రేమించాడు. మార్గం, సత్యం, జీవం, ఆయన తనను అంగీకరించడానికి యెరుషలేము నిరాకరించినపుడు ఆయన ఎంతో దుఖి:ించాడు. రక్షకుడైన తనను వారు నిరాకరించినా ఆయన మాత్రం వారిపట్ల జాలిచూపాడు, ఆయనది తన్ను తాను ఉపేక్షించుకొని పరుల ఉపకారార్ధం జీవించిన జీవితం. ఆయన దృష్టిలో ప్రతి ఆత్మ ప్రసక్తమైనదే. ఆయన నిత్యమైన పరిశుద్ధ రీవితో మెలిగినా దైవ కుటుంబం సభ్యుల్లో ప్రతివారికి ఎనలేని గౌరవం చూపించాడు. నశించిన ఆత్మల్ని రక్షించడానికి తన నిబద్దత పరిధిలో మనుషులందరిని ఆయన చూశాడు.

క్రీస్తు జీవితములో వెల్లడైన ప్రవర్తన ఇది. ఇదీ దేవుని ప్రవర్తన, క్రీస్తులో ప్రదర్శితమైపై కరుణా కటాక్షాలు తండ్రి హృదయం నుంచి ప్రవహిస్తున్నవే.

దయ, కనికరాలు గల రక్షకుడైన యేసు “శరీరుడుగా ప్రత్యక్షుడైన'‘ దేవుడు (1తిమోతి 3:16).

మనలను విమోచించేందుకు యేసు జీవించి, శ్రమలు పొంది మరణించాడు. నిత్యానందంలో మనం పాలిభాగస్తులవయ్యేందుకు ఆయన ‘'వ్యసనాక్రాంతు”డ య్యాడు. వర్ణింపశక్యంగాని మహిమాలోకంనుంచి పాపం, శాపం, మరణ ఛాయల్లో పసివాడిని ఈలోకంలోనికి రావడానికి దేవుడు కృపా సత్యాలకు నిలయమైన తన ప్రియ కుమారుణ్ణి అనుమతించాడు. కుమారుడు తన ప్రేమాబాహువును, దేవ దూతల ఆరాధనను విడిచి, సిగ్గు, పరాభవం, ద్వేషం, మరణం పొందడానికి తండ్రి ఆయనను అనుమతించాడు. “మన సమాధానార్ధమైన్ల శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది”

( యెషయ 53:5) అరణ్యంలో గెత్సెమనేలో సిలువమీద ఆయనను చూడండి! కళంకంలేని దైవ

కుమారుడు పాప భారాన్ని తన మీద వేసుకున్నాడు. మానవుడికి దేవునికి మధ్య పాపం సృష్టించే భయంకర అగాధాన్ని దేవునితో ఒకడైయున్న ఆ ప్రభువు తన ఆత్మలో అనుభవించాడు. ఈ వేదనతో ఆయన పెదవులనుంచి ఈ మాటలు వెలువడ్డాయి.

“నాదేవ నాదేవ నన్నెందుకు చెయ్యి విడిచితివి?‘‘ (మత్తయి 27:46) పాపభారం, దాని భయంకర పరిణామం, ఆత్మకు దేవునికి మధ్య అది సృష్టించే అగాధం - ఇది దేవ కుమారుని హృదయాన్ని బద్దలు కొట్టిన పరిణామం. తండ్రి హృదయములో మానవుని యెడల ప్రేమ పుట్టించ డానికో, రక్షించేందుకు ఆయనను సమ్మతించడానికో యేసు ఈ మహా త్యాగంచేయలేదు. అందుకు కానేకాదు! ‘’దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను” (యోహాను 3:16) తండ్రి ఈగొప్ప ప్రాయశ్చిత్తం కారణంగా మనల్ని ప్రేమించడంలేదు. మనల్ని ప్రేమిస్తున్నాడు గనుకఈ ప్రాయా శ్చిత్తాన్ని

ఏర్పాటు చేసియున్నాడు. దారి తప్పిన లోకంపై దేవుడు తన అనంత ప్రేమను కనర్చడానికి క్రీస్తు ఒక సాధనమయ్యాడు. దేవుడు... క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరుచు కొన్నాడు. (2 కొరింథీ 5:19) కుమారునితోబాటు దేవుడు కూడ బాధననుభవించాడు. గెత్సెమనే ఆవేదనలో, కల్వరి మరణంలో అనంత ప్రేమా హృదయం మన విమోచన మూల్యాన్ని చెల్లించినది.

ప్రభువు అన్నారు. నేను దానిని మరలా తీసుకకొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు" (యోహాను 10:17) అనగా ''నా తండ్రి మిమ్ములను ఎంతగానో ప్రేమిస్తున్నాడు; మిమ్ములను విమోచించేందుకు నా ప్రాణాన్నిచ్చేందుకు నన్ను ఇంకా ఎక్కువగా ప్రేమిస్తున్నాడు" నా ప్రాణ త్యాగం ద్వారా మీ అతిక్రమాల్ని, పాపభారాన్ని స్వీకరించి మీకు ప్రత్యామ్నాయమూ పూటకపు అవ్వడంలో నా తండ్రికి నేను మిక్కిలి ప్రియుణ్ణియ్యాను. ఎందుకంటే నా బలిదానం ద్వారా దేవుడు తాను

నీతిమంతుడును, యేసునందు విశ్వాసముంచు వానిని నీతిమంతునిగా తీర్చువాడు గాను ఉండగలుగుతాడు" అని భావము.

దేవ కుమారుడు తప్ప వేరెవరూ మనకు రక్షణ నివ్వలేరు. ఎందుకంటే తండ్రి రొమ్ముున ఉన్నవాడే తండ్రిని వెల్లడించగలడు. దైవ ప్రేమ ఎత్తులోతు ఎరిగినవాడే ఆ ప్రేమను ప్రదర్శించగలడు. పాపి పక్షంగా క్రీస్తు చేసిన మహా త్యాగం కన్నా నశించిన మానవుల పట్ల దేవుని ప్రేమను మరేదీ బయలు పర్చ జాలదు.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను. మానవుల మధ్య నివశించడానికే గాక వారి పాపాల్ని మోయడానికి వారి మరణాన్ని మరణించడానికే దేవుడు తన కుమారుణ్ణి పంపించాడు. నశించిన మానవుల కోసం ఆయననుఅనుగ్రహించాడు. మానవుల అవసరాలు, ఆసక్తులు, క్రీస్తు అవసరాలు ఆసక్తులు కావలసివున్నాయి. దేవునితో ఒకడే ఉనికి

సాగించిన యేసు తన్ను తాను మానవులతో తెగని బంధాలతో అనుసంధానం చేసుకున్నాడు. యేసు వారిని సహోదరులని పిలుచుటకు సిగ్గుపడలేదు. (హెబ్రీ2:12) ఆయన మన బలి అర్పణ, ఉత్తర వాది, మన సహోదరుడు, తండ్రి సింహాసనం ముందు ఆయన మానవ రూపంలో ఉంటాడు. మనుష్య కుమారుడెన్న ఆయన తాను రక్షించిన నరులతో యుగయుగాలుగా నిత్యమూ నివశిస్తాడు. పాపం వలన కలిగిన పతనం నుంచి మానవుని ఉద్ధరించి, అతడు దేవుని ప్రేమను ప్రతిబింబించి పరిశుద్ధతలోని ఆనందాన్ని పంచుకొనేందుకే ఇదంతా జరుగుచున్నది.

మన రక్షణకోసం చెల్లించబడ్డ మూల్యం, మన నిమిత్తం మరణించేందుకు తన కుమారుణ్ణి ఇవ్వడంలో పరలోక తండ్రి చేసిన మహత్తర త్యాగం, క్రీస్తు ద్వారా మన ఉజ్వల భవితను గూర్చి మనలో ఉన్నతాభిప్రాయాలు రేకెత్తించాలి. నశిస్తున్న మానవుల యెడల తండ్రి ప్రేమ ఎత్తు లోతు, వెడల్పులను ఆవేశపూరితమైన అపొస్తలుడు యోహాను తిలకించగా ఆయన హృదయం భక్తి,

ఆరాధ్య భావాలతో నిండినది. ఈప్రేమ ఔన్నత్యాన్ని సున్నితత్వాన్ని వెలుబుచ్చడానికి తనకు దీటైన్ల భాష లేకపోవటంతో చూడమంటూ లోకాన్ని పిలుస్తున్నాడు. "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు మనకెట్టి ప్రేమననుగ్రహించునో చూడుడి" (యోహాను 3:1) ఇది మానవుడికి ఎంత గొప్ప విలువను అపాదిస్తున్నది! ఆజ్ఞాతిక్రమం వలన మానవులు సాతాను పరిపాలనకు గురయ్యారు. క్రీస్తు ప్రాయశ్చితార్ధ బలిదానం ద్వారా ఆదాము కుమారులు దేవుని కుమారులు కావచ్చు. మానవ స్వభావాన్ని స్వీకరించటం ద్వారా క్రీస్తు మానవజాతిని ఉన్నత స్థాయికి లేపాడు. పాపులైన్ల మనుష్యులు నిజంగా "దేవుని పిల్లలు" కావడం క్రీస్తుతో ఈ సంబంధం సాధ్య పర్చుతుంది.

ఇలాంటి ప్రేమకు సాటిలేదు. పరలోక రాజు పిల్లలు : ప్రస్తుత విజ్ఞానం! ప్రగాఢ ధ్యానానికి గొప్ప అంశం! తనని ప్రేమించని లోకంపట్ల దేవుని సాటిలేని ప్రేమ! ఆ ప్రేమను గూర్చిన ఆలోచనే ఆత్మను వశపర్చుకొని మనసుని దేవుని చిత్తానికి బందీ

చేసే శక్తిగలది. సిలువ వెలుగులో దేవుని శీలాన్ని ఎంతో లోతుగా అధ్యయనంచేస్తే , పక్షపాత రహిత న్యాయ సమ్మిళత క్షమాపణను, దయ, కనికరాన్ని అంత ఎక్కువగా మనం చూడగలుగుతాము. అంతులేని ప్రేమకు, మాట వినని పసివానిపే తల్లికుండే కరుణను మించిన కనికరానికి లెక్కకు మించిన నిదర్శనాల్ని అంత స్పష్టంగా గ్రహించగలుగుతాము,

## 2వ అధ్యాయం - పాపికి అవసరమైన క్రీస్తు

ఆదిలో మానవుడి సాధు గుణాలు, సమతుల మానసిక శక్తులున్నవి. మానవుడు శారీరక పరిపూర్ణత, దేవునితో సామరస్యం కలిగి జీవించాడు. అతడి భావాలు పవిత్రంగాను, లక్ష్యాలు పరిశుద్ధంగాను ఉండేవి. అవిధేయతవల్ల అతడి శక్తులు వక్రించాయి. ప్రేమ స్థానంలో స్వార్ధం నెలకొంది. అతిక్రమణవల్ల అతడి సెజం బలహీనమైనందున చెడును ప్రతిఘటించే శక్తిని కోల్పోయాడు. సాతానుకు బందీ అయ్యాడు. దేవుడు కలుగజేసుకుని చేయూత నివ్వకపోతే మానవుడు ఆ స్థితిలోనే నిత్యము కొనసాగి ఉండేవాడే. మానవుడి సృష్టిలో దేవుని ప్రణాళికను నిరర్థకం చేసి శ్రమలు, నాశనం దుఖంతో నిలపాలన్నది శోధకుని సంకల్పం. ఈ చెడు అంతటికి కారణం దేవుడు మానవుని సృజించడమేనని చెప్పాలనుకున్నాడు.

పాపానికి ముందు మానవుడు దేవునితో ఇష్టగోష్టి జరిపేవాడు. బుద్ధి, జ్ఞానముల సర్వ సంపదలు

ఆయనయందే గుప్తమైయున్నవి. (కొలస్సి 2:3) అయితే పాపం అనంతరం అతనికి పరిశుద్ధతయందు ఆనందంకనిపించలేదు. దేవునికి కనిపించ కుండా దాక్కోవడానికి ప్రయత్నించాడు. మార్పులేని హృదయ పరిస్థితి ఇప్పటికీ అదే. దేవునితో సమాధానముండదు. ఆయనతో సంబంధం ఆనందానివ్వదు. పాపి దేవుని సన్నిధిలో సంతోషంగా ఉండలేడు. పరిశుద్ధుల సహవాసానికి దూరంగావుంటాడు. పాపి పరలోకానికి వెళ్ళటం జరిగితే, అక్కడ సంతోషంగా నివశించలేడు. అక్కడ రాజ్యమేలేనిస్వార్ధ ప్రేమ అతడి హృదయాన్ని స్పందింపజేయలేదు. అక్కడ పరిశుద్ధులను క్రియాశీలంజేసే వాతావరణానికి అతడి ఆలోచనలు, అశక్తులు, ఉద్దేశాలు విరుద్ధంగావుంటాయి. పరలోకంలోని మధుర సంగీతములో అతడొక అపస్వతిగా పరిణమిస్తాడు. పరలోకం అతడికి ఒక హింసాస్థలిగా మారుతుంది. పరలోకానికి వెలుగు, అక్కడ ఆనందానికి కేంద్రబిందువు అయినప్రభువుకు దూరంగా దాక్కోవడానికి అతడు ప్రయత్నిస్తాడు. దుష్టుల్ని పరలోకంనుంచి

బహిష్కరించే తీర్మానం దేవుడు నిరంతరంగా జారీ చేసిన ఆజ్ఞ కాదు. అక్కడ నివశించడానికి వారే తమ్ముమను తాము అనర్హతుల్ని చేసుకుంటారు. దేవుని మహిమ వారికి దహించే అగ్నిలా కనిపిస్తుంది. తమను రక్షించడానికి మరణించిన ఆ మహనీయునికి కనిపించకుండా దాక్కోవడానికి గాను వారు మరణాన్ని స్వాగతిస్తారు.

మనం మునుగుతున్న పాప కూపంనుంచి మనల్ని మనం రక్షించుకోవడం అసాధ్యం. మన హృదయాలు దృష్టత్వంతో నిండి వున్నాయి. వాటిని మనం మార్చుకోలేము. "పాప సహితునిలోనుండి పాప రహితుడు పుట్టగలిగిన ఎంతమేలు? అలాగున ఎవడును పుట్టలేదు" శరీరానుసారమెన్ల మనస్సు దేవునికి విరుద్ధమైయున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏమాత్రం లోబడనేరదు. (యోబు 14:4, రోమా 8:7) విద్య సంస్కృతి, ఎంపిక ప్రక్రియ, మానవ కృషి అన్నిటికి వాటి వాటి పరిధులున్నాయి. ఇక్కడమాత్రం అవి శక్తిలేనివి, అవి బాహ్యంగా నిర్దుష్ట ప్రవర్తనను ఉత్పత్తి

చేయవచ్చునేమోగాని ప్రవర్తనను మాత్రం మార్చలేవు. జీవితపు ఊటల్ని శుద్ధిపర్చలేవు. మనుష్యుల పాపంనుంచి పరిశుద్ధతకు మార్పు చెందకముందు అంతరంగంలో పనిచేసే శక్తి, పైనుంచి జీవం లేని ఆత్మను చెత్తన్యపర్చి దాన్ని దేవునివద్దకు నడిపిస్తుంది; దానికి పరిశుద్ధతను ఆపాదిస్తుంది.

రక్షకుడన్నాడు "ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని" నూతనజీవితాన్ని నడిపే నూతన హృదయాన్ని, నూతన కోరికల్నీ, ఉద్దేశాల్ని లక్ష్యన్ని పొందితేగాని, అతడుదేవుని రాజ్యానిచూడలేడు" (యోహాను 3:3) ప్రకృతి సిద్ధంగా మానవుడిలో నిక్షిప్తమైయున్న మంచిని అభివృద్ధి చేయాలన్న అభిప్రాయం మారణాంతకమైన మోసం. "ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు. అవి అతనికి వెర్రితనముగానున్నవి. అవి ఆత్మానుభవముతోనే వివేచింపదగును. గనుక అతడు వాటిని గ్రహింపజాలడు" "మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను మీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు"

(1కొరింథి 2:14, 3:17) క్రీస్తు గురించి ఇలా ఉంది- “ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండును” “ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము” (యోహాను 1:4, అ.కా4:12)

దేవుని కృపాతిశయాల్ని గుర్తించటం. ఆయన ప్రవర్తనలోని త్యాగశీలతను ఋ, పితృవాత్సల్యాన్ని గ్రహించటంచాలదు. దేవుని ధర్మశాస్త్రం - న్యాయమైనది, వివేకంతో నిండినది అని, అది నిత్య ప్రేమా సూత్రంపై ఆధారితమై ఉందని గ్రహించటంచాలదు. “ధర్మ శాస్త్రము శ్రేష్టమైనదన్నట్లు ఒప్పుకొనుచున్నాను “ధర్మ శాస్త్రము పరిశుద్ధమైనదియు, ఉత్తమమైనదియైయున్నది” అన్నప్పుడు పౌలు ఇదంతా గ్రహించాడు. (రోమా 7:16, 17). ఆవేదన, నిస్పృహనిండిన ఆత్మతో ఇంకా ఇలా అన్నాడు “అయితే నేను పాపమునకు అమ్మబడి శరీర సంబంధినైయున్నాను” (రోమా7:14) పౌలు పవిత్రతను నీతిని ఆకాంక్షించాడు. తన స్వశక్తితో ఆ

లక్ష్యాన్ని సాధించకలేకపోవడంతో “అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్ను ఎవడు విడిపించును? “అంటూ విలపించాడు. (రోమా 7:14) అన్ని దేశాలనుంచి, అన్ని యుగాలలో దుఖ:భారంతో క్రుంగిపోతున్న హృదయాల ఆవేదన పరలోకం చేరుతుంది. అందరకీవచ్చే సమాధానం ఇదే. “ఇదిగో లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొర్రెపిల్ల” (యోహాను 1:29).

ఈ సత్యాన్ని ఉదాహరించడానికి, పాపభారంనుంచి విముక్తి పొందాలని ఆశించే వారికి దీన్ని విశదం చేయడానికి దైవాత్మ పెక్కు సాదృశ్యరూపాల్ని ఉపయోగించాడు. ఏశావును మోసగించి తండ్రి ఇల్లు విడిచి పారిపోతున్న తరుణంలో యాకోబు అపరాధ భారంతో క్రుంగిపోయాడు. సుఖ సంతోషాలకు దూరమే నిస్పృహకు గురై ఒంటరిగా ఉన్న సమయంలో యాకోబును పదేపదే బాధిస్తున్న ఆలోచన ఒక్కటే- తన పాపం తనను దేవునికి దూరం చేసిందని, దేవుడు తనను విసర్జించాడని. ముంచుకువస్తున్న దుఖఃతో కటిక

నేలమీద పడుకొని విశ్రాంతి తీసుకొంటున్నాడు. చుట్టూ కొండలు, పైన నక్షత్రాలతో మెరిసే ఆకాశం. అతడు నిద్రిస్తుండగా ఒక విచిత్రమైన వెలుగు అతనిపై ప్రకాశించినది. తాను పడుకొనివున్న స్థలం నుంచి పరలోక గుమ్మాల వరకు మెట్లు ఉన్నట్లు, వాటిపై దూతలు పరలోకానికి ఎక్కుతూ దిగుతూ ఉన్నట్లు చూశాడు. పైనున్న ప్రకాశతలో నుంచి నిరీక్షణ ఆదరణ నిచ్చే వర్తమానం అందిస్తున్న దైవ స్వరాన్నివిన్నాడు. ఇలా తన హృదయ వాంఛను అవసరాన్ని తీర్చే వ్యక్తి యాకోబుకు బయలు పర్చబడ్డాడు రక్షకుడు యేసు.పాపి అయిన తనతో దేవుని సంబంధం పునరుద్ధరణకు తెరచు కొన్న మార్గాన్ని యాకోబు సంతోషంతో, పొంగిపొర్లుతున్న కృతజ్ఞతతో తిలకించాడు. కలలోని నిగూఢమైన నిచ్చెన దేవునికి మానవునికి ఒకే ఒక మధ్యవర్తి అయిన యేసుకు సంకేతం.

నతానియేలుతో మాట్లాడుతూ “మీరు ఆకాశము తెరవబడుటయు, దేవుని దూతలు, మనుష్య కుమారుడు పెకై ఎకుటయును దిగుటయును

చూతురు‘‘ (యోహాను 1:51) అని చెప్పినప్పుడు క్రీస్తు ఈ సాదృశ్య రూపాన్ని ప్రస్థావించాడు. జరిగిన మత భ్రష్టతలో మానవుడు దేవుని విడిచి దూరంగా వెళ్ళిపోయాడు. భువికి దేవునితో ఉన్న సంబంధం తెగిపోయింది. మధ్యవున్న అగాధంవల్ల ఉత్తరప్రత్యుత్తరాలు నిలిచిపోయాయి. కాని క్రీస్తుద్వారా భూలోకానికి పరలోకానికి మళ్ళీ సంబంధాలు ఏర్పడ్డాయి. పాపం సృష్టించిన అగాధానికి క్రీస్తు తన నీతి వలన వంతెన వేశాడు. అందుకు మూలంగా సేవా తత్పరులైన దేవ దూతలు మానవుడితో సంభాషణలు జరపడం సాధ్యపడుతుంది. బలహీనుడు, నిస్సాహయుడు అయినమానవుణి అనంత శక్తికి నిధి అయిన దేవునితో క్రీస్తు అనుసంధాన పర్చుతాడు.

పడిపోయిన మానవ జాతికి సహాయం నిరీక్షణ వనరు అయిన యేసును మనుష్యులు ఉపేక్షిస్తే, ప్రగతిని గూర్చి వారి కలలు, మానవాళికి పురోగతికి వారి ఒంటిచేతి చప్పట్లే, “శ్రేష్టమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును” (యాకోబు 1:17) దేవునివద్ద నుంచి వస్తున్నది. ఆయన లేకుండా

యదార్థం సచ్ఛీలనంకాదు. క్రీస్తే దేవునివద్దకు ఏకైక మార్గం. "నేను మార్గమును, సత్యమును, జీవమును, నాద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దరు రాడు" (యోహాను 14:6) అంటున్నాడు యేసు..

లోకంలోవున్న తన పిల్లలమీద దేవునికిగల ప్రేమ మరణం కంటే బలమెస్టది. కుమారుణ్ణి త్యాగం చేయటంలో దేవుడు పరలోకం అంతటినీ ఒకే ఈవీలో మనకు అర్పించాడు. రక్షకుని జీవితం, మరణం, విజ్ఞాపన సేవ, దేవదూతల పరిచర్య, పరిశుద్ధాత్మ విజ్ఞాపన, పరలోక వాసుల నిరంతర ఆసక్తి - ఇవన్నీ మానవుడి విమోచన కోసం వినియుక్తమవుతున్నాయి.

మనకోసం యేసు చేసిన త్యాగం గురించి ఆలోచిద్దాం! నశించిన వారిని తిరిగి సంపాదించేందుకు, తిరిగి వారిని తండ్రి గృహానికి చేర్చేందుకు పరలోకం చేస్తున్న కృషిని పడుతున్న శ్రమలను అభినందించడానికి ప్రయత్నిద్దాం. ఇంతకన్నా అర్థవంతమైన లక్ష్యాలు శక్తివంతమైన

సాధనాల్ని ఆచరణలో పెట్టడం సాధ్యంకాదు. సత్క్రియలకు కలిగే ఉత్కృష్ట ప్రతిఫలం, పరలోకానందం, దేవదూతల సాంగత్యం, దేవునితోను, యేసుతోను సహవాసం, ప్రేమానుబంధం, నిత్యకాల యుగాలన్నిటిలోను మన శక్తి సామర్ధ్యాల అభివృద్ధి - ఇవి మన సృష్టికర్త , విమోచకుడు అయిన యేసుకు హృదయపూర్వక సేవలర్పించడానికి ఉద్రేక పర్చేందుకు మనకు ప్రోత్సాహాలు కావా? పాప విషయంలో దేవుడు వెలుబుచ్చిన తీర్పులు, తప్పించుకోలేని శిక్ష, మన ప్రవర్తన క్షీణత, అంతిమ నాశనం - ఇవి సాతాను పనిని గూర్చి దైవ వాక్యంలో మనకున్న హెచ్చరికలు.

దైవ కృపను, నిర్లక్ష్యంచేద్దామా? ఆయన ఇంతకన్నా ఎక్కువ ఏం చేయగలడు? మనల్ని ఎంతో ప్రేమిస్తున్న ప్రభువుతో మన సంబంధాల్ని సరిచేసుకుందాం. ఆయన పోలికకు పరివర్తన చెందడానికి, దేవ దూతల సహవాస పునరుద్దరణకు, తండ్రి కుమారులతో సామరస్య

సాధనకు ఏర్పాటైన సాధనాల్ని వినియోగించుకుందాం.

## 3వ అధ్యాయం - పశ్చాత్తాపం

మానవుడు దేవునియందు న్యాయవంతుడిగా ఎలా నిలుస్తాడు? పాపి నీతిమంతుడు ఎలా అవుతాడు? క్రీస్తు ద్వారా మాత్రమే దేవునితో మనకు సమాధానం ఏర్పడుతుంది. పరిశుద్ధత లభిస్తుంది. అయితే మనం క్రీస్తు వద్దకు రావడం ఎలా? పెంతెకొస్తు దినాన జన సమూహం అడిగిన ప్రశ్నసే ఈనాడు అనేకులు అడుగుతున్నారు. జనులు తాము పాపులమని గుర్తించి "మేమేమి చేతుము?" అని అడిగారు. పేతురు ఇచ్చిన జవాబులోని మొదటిమాట "మారుమనస్సు' (ఆ.కా. 2:38) కొద్దికాలం తరువాత ఇంకోసారి పేతురు ఇలా అన్నాడు, "మీ పాపములను తుడిచివేయబడు నిమిత్తము మారు మనస్సునొంది తిరుగుడి" (అ.కా.3:20).

పశ్చాత్తాపములో, పాపం నిమిత్తం దుఖ:0 , పాపంనుంచి పైదొలగటం ఇమిడి ఉన్నాయి. పాపంలోని నైత్యాన్ని గుర్తిస్తేనే తప్ప దాన్ని విసర్జించం. పాపంనుంచి హృదయంలో

పైదొలిగేవరకు జీవితంలో నిజమైన మార్పు చోటుచేసుకోదు.

యధార్ధమెన్ల పశ్చాత్తాపమంటే ఏమిటో గ్రహించేవారు బహుకొద్దిమందే. చాలామంది పాపం చేసినందుకు దుఖి:స్తారు బహిర్గతంగా దిద్దుబాటు కూడ చేసుకుంటారు. ఎందుకంటే తమ తప్పిదం వల్ల తమకు శ్రమ కలుగుతుందన్న భయం వారిని వేధిస్తుంది. బైబిలు ప్రకారం ఇది పశ్చాత్తాపంకాదు. అట్టివారు తమకు కలిగే శ్రమ గురించి విచారిస్తారేతప్ప పాపంగురించికాదు. తన జేష్టత్వంపోయిందని గుర్తించినప్పుడు ఏశావుకు కలిగిన దుఖ:ము అలాంటిదే. కత్తిదూసి తనదారి కడ్డంగా నిలబడ్డ దేవు దూతనును చూసి భయభ్రాంతుడై ప్రాణం దక్కించుకునేందుకు బిలాము తన అపరాధాన్ని ఒప్పుకొన్నాడే గాని తన పాపం నిమిత్తము అతనికి నిజమైన దుఖ:ము కలుగలేదు. ఉద్దేశంలో మార్పురాలేదు. దుర్మార్గతపట్ల ఏవగింపు పుట్టలేదు. తన ప్రభువును అప్పగించిన అనంతరం ఇస్కరియోతు యూదా ఇలా విలపించాడు, "నేను

నిరపరాధరక్తమును అప్పగించి పాపముప చేసితిని"(మత్తయి 27:4) శిక్ష , రానున్న భయంకర తీర్పు దినం వీటిని గూర్చిన తీవ్ర ఆలోచనలో ఒత్తిడి వల్ల తన అపరాధ హృదయంనుంచి వచ్చిన ఒప్పుకోలు ఇది. తాను అనుభవిస్తున్న పర్యావసానాలు అతడి హృదయాన్ని భయాందోళనలతో నింపాయి. కాని కళంకంలేని దేవ కుమారుణ్ణి అప్పజెప్పేందుకు, పరిశుద్ధ ప్రభువును ఉపేక్షించినందుకు అతిడి ఆత్మలో గాఢమైన సంతాపంలేదు. దేవుని తీర్పుల ఫలితంగా బాధలను అనుభవిస్తున్న ఫరో ఇంకా తీవ్రమైన శిక్ష కలుగకుండేందుకు తన పాపాన్ని ఒప్పుకున్నాడు. కాని ఆ తెగుళ్ళు ఆగగానే తన దేవ దూషణపంధానే తిరిగి అవలంభించాడు. వీరంతా పాప ఫలితాన్ని గురించి చింతించారేగాని పాపం గురించి దుఃఖించలేదు.

కాగా హృదయం దైవాత్మ ప్రభావానికి అనుకూలంగా స్పందించినప్పుడు మనస్సాక్షి ఉత్తేజమౌతుంది. పరలోకంలోనూ, భూలోకంలోనూ దేవుని ప్రభుత్వానికి పునాదియైన దైవ పరిశుద్ధ

ధర్మశాస్త్రం లోతుపాతుల్ని, పరిశుద్ధతను పాపి కొంతవరకు అవ గాహన చేసుకొంటాడు. “లోకము లోనికి వచ్చు ... ప్రతి మనుష్యుని వెలుగించుచున్న” “‘వెలుగు” (యోహాను 1:9) హృదయం రహస్య కవటాల్ని వెలుగిస్తుంది. మరుగైన చీకటి విషయాలు వెలుగులోకి వస్తాయి. మనసులోను, హృదయంలోను తీర్మానం చోటుచేసుకుంటుంది. పాపికి యెహోవా నీతిని గూర్చిన తెలివి కలుగుతుంది. హృదయాలు పరిశోధించే దేవునిముందు అప్పుడప్పుడు తన అపరాధాల్తో, అపవిత్రతతో కనిపించడానికి భయకంపితుడౌతాడు. అతడు దేవుని ప్రేమను, ఆయన సౌందర్యాన్ని, పరిశుద్ధతలోని ఆనందాన్ని తిలకిస్తాడు. శుద్ధి పొందాలని, పరలోకంలో సంబంధాల పునరుద్ధరణ కావాలని తహతహలాడ్తాడు.

తన పాపం అనంతరం దావీదు చేసిన ప్రార్ధన పాపం విషయం యధార్ధ పశ్చాత్తాపానికి మంచి ఉదహరణ. దావీదు పశ్చాత్తాపం ప్రగాఢమైన, యధార్ధమైన పశ్చాత్తాపం. తన తప్పిదాన్ని

సమర్థించే ప్రయత్నం చేయలేదు. తాను పొందనున్న తీర్పు నుంచి తప్పించుకోవాలన్న కోరిక ఆయన ప్రార్థనకు ప్రేరణ కాలేదు. దావీదు తన అతిక్రమ విస్తారతను గుర్తించాడు; తాను కాలుష్యాన్ని చూసాడు, తన పాపాన్ని తాను అసహ్యించుకొన్నాడు. క్షమాపణకోసమేకాదు తాను ప్రార్థించింది, శుద్ధి హృదయం కోసం కూడా పరిశుద్ధతకోసం ఆశతో ఎదురు చూసాడు. దేవునితో సాంగత్యం, సామరస్యాన్ని ఆకాంక్షించాడు. ఆయన హృదయ భాష ఇది:

"తన అతిక్రమములకు పరిహారము నొందివాడు
తన పాపమునకు ప్రాయశిత్తమునొందివాడు.
ధన్యుడు, యెహోవాచేత నిర్దోషిని ఎంచబడువాడు
ఆత్మలో కపటములేని ధన్యుడు"
"దేవా నీ కృచొప్పున నన్ను కరుణింపుము
నీవాత్సల్యబాహుళ్యము చొప్పున
నా అతిక్రమములను తుడిచివేయుము
నాదోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము
నాపాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము
నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి

నా పాపమెల్లప్పుడు నాయెదుటనున్నది
నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము
చేసియున్నాను
నేను పవిత్రుడగునట్లు హిస్సోపుతో నాపాపము
పరిహరింపుము, హిమముకంటే నేను తెల్లగా
నుండునట్లు, నీవు నన్ను కడుగుము
దేవా నాయందు శుద్ధహృదయము
కలుగజేయుము
నా అంతరంగములో స్థిరమైన మనస్సును
నూతనముగా
పుట్టించుము;నీ సన్నిధిలో నుండి నన్ను
త్రోసివేయకుము
నీ పరిశుద్ధాత్మనునాయొద్దనుండి తీసివేయకము
నీరక్షణానందము నాకు మరల పుట్టించుము
సమ్మతిగల మనస్సు కలుగజేసి
నన్నుదృఢపరచుము
రక్తాపరధాము నుండి నన్నువిడుపింపుము
అప్పుడు నా నాలుక నిన్ను గూర్చి
ఉత్సాహగానము చేయును”

(కీర్తనలు 32:1,2;కీర్తనలు 51:1-14)

ఇటువంటి పశ్చాత్తాపం మన స్వశక్తివల్ల కలిగేకాదు. పరలోకానికి ఎగసిన, మనుష్యులకు వరాలనిచ్చిన క్రీస్తు మనకిచ్చే వరం ఇది.

అనేకులు తప్పటడుగులు వేసి అకారణంగా యేసు ఇవ్వ గోర్తున్న ఆసరాను పొందలేకపోతున్న అంశం ఇక్కడొకటి ఉంది. క్రీస్తు వద్దకు రావాలంటే ముందు పశ్చాత్తాపం పొందాలని, పాప క్షమాపణకు తమను పశ్చాత్తాపం సిద్ధపర్చుతోందని వారి భావన. పాపక్షమాపణకు ముందు పశ్చాత్తాపం సంభవిస్తుందన్నది వాస్తవమే. ఎందుకంటే రక్షకుని అవసరాన్ని గుర్తించేది విరిగి నలిగిన హృదయమేకదా! అలాగని పాపి యేసు వద్దకు రావడానికి పశ్చాత్తాపం కలిగేవరకు ఆగాలా? పాపికి, రక్షకునికి మధ్య క్షమాపణ అడ్డంకిగా నిలవాలా ?

పాపీ యేసు ఆహ్వానానికి స్పందిచకముందు పశ్చాత్తాపం పడాలని బైబిలు బోధించడంలేదు. ‘‘ప్రయాసపడి భారం మోసుకొనుచున్న సమస్త

జనులారా, నా యొద్దకురండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి11:28) క్రీస్తునుంచి బయలు వెడలే ప్రభావమే నిజమైన పశ్చాత్తాపాన్ని పుట్టిస్తుంది. ఇశ్రాయేలునకు మారు మనస్సును పాప క్షమాపణ దయచేయుటకై దేవుడాయనను అధిపతిని గాను, రక్షకునిగాను తన దక్షిణ హస్తము చేత హెచ్చించియున్నాడు. (అ.కా. 5:31) అని ఇశ్రాయేలు వారితో అన్నప్పుడు పేతురు ఈ అంశాన్ని స్పష్టం చేసాడు. మనస్సాక్షిని చైతన్య పర్చే క్రీస్తు ఆత్మ లేకుండా పశ్చాత్తపం ఎలా అసంభవమో, క్రీస్తులేకుండా క్షమాపణ అలాగే అసంభవం.

ప్రతీ సదాలోచనకు మూలం క్రీస్తే. హృదయంలో పాపం పట్ల వ్యతిరేకత పుట్టించగలవాడు ఆయన ఒక్కడే. సత్యం, పవిత్రత కోసం కలిగే ప్రతీ కోరిక. మేము పాపులం అన్న ప్రతీ గుర్తింపు యేసు ఆత్మ మన హృదయాల్లో పని చేస్తున్నాడనడానికి నిదర్శనం. నేను భూమిమీదనుండి పైకి ఎత్తబడిన యెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందును. (యోహాను 12:32) అన్నాడు యేసు. లోక

పాపాల నిమిత్తం మరణించిన రక్షకునిగా పాపికి క్రీస్తును బయలు పర్చాలి. అప్పుడు కల్వరి సిలువపై వ్రేలాడుతున్న గొర్రెపిల్లను మనం వీక్షించినపుడు రక్షణ మర్మం మన మనస్సులకు గ్రాహ్యం అవడం మొదలుపెడుతుంది. అంతట దేవుని మంచితనం పశ్చాత్తాపానికి నడిపిస్తుంది. పాపులకోసం మరణంచటంలో క్రీస్తు మన అవగాహనకు మించిన ప్రేమను కనబర్చాడు. పాపి ఈ ప్రేమను పరిశీలించినపుడు అది పాపి హృదయాన్ని కరిగించి, మనస్సును ఆకర్షించి, ఆత్మలో దుఖ:0 పుట్టిస్తుంది.

మనుషులు కొన్నిసార్లు తమ పాప ప్రవర్తనకు సిగ్గుపడి, క్రీస్తు వద్దకు ఆకర్షితులమౌతున్నామన్న స్పృహ పొందకముందే కొన్ని దురభ్యాసాలు మానకొంటా రన్నది నిజమే. అయితే యధార్ధత కలిగి జీవించాలన్న కోరికతో దిద్దుబాటు కోసం వారు ప్రయత్నించినప్పుడెల్లా క్రీస్తు శక్తే వారిని ఆకర్షించుతుంది. తమకు గోచరమైన ప్రభావమొకటి వారిలో పనిచేసి వారి మనస్సాక్షిని ఉత్తేజపర్చుతుంది. అప్పుడు బహిర్గత

జీవితములో మార్పు చోటు చేసుకుంటుంది. తన సిలువను చూడడానికి, తమ పాపాల నిమిత్తం సిలువపై వ్రేలాడిన ఆయన్ను చూడానికి క్రీస్తు వారిని ఆకర్షించగా మనస్సాక్షికి ఆజ్ఞ బోధపడుతుంది. తమ జీవితములో దుర్మార్గత, ఆత్మలో తిష్టవేసుకుని ఉన్న పాపం వారికి బయలుపర్చబడుతుంది. వారు క్రీస్తు నీతిని కొంతవరకు గ్రహించనారంభించి, పాప పీడితుల్ని విమోచించేందుకు అంత గొప్ప త్యాగం అవసరమవ్వడానికి, పాపం ఏపాటిది? మనం నశించక నిత్యజీవం పొందడానికి గాను ఇంత ప్రేమ, శ్రమ, ఇంత ఆత్మోపేక్ష అగత్యమయిందా? అని ఆశ్చర్యపడతారు.

పాపి ఈ ప్రేమను తృణీకరించవచ్చు. క్రీస్తు వద్దకు రావడానికి నిరాకరించవచ్చు. తృణీకరించకుండా ఉంటే యేసు వద్దకు ఆకర్షితుడౌతాడు. రక్షణ ప్రణాళికను గూర్చిన జ్ఞానం, దేవుని ప్రియ కుమారుని మరణానికి కారణమైన తన పాపాల్ని గురించి పశ్చాత్తాపపడి అతడు సిలువ చెంతకు వెళ్ళేటట్లు చేస్తుంది.

ప్రకృతి జాలంలో పనిచేస్తున్న ఆ దివ్య మేధస్సే మానవ హృదయాల్లో మాట్లాడి తమలో ఏదైతే లోపించిందో దానికోసం వారిలో తీవ్ర వాంఛను కలుగజేస్తుంది. వారు ఆకాంక్షిస్తున్నదాన్ని లోకం సంపదలు, వస్తువులు తృప్తి పర్చజాలవు. సమాధానం, విశ్రాంతి ఇవ్వగల వాటికోసమే అన్వేషించాల్సిందిగా దేవుని ఆత్మ వారితో విజ్ఞాపన చేస్తున్నాడు. అవి క్రీస్తు కృప, పరిశుద్ధతలోని ఆనందం. తృప్తినియ్యని పాప భోగాల నుంచి మనుషుల మనసుల్ని తిప్పి తనయందు లభించగల దీవెనలను వారిని ఆకర్షించేందుకు కనిపించే ప్రభావాలు, కనిపించని ప్రభావాల ద్వారా మన రక్షకుడు నిరంతరం కృషి చేస్తున్నాడు. ఈ లోకంలోని చితికిపోయిన తొట్లనుంచి త్రాగడానికి ప్రయత్నిస్తున్న ఈ జనులందరికీ ఈ దేవ వర్తమానం వస్తున్నది. "దప్పిగొనిన వారిని రానిమ్ము, ఇచ్ఛయించువానిని జీవ జలములను ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (ప్రకటన 22:17) ఈలోకం ఇవ్వగలదాని కన్నా మెరుగైన దానికోసం తపన పడుతున్న మీరు, ఆ తపన మీ ఆత్మతో

మాట్లాడుతున్న దేవుని స్వరమని గుర్తించండి. మీకు పశ్చాత్తాపాన్ని అనుగ్రహించమని, అనంత ప్రేమ, సంపూర్ణ పవిత్రత గల క్రీస్తును బయలు పర్చమనిఆయనను కోరండి. దేవుని పట్ల, మానవునిపట్ల ప్రత్మే అన్న దైవ ధర్మ శాస్త్రసూత్రాలు రక్షకుని జీవితములో క్రియా రూపం దాల్చాయి. దయాళుత్వం, స్వార్ధరహిత ప్రేమ ఆయన జీవిత పరమావధి.

మాది నీతివంతమైన జీవితం అని, మా ప్రవర్తన నెత్తికంగా పొరపాట్లు లేనిదని, అందువల్ల సామన్య పాపకీవలే దేవునిముందు మమ్మల్ని మేము కించపర్చుకోవల్సిన అవ సరం లేదని, నికోదేముకు వలే మనం గొప్పలకు దిగవచ్చుగాక. కాని యేసువద్దనుంచివచ్చే వెలుగు మన ఆత్మల్లోకి చొచ్చుకొని ప్రకాశించినట్లయితే, మనం ఎంత అనీతిమంతులమో మనకుబోధపడుతుంది. మన స్వార్ధపూరిత ఉద్దేశాల్ని, మన జీవితములోని ప్రతీ క్రియకు కళంకితం చేసిన దైవ వ్యతిరేకతను గ్రహించగలుగుతాము. మన నీతి మురికి పాతల వంటిదని, పాప కళంకంనుంచి క్రీస్తు రక్తం మాత్రమే

శుద్ధుల్ని చేసి ఆయన పోలికకు మనల్ని మార్చగలదని అప్పుడు మనం తెలుసుకొంటాం.

దేవుని మహిమా కిరణం ఒక్కటి. ఆత్మలోకి చొచ్చుకుపోయే క్రీస్తు పరిశుద్ధ క్రాంతి ఒక్క మెరుపు అపవిత్రత ఉన్న తావును స్పష్టంగా కనబర్చి, మానవ ప్రవర్తనలోని వైకల్యాన్ని, లోపాల్ని బట్ట బయలుచేస్తుంది. హృదయంలోని అపవిత్ర కొలతల్ని, వ్యభిచారాన్ని, పెదవుల కాలుష్యాన్ని బెట్టపెడుతుంది. దైవ ధర్మ శాస్త్రాన్ని నిరర్ధకంచేసి పాపి విద్రోహక చర్యలు ముందుకు వస్తాయి. దేవాత్మ ప్రభావమువల్ల అతడి వెల్లిరిలో మార్పు కలుగుతుంది. పరిశుద్ధం, నిష్కళంకం అయిన క్రీస్తు చూసినప్పుడు అతడు తన్నుతాను అసహ్యించుకొంటాడు.

తన వద్దకు వచ్చిన పరలోక దూతను ఆవరించి ఉన్న ప్రభావాన్ని చూసినప్పుడు దానియేలు ప్రవక్తకు తన బలహీనత, అపరిపూర్ణత్వం గుర్తుకు వచ్చి దిగులు చెందాడు. ఆ చక్కని సన్నివేశ పర్యవసానాన్ని వర్ణిస్తూ ఇలా అంటున్నాడు-

“నాలో బలమేమియు లేకపోయెను, నాసొగసు వికారమాయెను, బలము నాయందు నిలువలేదు “(దాని10:8) ఇలా ప్రభావితమైన ఆత్మ తన స్వార్ధ బుద్ధిని ద్వేషిస్తుంది, స్వార్ధప్రేమను అసహ్యించు కుంటుంది. క్రీస్తు నీతి ద్వారా ధర్మశాస్త్రానుసారం క్రీస్తు ప్రవర్తనానుగుణం అయిన హృదయశుద్ధిని అన్వేషిస్తుంది.

“ధర్మ శాస్త్రమువలన నీతి విషయము ‘’బహిర్గత విషయంలో’’ అనింద్యుడైనయుంటిని’‘ (ఫిలిప్పీ 3:6) అంటున్నాడు పౌలు. అయితే ధర్మశాస్త్ర ఆధ్యాత్మిక స్వభావం గురించి పరిగణిస్తే తన్నుతాను పాపిగా ఎంచుకొంటున్నాడు. మనుషులు అవలంభించే రీతిలో ధర్మశాస్త్ర నిబంధనలప్రకారము బాహ్య జీవితాన్ని విమర్శిస్తే పౌలు పాపం చేయలేదు. కాని ధర్మశాస్త్ర విధుల్ని నిశితంగా పరిశీలించి దేవుడు చూసేటట్లు తన్నుతాను చూసుకున్నప్పుడు సిగ్గుతో తలవంచి తాను అపరాధినని ఒప్పుకొన్నాడు.

“ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము లేకుండా జీవించియుంటినిగాని, ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరల జీవము వచ్చెను, నేనైతే చనిపోతిని”(రోమా 7:9) అంటున్నాడు. ధర్మశాస్త్రం యొక్క ఆధ్యాత్మిక స్వభావాన్ని చూసినప్పుడు, పాపం తన హేయమైన రూపంలో కనిపించింది. తన ఆత్మ గౌరవం ఆవిరైపోయింది.

దేవుడు అన్ని పాపాల్ని ఒకే గాటన కట్టడు. మానవుని దృష్టిలోను దేవుని దృష్టిలోను అపరాధం వివిధ పరిమాణాల్లో ఉంటుంది. కాగా మానవుడి దృష్టికి ఈ పొరపాటు లేక ఆ పొరపాటు ఎంత చిన్నదిగా కనిపించినా దేవుని దృష్టిలో ఏ పాపాము చిన్నదికాదు. మానవుడి అంచనా పాక్షికం, అసంపూర్ణం. అయితే దేవుడు అన్నింటిని యధాతథంగావాస్తవికంగా అంచనా వేస్తాడు. తాగుబోతును ద్వేషించి, అతడి పాపం అతణ్ణి పరలోకానికి దూరం చేస్తుందని తీర్పు చెప్పుతాం, కాని గర్వం, స్వార్థం, దురాశలను పట్టించుకోము. అయితే ఈ పాపాలు దేవునికి మిక్కిలి హేయమైనవి. ఎందుకంటే కృపాబాహుళ్యంగల

దేవుని శీలానికి, పాప పంకిలం లేని విశ్వానికి ఊపిరి అయిన నిస్వార్ధ ప్రేమకు ఈ పాపాలు బద్ధ విరుద్ధాలు, ఇంతకన్నా కొన్ని పెద్ద పాపాల్లో పడ్డవ్యక్తి వాటి విషయమె సిగ్గుపడి దీన స్వభావంతో క్రీస్తు కృపావశ్యకతను గుర్తించవచ్చు. గర్వంమాత్రం ఏ అవసరాన్నీ గుర్తించదు. అందుచేత క్రీస్తుకు, ఆయన ఇవ్వనెంచుతున్న అపార దీవెనలకు తావు లేకుండా హృదయద్వారాన్ని మూసివేస్తుంది.

"దైవ పాపినైన నన్ను కరుణించుము"(లూకా 18:13) అని ప్రార్ధించిన సుంకరి తాను ఘోర పాపినని భావించాడు. ఇతరులుకూడ అతనిని పాపిగానే చూస్తారు. ఏది ఏమైనా తన అవసరాన్ని గుర్తించాడు. అపరాధభావంతో, సిగ్గుతో దేవుని ముందుకు వచ్చాడు. కృప చూపించమని మనవి చేసాడు. పరిశుద్ధాత్మ తన కృపాకృషిని చేయడానికి, అతణ్ణి పాపం శక్తినుంచి విడిపించడానికి అతడి హృదయం తెరుచుకుంది. ప్రగల్భాలు, స్వనీతితో కూడిన ఫరో ప్రార్ధన పరిశుద్ధాత్మ ప్రభావానికి తన హృదయం

మూతపడిందని సూచిస్తున్నది. దేవునికి దూరంగా ఉండడంతో తన దుర్నీతి ఏంటో ఆయన నీతితో పోల్చినప్పుడు తన దుర్నీతి ఎంతో అతడికి తెలిసిందికాదు. తనకు ఎలాంటి అవసరము లేదనుకున్నాడు. అందుకే ఏమీ లభించలేదు. మీరు మీ పాపిత్వాన్ని గుర్తిస్తే మీ పరిస్థితి మెరుగుపడే వరకు వేచి ఉండకండి. క్రీస్తు వద్దకు వచ్చేందుకు మేము మంచి వారం కామని సందేహించేవారు ఎందరో వున్నారు. మీరు మీ స్వప్రయత్నాలవలన ఉత్తేజితులుకావాలని నిరీక్షిస్తున్నారా ? 'కూషు దేశస్థుడు తన చర్మమును మార్చుకోగలడా? చిరుతపులి మచ్చలను మార్చుకోగలదా? మార్చుకోగలిగిన యెడల కీడు చేయుటకు అలవాటు పడిన మీరు మేలు చేయవల్లపడును"(యిర్మియా 13:23) దేవుడే మనకు సహాయం చేయగలడు. ఇంకా బలమైన నమ్మకాలకోసం, మెరుగైన అవకాశాలకోసం, ఇంకా పవిత్రమైన మానసిక స్థితి కోసం మనం కనిపెట్టకూడదు. ఉన్న రీతిగానే మనం యేసు చెంతకు రావలసిఉన్నాం.

ప్రేమాయముడు, కరుణానిధియైన దేవుడు తన కృపను తోసిన రాజనే వారిని కూడా రక్షిస్తాడు. అని తలంచి ఎవరూ మోసపోకుందురుగాక. పావం తీవ్రసెత్త్యం సిలువ వెలుగులోనే అంచనా వేయగలుతాం. దేవుడు మంచివాడు గనుక పాపిని విసర్జించండని భావించేవారుకల్వరీపై తమ దృష్టిసారించాలి. మానవ రక్షణకు వేరే మార్గంలేదు. కాబట్టి ఈ బలిదానం జరగకుండామానవ జాతి పాప కాలుష్యపు శక్తినుంచి తప్పించుకొని పరిశుద్ధులతో మళ్ళీ సాంగత్యంనెరపడం అసాధ్యం. కాబట్టివారు మళ్ళీ ఆధ్యాత్మిక జీవనంలో పాలుపొందటం అసాధ్యం. ఈకారణం వలననే క్రీస్తు అవిధేయ జనుల అపరాధాన్ని తాను స్వీకరించి పాపి స్థానంలో తానే శ్రమలనుభవించాడు. దైవ కుమారుని ప్రేమ, శ్రమలు, మరణం, పాపంయొక్క భయంకరత్వాన్ని చాటి, దానిశక్తి నుంచి తప్పించుకునే మార్గం ఉన్నత జీవితానికి నిరీక్షణ. మనం క్రీస్తుకు ఆత్మను సమర్పించుకోవటం ద్వారా తప్ప, వేరే విధంగా లేదని ఘోషిస్తున్నాయి.

మారు మనస్సులేని ప్రజలు నామకార్థ క్రైస్తవుల గురించి ఇలా వ్యాక్యానిస్తూ తమ్ముమను తాము సమర్థించుకొంటుంటారు. “నేను వాళ్ళకన్నా చెడ్డవాణేమికాను” ఆత్మ, త్యాగం, స్థిరబుద్ధి, ప్రవర్తన విషయంలో జాగరూకత సందర్భంగా నాకన్నా వాళ్ళేమి అధికులుకారు. నాకు మాత్రం వాళ్ళు సుఖలాలసులే’. తమ విధి నిర్వహణ లోపాలకి వారు ఇలా ఇతరుల లోపాల్ని సాకులుగా చూపుతుంటారు. ఇతరుల దోషాలు, మోసాలు ఎవరికీ నిష్కృతి కలిగించలేవు. దోషపూరితమెన్న మానవ దారిని మనకు ప్రభువివ్వలేదు. మన ఆదర్శం కళకంలేని పెద్ద కుమారుడు. నామ మాత్రపు క్రైస్తవుల దోషాల్ని వేలెత్తి చూపేవారంతా మెరుగైన జీవితాలు జీవిస్తూ ఉన్నతాదర్శాలుగా నిలవాలి. క్రైస్తవుడు జీవించాల్సిన జీవితం గురించి తమకంతటికి ఉన్నతాభిప్రాయముంటే వారి పాపం మరింత ఘోరమయిందికాదా? ఏది ఉత్తమమో అది వారికి తెలుసు. అయినా అది వారు చేయరు.

వాయిదా వేయడం విషయమే జాగ్రత్తగా ఉండండి. మీ పాపాన్ని విడిచిపెట్టి యేసు ద్వారా

హృదయశుద్ధి కోరికను వాయిదా వేయకండి. ఈ విషయంలో వేలాది ప్రజలు తప్పటడుగువేసి నిత్య నాశనంకొని తెచ్చుకుంటున్నారు.

ఇక్కడ స్వల్పాయువు, అనిశ్చత, జీవితం గురించి ప్రస్థావించటం నాకిష్టంలేదు. కాకపోతే విజ్ఞాపన చేస్తున్న దేవాత్మ స్వరాన్ని వినిపించుకోకుండా పాపంలో జీవించేందుకు ఎన్నుకోడంలో భయంకర ప్రమాదం - ప్రజలు సరిగా అర్థంచేసుకోని ప్రమాదం ఉంది. అట్టివారికి ఈ జాప్యం, స్వల్పాయువు అనిశ్చత జీవిత ప్రమాదం వాస్తవమైందే. పాపం ఎంత చిన్నదిగా అనిపించినా అది నిత్య నాశనానికి నడిపించే ప్రమాదముంది. మనం దేన్ని జయించలేమోఅది మనల్ని జయిస్తుంది, మనల్ని నాశనం చేస్తుంది.

దేవుడు నిషేధించిన పండు తినడం లాంటి స్వల్ప విషయం, ఆయన ప్రక టించిన తీవ్ర పరిణామాలకు దారితీయదని ఆదాము, హవ్వ భావించారు. మరి ఈ చిన్న విషయం చిన్నదేమీకాదు. అది మార్పులేని దేవ ధర్మ శాస్త్రాన్ని అతిక్రమించటం. ఆ

అతిక్రమణ మానవుణ్ణి దేవుని నుంచి వేరుచేసి ఈలోకంమీదికి దుఃఖ:0, మరణం, వరదలా విరుచుకుపడడానికి తలుపులు తెరిచింది. మానవుడి అవిధేయత ఫలితంగా సృష్టియావత్తు ప్రసవ వేదనతో చేస్తున్న ఆక్రందన యుగం వెంబడి యుగంలో భూమిమీదనుంచి పైకి లేస్తునే ఉన్నది. దేవునిపై మానవుడి తిరుగుబాటు పర్యవసానాలు పరలోకాన్నే కుదిపివేశాయి. దైవ ధర్మశాస్త్రం ఉల్లంగనకు ప్రాయశిత్తంగా అగత్యమైన మహత్తర బలయాగానికి కల్వరి స్మారక చిహ్నంగా నిలుస్తుంది. పాపం స్వల్ప విషయంగా పరిగణించుకుందాముగాక!

ధర్మశాస్త్రాన్ని అతిక్రమించటం, క్రీస్తుకృపను నిర్లక్ష్యం చేయడం లేదా నిరాకరించటం మీరు చేసిన ప్రతిసారి మీలో మార్పు కలుగుతుంది. అది హృదయాన్ని కఠినపర్చి, చిత్తాన్ని భ్రష్టం చేసి, అవగాహనను మందగిల్ల జేసి పరిశుద్ధాత్మ విజ్ఞాపల్ని విని ఆచరించేందుకు మీ ఆసక్తి తగ్గించడమేకాకుండా క్షీణింపజేస్తుంది.

తాము కోరుకున్నప్పుడు తమ దుర్వర్తనను మార్చుకోగలమని, కృప పొందడానికి వస్తున్న ఆహ్వానంతో ఆటలాడవచ్చునని, అలాంటి తరుణాలు మళ్ళీమళ్ళీ వస్తునే ఉంటాయని తలస్తూ అనేకమంది తమ అంతరాత్మల్ని శాంత పర్చుకుంటారు. ఆత్మ ఇచ్చే కృపను తోసివేసి సాతానుతో చేయి కలిపిన అనంతరం అత్యవసర పరిస్థితిలో తమ పంథాను మార్చుకోగలమని వారు భావిస్తారు. ఇది అంత సులభంగా జరిగే పని కాదు. జీవిత కాలంలో గడించిన అనుభవం, విద్య ప్రజల ప్రవర్తనను ఎంతగానో ప్రభావితం చేసిన కారణంగా యేసు స్వరూపం కావాలని ఆశించే వారు బహు కొద్దిమందే.

ప్రవర్తనలో ఒక్క చెడు గుణం, ఒక్క పాపేచ్ఛకు బానిస అయితే అది క్రమేపి సువార్త శక్తిని నిరుపయోగంచేస్తుంది. ప్రతీ పాపక్రియ ఆత్మలో దేవుని పట్ల ద్వేషం పెంచుతుంది. దేవుని పట్ల తీవ్ర అవిశ్వాసాన్ని లేదా దైవ సత్యమంటే తీవ్ర నిరాసక్తతను కనపర్చే వ్యక్తి తాను "ఏంపంటను విత్తాడో ఆ పంటనే కోస్తున్నాడు" దుష్టుని

దోషములు వానిని చిక్కులో పెట్టును ''(సామెతలు5:22) అంటూదుర్మార్గతతో చెలగాటమాడరా దన్న హెచ్చరికకన్నా భయంకరమైన్ల హెచ్చరిక బైబిలు అంతటిలోనూ మరొకటి లేదు.

మనకు శాపంనుంచి విముక్తి కలిగించడానికి క్రీస్తు సంసిద్ధుడు. అయినా మన చిత్తాన్ని ఆయన ఎన్నడు ఒత్తిడి చేయడు. పదే పదే అతిక్రమణ జరగటం వల్ల చిత్తం పూర్తిగా దుర్మార్గతకు అలవాటు పడగామనం పాప విముక్తిని కాంక్షించక, దేవునికృపను అంగీకరించకుండా ఉంటే, ఆయన ఇంకేమి చేయగలడు? ఆయన ప్రేమను ససేమిరా వద్దనడంద్వారా మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నాము. "అనుకూల సమయ మందు నీ మొరాలకించితినీ, రక్షణ దినమందు నిన్ను ఆదు కొంటిని" నేడు మీ రాయన శబ్దమును వినిన యెడల, మీ హృదయములను కఠిన పర్చుకొనకుడి" (2కొరి6:2, హెబ్రి3:7,8).

“మనుష్యులు లక్ష్య పెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు”(1సాము16:7) అనగా సంతోషం, దుఖ:0 వంటి విరుద్ద భావోద్వేగాలతో నిండిన హృదయం; ఎంతో మోసానికి, కుళ్ళు కుట్రకు నెలవెన్ల సంచల, అవిధేయ హృదయం, దని ఉద్దేశాలు, ఆశలు, లక్ష్యాలు ఆయనకు తెలుసు. మరకలు పడ్డ మీ ఆత్మతో ఆయన వద్దకు వెళ్ళండి. ఈ రచయిత వలే మీ హృదయ ద్వారలు ఆయన చూసేందుకు తెరిచి ఇలా కోరండి, దేవా నన్ను పరిశోధించి నా హృదయమును తెలుసుకొనుము. మీకాయాస కరమైన మార్గము నాయందున్నదేమోచూడుము. నిత్య మార్గమున నన్ను నడిపింపుము” (కీర్తనలు 139:23,24).

హృదయశుద్ధిలేనప్పుడు అనేకులు పైకి భక్తిగా కనిపించే మానసిక మత తత్వాన్ని అంగీకరిస్తారు. ‘’దేవా నాయందు శుద్ధ హృదయము కలుగజేయుము. నా అంతరంగములో స్థిరమైన్ద మనస్సును నూతనముగా పుట్టించుము” (కీర్తనలు51:10) ఇది మీ ప్రార్ధన కానివ్వండి. మీ సొంత ఆత్మ విషయములో యదార్థముగా

వ్యవహరించండి. ప్రాణానికే ముప్పు వాటిల్లినప్పుడు ఎంత నమ్మకంగా, ఎడ తెరిపి లేకుండా కృషి చేస్తారో అలా వ్యవహరించండి. ఇది మీకు, దేవునికి మధ్య పరిష్కారం కావలసిన విషయం; నిత్య కాలానికి పరిష్కృతం కావలసిన సంగతి. ఊహజనిత నిరీక్షణ వల్ల నాశనం తథ్యం.

ప్రార్థనా పూర్వకంగా దేవుని వాక్యం చదవండి. దేవుని ధర్మ శాస్త్రంలోను, క్రీస్తు జీవితములోను, పరశుద్ధతను గూర్చిన సూత్రాల్ని అది మీ ముందు పెడుతుంది. పరిశుద్ధత లేకుండా ఎవడు ప్రభును చూడడు"(హెబ్రీ 12:14), అది పాపాన్ని గూర్చిన గుర్తింపు కలిగించి రక్షణ మార్గాన్ని బయలు పర్చుతుంది. మీ ఆత్మతో మాట్లాడుతున్న దైవ స్వరంగా దాన్ని గుర్తించండి.

మీరు పాపం యొక్క దుష్టత్వాన్ని గ్రహించినప్పుడు, మీరు మీ వాస్తవిక స్థితిని తెలుసుకొన్నప్పుడు, నిరాశ, నిస్పృహలకు లోను కావద్దు. పాపుల్ని రక్షించేందుకే ? యేసు వచ్చాడు. మనం దేవునిని మనతో సమాధాన

పర్చుకోలేము. అదెంత గొప్ప ప్రేమ! దేవుడే క్రీస్తునందు "'లోకమును తనతో సమాధాన పర్చుకొన్నాడు'' (2కొరి 5;19). తన కరుణా వాత్సల్యాలతో ఆయనే తప్పులు చేస్తున్న తన పిల్లలను వెదుకుచున్నాడు. తాను రక్షింపజూస్తున్న వారి తప్పిదాలు పొరపాట్ల విషయములో దేవుడు చూపిస్తున్న ఓర్పు సహనం ఈ లోకంలో ఏ తండ్రి తన బిడ్డల సందర్భంగా చూపించటం సాధ్యంకాదు. తప్పిదస్తునితో ఇంతకన్నా ఎక్కువ ప్రేమగా శతపోరే వారుండరు. దారితప్పి సంచరించే వారికి ఆయన చేసే విజ్ఞప్తుల కన్నా ఎక్కువ సుతిమెత్తని విజ్ఞప్తులు ఎవరూ చేయలేరు. ఆయన వాగ్దానాలు ఆయన హెచ్చరికలు ఎనలేని ప్రేమతో నిండివస్తున్నవి.

మీరు ఘోర పాపాలు చేసిన వ్యక్తింటూ సాతాను మీ వద్దకు వచ్చినప్పుడు మీ విమోచనకు యేసు వంక చూసి ఆయన గుణ శీలాన్ని గురించి మాట్లాడండి. ఆయన ప్రకాశతను తిలకిస్తే మీకు సహాయం దొరుకుతుంది. మీరు పాపి అని అంగీకరించండి. కాని "పాపులను రక్షించుటకు

క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను'' (1తిమోతి 1:15) అని ఆయన అనున్య ప్రేమవల్ల మిమ్మల్ని రక్షిస్తాడని ఆ విరోధితో చెప్పండి. ఇద్దరు రుణస్తులను గురించి యేసు సీమోనును ఒక ప్రశ్న అడిగాడు. ఒకడు తన యజమానికి తక్కువ సొమ్ము ఇంకొకడు ఎక్కువ సొమ్ము అచ్చివున్నారు. యజమాని వారిద్దరిని క్షమించేశాడు. ఈ ఇద్దరిలో ఏ రుణస్థుడు తన యజమానిని ఎక్కువగా ప్రేమిస్తాడు? అని సీమోనును యేసు ప్రశ్నించాడు. "అతడెవనికి ఎక్కువ క్షమించెనో వాడే'' (లూకా 7:43) అని సీమోను బదులు పలికాడు. మనం మహా పాపులం. మన పాపాలకు క్షమాపణ కలిగేందుకుగాను క్రీస్తు మరణించాడు. మన పక్షంగా తండ్రికి సమర్పించడానికి ఆయన చేసిన బలిదానిం యోగ్యతలు చాలు. ఆయన ఎవర్ని ఎక్కువ క్షమించాడో వారు ఆయనను ఎక్కువ ప్రేమించి, తన మహత్తర ప్రేమ, ఎనలేని త్యాగం నిమిత్తం ఆయనను కొనియాడడానికి ఆయన సింహాసనానికి అతి సమీపంగా నిలిచివుంటారు. మనం దేవుని ప్రేమను అవగతంచేసుకున్నప్పుడే

పాపం యొక్క నీచత్వాన్ని క్షుణ్ణంగా అర్ధం చేసుకో గలుగుతాము. మనకోసం క్రిందికి దించబడ్డ గొలుసు నివిడిని చూసినప్పుడు, మనపక్షంగా క్రీస్తు చేసిన మహా త్యాగాన్ని కొంతవరకుగ్రహించనప్పుడు ప్రేమతోనూ, పశ్చాత్తాపంతోను హృదయం కరిగిపోతుంది.

## 4వ అధ్యాయం - పాపపు ఒప్పుకోలు

“అతిక్రమ్రుపులను దాచి పెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. ‘’(సామె28:13).

దేవుని కనికరము పొందడానికి గల షరతులు సామాన్యమేనైవి., న్యాయమైనవి, హేతుబద్ధమైనవి. పాప క్షమాపణ పొందడానికి ఏదో కఠోరకర్మ ఆచరించాల్సిందిగా దేవుడు మనల్ని కోరడంలేదు. ఆయాసకరమైన తీర్థయాత్రలు లేదా బాధాకరమైన తపస్సులు చేసి మన ఆత్మల్ని దేవునికి సమర్పించుకోవాలనిగాని, మన పాపాలకి ప్రాయశిత్తం చేసుకోవాలని గాని దేవుడు కోరడంలేదు. అయితే తన పాపాల్ని ఒప్పుకొని వాటిని విడిచిపెట్టే వ్యక్తి కనికరం పొందుతాడు.

అపొస్తులుడు ఇలా హితవు పలుకుతున్నాడు: “మీ పాపములను ఒకనినొకడు ఒప్పుకొనుడి. మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు నొకరు ప్రార్థన చేయుడి” (యాకోబు 5:16). మీ పాపాల్ని

దేవునితో ఒప్పుకొనుడి. ఆయన మాత్రమే పాపాలను క్షమించగలడు. మీ పొరపాట్లు ఒకరితో నొకరు ఒప్పుకోండి. మీ

స్నేహితుణ్ణిగాని, పొరుగువాణి నొప్పిస్తే, మీరు ఆ పొరపాటు ఒప్పుకోవాలి. ఏ అభ్యంతరమూ లేకుండా ఆ వ్యక్తి మిమ్మల్ని క్షమించటం తన విధ్యుక్త ధర్మం. అప్పుడు మీరు దేవునిని వేడుకోవాలి. ఎందుకంటే, మీరు నొప్పించిన ఆవ్యక్తి దేవుని సొత్తు; అతనిని బాధపెట్టడం వల్ల అతడి రక్షకుడు సృష్టికర్త అయిన దేవునికి వ్యతిరేకముగా మీరు పాపము చేసినవారయ్యారు. ఈ విషయం మన ఏకైక , యదార్ధ మధ్యవర్తి, గొప్ప ప్రధాన యాజకుడు అయిన యేసు ముందుకు వస్తుంది. ‘‘సమస్త విషయములలోను మన వలెనే శోధింపబడినను ఆయన పాపములేనివాడిగా ఉండెను” (హెబ్రీ4:15); ఆయనప్రతీ పాపపుడాగునూ శుభ్రపర్చగల సమర్ధడు.

తన అపరాధాన్ని దేవునితో ఒప్పుకోవడానికి వినయముగా ఆయన ముందుకు వెళ్ళనివారు

దేవునిచే అంగీకారానికి మొదటి షరతును ఇంకా నెరవేర్చలేదు. మనం పశ్చాత్తాపాన్ని పొందకుండా దీని మనస్సుతోను, విరిగి నలిగిన హృదయముతోను, మన దుర్నీతిని ద్వేషించి, మన పాపాలు ఒప్పుకోకపోయినట్లయితే, మనం నిజంగా పాప క్షమాపణను కోరడంలేదు. మనంఅన్వేషించకపోతే దేవుని సమాధానం మనకు లభించదు. గత పాపాలకి మనకు క్షమాపణ లేకపోవడానికి కారణం మన సత్య వాక్యం విధించే షరతుల్ని దీని మనస్సుతో నెరవేర్చడమే. ఈ సందర్భంగా అతి స్పష్టమైన్ల ఉపదేశం మనకుంది. పావపు ఒప్పుకోలు, అది బహిరంగ పాపమైనా, వ్యక్తిగత పాపమైనా హృదయపూర్వకమైనదై ఉండాలి. అది స్వేచ్ఛగా ప్రకటితమవ్వాలంటే, అది విజ్ఞప్తి చేసినందువల్ల పాపి నుంచి వచ్చే ఒప్పుకోలు కాకూడదు. అమర్యాదగా, అజాగ్రత్తగా లేదా పాపం హేయమైందన్న స్పృహలేని వారి ఒత్తిడి ఫలితంగా వచ్చే ఒప్పుకోలు కాకూడదు. అంతరాత్మలోని ఉద్వేగాన్ని వెలిబుచ్చే ఒప్పుకోలు అనంత దయానిధి అయిన దేవుని వద్దకు వెళ్తుంది.

“విరిగిన హృదయము గలవారికి యెహోవా ఆసన్నుడు, నలిగిన మనస్సు గలవారిని ఆయన రక్షించును” (కీర్తనలు 34:18) అంటున్నాడు కీర్తనకారుడు.

యథార్థమైన ఒప్పుకోలు ఖచ్చితముగా ఉంటుంది. పాపాల్ని నిర్దేశించి ఒప్పుకొంటుంది. అవి దేవుని ముందుకు మాత్రమే తేదగిన పాపాలు కావచ్చు; అవి తమవల్ల బాధకు గురయిన వ్యక్తులతో ఒప్పుకోలు దోషాలు కావచ్చు. ఏది ఏమైనా ఒప్పుకోలు ఖచ్చితముగా, నిర్దిష్టంగా ఉండి మీరు ఏ పాపాలైతే చేసారో, వాటిని ఒప్పుకోవాలి.

సముయేలు దినాల్లో ఇశ్రాయేలు ప్రజలు దేవుని విడిచిపెట్టి తిరిగారు. పాప పర్యవసానాన్ని అనుభవిస్తున్నారు. ఎందుకంటే వారు దేవునియందు విశ్వాసాన్ని కోల్పోయారు. ఆయన శక్తిని, తమ రాజ్యాన్ని పాలించడానికి ఆయన వివేకాన్ని గూర్చిన అవగాహన శక్తిని వారు కోల్పోయారు. తన త్యాగాన్ని రుజువు పర్చి, దాన్ని పరిరక్షించేందుకు ఆయన శక్తిపై విశ్వాసాన్ని

కోల్పోయారు. విశ్వపరిపాలకుడైన ఆయనను ప్రక్కకుపెట్టి తమ చుట్టూ ఉన్న రాజ్యాలవలే పరిపాలించబడాలని వారు తహతహలాడారు. వారికి శాంతి చేకూరకముందు ఖచ్చితమైన ఈ ఒప్పుకోలును ఆ ప్రజలు చేసారు. ''రాజును నియమించమని మేము అడుగుట చేత పాపములన్నిటిని మించినకీడుమేముచేసితిమి" (1సమూ12:19). ఏ పాపము నిమిత్తము దోషులయ్యారో దాన్ని వారు ఒప్పుకోవలసి ఉన్నారు. వారికృతజ్ఞత తమను వేధించి దేవునినుంచి వారిని వేరు చేసింది.

యధార్ధ పశ్చాత్తాపము, దిద్దుబాటులేని పాపపు ఒప్పుకోలు దేవునికి సమ్మతం కదు. జీవితములో ఖచ్చితమైన మార్పులు కలగటం అవసరం. దేవునికి హేయమెన్ల సమస్తాన్ని త్యజించాలి. పావంపట్ల నిజమైన సంతాప పర్యవసానమిదీ మన భాగంగా మనం చేయాల్సిందేమిటో మనముందు ఉంచబడింది: "మిమ్ముమను కడుగుకొనుడి, శుద్ధి చేసుకొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండా వాటిని తొలగింపుడి. కీడు చేయుట మానుడి.

మేలు చేయుట నేర్చుకొనుడి. న్యాయము జాగ్రత్తగా విచారించుడి. హింసింప బడినవారిని విడిపించుడి. తండ్రిలేనివారికి న్యాయము తీర్చుడి., విధవరాలి పక్షముగా వాదించుడి "(యెషయ 1:16, 17). "కుదువ సొమ్మును మరలా అప్పగించుచు, తాను దొంగిలించిన దానిని మరల ఇచ్చవేసి పాపము జరిగింపకయుండి, జీవాధారములగు కట్టడలను అనుసరించిన యెడల అతడు మరణము నొందక అవశ్యముగా బ్రతుకును" (యెషయ33:15). పశ్చాత్తాపం గురించి ప్రస్తావిస్తూ పౌలు ఇలా అంటున్నాడు, "మీరు దేవుని చిత్త ప్రకారము పొందిన ఈ దుఖ:ము ఎట్టి జాగ్రత్తను, ఎట్టి దోష నివారణకెన్లో ప్రతి వాదమును ఎట్టి ఆగ్రహమును, ఎట్టి భయమును, ఎట్టి అభిలాషను ఎట్టి ఆసక్తిని, ఎట్టి ప్రతిదండనను, మీలో పుట్టించెనో చూడుడి. ఆకార్యమునుగూర్చి సమస్తవిషయములలోను మీరు నిర్దోషులైవున్నారని ఋజువు పరుచుకొంటిరి" (2కొరింథి 7:11).

పాపం నెత్తిక గ్రహణ శక్తిని మొద్దుబారినప్పుడు అపరాధి తన ప్రవర్తనలోని లోపాల్ని గ్రహించలేడు.

తాను చేసి దుష్క్రియ నీచత్వాన్ని గుర్తించలేడు. చైతన్య పర్చే పరిశుద్ధాత్మ శక్తికి తావిస్తేనే తప్ప అతడు తన పాపం పట్ల పాక్షికంగా అంధుడవుతాడు. తన ఒప్పుకోల్పు యధార్థమైనవి కావు. ప్రతీ ఒప్పుకోలుతో సమర్ధన ఒకటి జోడిస్తాడు. కొన్ని పరిస్థితులను బట్టి తాను అలా వ్యవహరించాల్సి వచ్చిందని, లేకపోతే అలా వ్యవహరించి ఉండేవాణ్ణి కాదని అంటాడు.

దేవుడు తినకూడదన్న పండును ఆదామవ్వలు తిన్న తరువాత వారిలో సిగ్గు, భయాందోళనలు చోటుచేసుకున్నాయి. వారి మొదటి తలంపు తమ పాపాల్ని సమర్థించుకుని వెన్నులో చలి పుట్టించే మరణ శాసనాన్ని ఎలా తప్పించుకోవల్నదే. తమ పాపం గురించి దేవుడు ఆరాతీసినప్పుడు ఆ అపరాధానికి పాక్షికంగా దేవునిని తన జీవిత భాగస్వామిని నిందిస్తూ ఆదాము సమాధానం చెప్పాడు." నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్ష ఫలములు కొన్ని నాకియ్యగా నేను తింటిని" ఆమె సర్పంపై నిందమోపుతూ ఇంకను

ఇలాఅన్నది "సర్పము నన్ను మోసపుచ్చినందున నేను ఆంటిని''

(ఆది 3:12),13). నీవు సర్పాన్ని ఎందుకు చేసావు? ఆ సర్పాన్ని ఏదేనులోనికి ఎందుకు రానిచ్చావు? ఆమె సమాధానంలో ధ్వనించే ప్రశ్నలివి. ఇలా తమ పాపానికి బాధ్యుడు దేవుడే అని పరోక్షంగా అవ్వనిందించింది. స్వయంకృత అపరాధాల్ని సమర్ధించుకునే స్వభావం అబద్దాలకు జనకుడితో ఆరంభమై ఆదాము కుమారులు కుమార్తెల్లో పునరావృత్తమౌతూవుంది. ఈ రకమైన ఒప్పుకోళ్ళు దైవాత్మ ప్రేరణవల్ల కలిగేవికావు. దేవుడు వీటిని అంగీకరించడు. అసలు సిసలు పశ్చాత్తాపము. దోషి తన దోషానికి బాధ్యతను తానే వహించి మోసంగాని, వేషధారణగాని లేకుండా ఆ దోషాన్ని ఒప్పుకునేటట్లు చేస్తుంది. ఆకాశం వైపుకు కన్నులు ఎత్తడానికికూడ ధైర్యం చాలక సుంకరివలే అతడు "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అని విలపిస్తాడు. తమ దోషాల్ని ఒప్పుకునే వారు నీతి మంతులుగా తీర్పు పొందుతారు.

కారణమేంటంటే, పశ్చాత్తాపపడిన వ్యక్తి పక్షంగా యేసు తన రక్త సాక్షిగా విజ్ఞాపన చేస్తాడు.

నిజమైన పశ్చాత్తాపానికి, దీన స్వభావానికి దైవ వాక్యంలో ఉన్న ఉదాహరణలు, పాపం చేయడానికి గాని స్వీయ దోష సమర్ధన ప్రయత్నానికి గాని సాకుకు తావులే నీ ఒప్పుకోలు మనస్తాత్వాన్ని బయలు పర్చుతున్నాయి. పౌలు తన్నుతాను కాపాడు కోవడానికి ప్రయత్నించలేదు; తనకుతాను అతి నగ్నంగా చిత్రీకరించు కొన్నాడు. తన దోషం స్వల్పమైందిగా చూపించుకునే ప్రయత్ననం అసలు లేదు. నేను ప్రధాన యాజకుల వలన అధికారం పొంది, పరిశుద్ధులను, అనేకులను చెరసాలలో వేసి, వారిని చంపి నప్పుడు

సమ్మతించితిని; అనేక పర్యాయములు సమాజ మందిరములన్నిటిలో వారిని దండించి వారు దేవ దూషణ చేయునట్లు బలవంత పెట్ట జూచితిని. మరియు వారిమీద మిక్కిలి క్రోధముగల వాడనై ఇతర పట్టణములకును వెళ్ళి వారిని హింసించుచుంటిని. “(అ.కా. 26:10,11)”

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను. అట్టివారిలో నేను ప్రధముడను. “(1తిమోతి 1:15) అని చాటుకోవడానికి పౌలు వెనుకాడలేదు.

వాస్తవిక పశ్చాత్తాపం మూలంగా విరిగి నలిగిన దీనమైన హృదయం దేవుని ప్రేమను కల్వరి చెల్లించిన మూల్యాన్ని కొంతమేరకు అభినంధించగలుగుతుంది. ప్రేమానురాగాలు గల తండ్రితో ఒక కుమారుడు ఎలా ఒప్పుకుంటాడో, అలాగే నిజమైన పశ్చాత్తాపం పొందిన పాపి తన పాపాలన్నిటిని దేవుని ముందుపెడతాడు. వాక్యం ఇలా చెబుతుంది,” వున పాపాలను మునము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడను గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. (1యోహాను 1:9).

## 5వ అధ్యాయం - సమర్పణ

“మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణ మనస్సుతో నన్ను గూర్చి విచారణ చేసిన యెడల మీరు నన్ను కనుగొందురు” (యిర్మీయా 29:13). ఇది దేవుని వాగ్దానం.

సంపూర్ణ హృదయం దేవునికి సమర్పితం కావాలి. లేకపోతే మనల్ని ఆయన పోలికకు పునరుద్దరించే మార్పు మనసులో ఎన్నడూ చోటుచేసుకోదు. స్వభావ సిద్ధంగా మనం దేవునికి దూరంగా ఉంటున్నాము. మన పరిస్థితిని పరిశుద్ధాత్మ ఇలాంటి పదజాలంతో వర్ణిస్తున్నాడు. “అపరాధములచేతను, పాపములచేతను, చచ్చినవారు, స్వస్తత కొంచెమైనను లేదు” “సాతాను తన ఇష్టము చొప్పున చెరపట్టిన” మనం సాతాను ఉచ్చులో బంధింపబడి ఉన్నాం. (ఎఫెసి 2:1, యెషయా 1:5,6; 2తిమోతి 2:26) మనల్ని స్వస్థపర్చాలని, మనకు విడుదలకలిగించాలని దేవుడుఅభిలషిస్తున్నాడు. దీనికి పూర్తి ప్రవర్తన, సంపూర్ణ స్వభావనవినీకరణ అవసరం. కనుక

మనల్ని మనం దేవునికి పూర్తిగా అంకితం చేసుకోవాలి.

సాతాను ప్రచారం చేస్తున్నట్లు, దేవుని ప్రభుత్వం గుడ్డివిధేయత, అర్ధం పర్ధంలేని నియంత్రణల మీద స్థాపితమైందికాదు. అది ప్రజ్ఞలను మనస్సాక్షిని ఆకట్టుకొంటుంది. తాను సృజించిన నరులకు సృష్టికర్త అందిస్తున్న ఆహ్వానంఇది. "రండి మన వివాదమును తీర్చుకొందము" (యెషయా 1:18), తాను సృజించిన మనుషుల చిత్తాన్ని దేవుడు ఒత్తిడి చేయడు. ఇష్టపూర్వకంగాను రాని స్తుతి వందనాన్ని ఆయన అంగీకరించలేడు. ఒత్తిడి సాధించే విధేయత యధార్ధమైన మానసిక వికాసాన్ని, ప్రవర్తనాభివృద్ధిని ఆటంక పర్చుతుంది. అది మానవుణ్ణి ఒక యంత్రంగా మార్చుతుంది. అది సృష్టికర్త ఉద్దేశం కానేకాదు. సృష్టికి మకుటమైన్ల మానవుడు అభివృద్ధిసాధనలో ఉన్నత శిఖరాలు చేరాలని దేవుడు కోరుతున్నాడు. మనముందు అత్యున్నత దీవెనను ఉంచి తన కృప ద్వారా దాన్ని పొందడానికి మనల్ని నడిపించాలని

అభిలషిస్తున్నాడు. మనయందు తన చిత్తం నెరవేరేందుకుగాను మనం తనకు సమర్పించుకోవల్సిందిగా ఆయన ఆహ్వానిస్తున్నాడు. దేవుని కుమారుల ఉజ్వల స్వాతంత్ర్యాన్ని పంచుకునేందుకు గాను దాస్యం నుంచి స్వేచ్ఛ పొందడమో లేదో ఎంపిక చేసుకోవలసింది మనమే.

మనల్ని మనం దేవునికి సమర్పించుకొన్నప్పుడు మనల్ని ఆయనకు దూరం చేసే సమస్తాన్ని విడిచిపెట్టాలి. అందుచేత రక్షకుడిలా అంటున్నాడు, "మీలో తనకు కలిగిన దంతయు విడిచిపెట్టినవాడు నాశిష్యుడు కానేరడు" (లూకా 14:33) హృదయాన్ని పెద్ద విషయాల నుంచి ఏది మళ్ళిస్తుందో దాన్ని మనం విడిచిపెట్టాలి. పెక్కుమందికి ధనం ఒక విగ్రహం. ధనాశ అనే బంగారు సంకెళ్ళతో వారు సాతానుకు బంధీలవుతారు. ఇంకో తరగతి ప్రజలు పలుకుబడిని లోక ప్రతిష్టను పూజిస్తారు. ఇంకా కొందరికి స్వార్ధ విలాస జీవితం, బాధ్యతారాహిత్య ఆరాధ్య విగ్రహాలు. ఈ బానిస బంధాలు తెగిపోవాలి,

సగం ప్రభువుకి సగం ప్రపంచానికి చెందడం సాధ్యంకాదు. మనం పూర్తిగా దేవునికి చెందకపోతే ఆయన పిల్లలం కానేరము.

ఆయన ధర్మ శాస్త్రాన్ని ఆచరించటానికి, సత్ప్రవర్తనను సాధించి రక్షణ సంపాదించడానికి, తమ సొంత కృషిమీద ఆధారపడుతూనే మేము దేవుని సేవ చేస్తున్నామని చెప్పుకునేవారున్నారు. క్రీస్తు సేవాస్ఫూర్తి వారి హృదయాల్ని చైతన్య పర్చదు. కాని పరలోకాన్ని సంపాదించుకునేందుకుగాను దేవుడు కోరుతున్నట్లుగా క్రైస్తవ విధుల్ని నెరవేర్చడానికి కృషి చేస్తారు. అలాంటి భక్తి నిరర్ధకం. హృదయంలో క్రీస్తు నివశించి నపుడు ఆయనయందు నిలిచి ఉండేందుకుగానుఆత్మ ఆయన ప్రేమతో, ఆయన సహవాస ఆనందంతో నిండి ఉంటుంది. ఆయన ధ్యానంలో స్వార్ధం మరుగున పడిపోతుంది. క్రీస్తుమీద ప్రేమే క్రియలకు ఉత్పత్తి స్థానమవుతుంది. బలవంతంచేసే దైవ ప్రేమను అనుభవపూర్వకముగా గ్రహించేవారు దేవుని విధుల్ని ఆచరించడానికి ఎంత తక్కువ వ్యయ

ప్రయాసలు అవసరమని విచారణ చేయరు; అతి తక్కువ ప్రమాణం కోరరు. కాని రక్షకుని చిత్తానికి అనుగుణంగా పరిపూర్ణ త్యాగాన్ని కాంక్షిస్తారు. చిత్తశుద్ధితో తమ సమస్తం సమర్పించి తాము వెదుకుతున్న వస్తువు విలువకు ధీటైన ఆసక్తిని ప్రదర్శిస్తారు. ప్రగాఢమైన ఈ ప్రేమలేకుండా క్రీస్తుని విశ్వశిస్తున్నామంటే అది వ్యర్థ ప్రసంగం. సారంలేని ఆచారం, భారమైన కృషి,

మీ సర్వస్వాన్ని క్రీస్తుకు అప్పగించటం గొప్ప త్యాగమని మీరనుకుంటారా? "యేసు నాకోసం ఏమి త్యాగం చేసాడు? "అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. దైవ కుమారుడు తనకున్నదంతా - జీవితం, ప్రేమ, శ్రమలు, కష్టాలు- మన విమోచన కోసం ఇచ్చాడు. ఇంత గొప్ప ప్రేమకు అయోగ్య లబ్దిదారులమైన మనము మన హృదయాల్ని ఆయనకు సమర్పించకుండా ఉంచుకుంటామా? మన జీవితాల్లో ప్రతి నిమిషం దేవుని కృపాదీవెనలు అనుభవిస్తునేవున్నాం. ఈకారణంగా ఎంత అజ్ఞానం. దుస్థితినుంచి రక్షించబడ్డామోమనంపూర్తిగా గ్రహించజాలము.

ఎవరిని మన పాపాలు గాయపర్చాయో అయినా ఎవరి ప్రేమను, ప్రాణ త్యాగాన్ని మనం ద్వేషించామో ఆ ప్రభువును మనం చూడగలమా? మహిమా ప్రభువు పొందిన సిగ్గును వరాభవాన్ని దృష్టిలో ఉంచుకుని, పోరాటం, ఆత్మనిరసనలద్వారానే జీవంలో ప్రవేశించగలం. గనుక మనంసణుగుకొందామా ?

గర్వంతో నిండిన అనేకులు ఇలా ప్రశ్నిస్తున్నారు. ''దేవుడు నన్ను అంగీకరిస్తాడన్న నిశ్చయత పొందకముందే పశ్చాత్తాపంతో దీనత్వంతో నేను ఆయన వద్దకు వెళ్ళాల్సిన అవసరం ఏంటి? నేను మీకు క్రీస్తును చూపిస్తున్నాను. ఆయన పాపరహితుడు. ఇంకా చెప్పాలంటే ఆయన పరలోక రాజు. అయినా మానవుడి స్థానంలో మానవ సంతతికోసం ఆయన పాపమయ్యాడు" అతి క్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను. అనేకుల పాపములు భరించెను. తీరుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపన చేసెను. (యెషయా 53:12).

మనకు సమస్తాన్ని ఇచ్చిన పుడు మనం త్యాగంచే స్తున్న దేమిటి? శుద్ధీకరించడానికి, తన స్వకీయ రక్తంతో కడగడానికి, తన అపారప్రేమతో రక్షించడానికి యేసుకు మనమిచ్చేది మన పాప కలుషిత హృదయం. అయినప్పటికీ సమస్తాన్నివ్వడం మనుషులకు కష్టమనిపిస్తుంది. ఇది వినడనికి రాయడానికి సిగ్గుగావుంది.

మనకు మేలు చేసేది ఏదీ మనం విడిచిపెట్టాలని దేవుడు కోరడంలేదు. దేవుడు ఏమి చేసినా అది తన బిడ్డల క్షేమాభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే చేస్తాడు. తాము వెదుకుతున్న దానికన్నా యేసు ఇస్తున్న ది ఎంతో మెరుగైనదని క్రీస్తును ఎంపిక చేసుకోకుండా ఉన్న వారందరు గుర్తించటం మంచిది. దేవునికి చిత్తానికి విరుద్ధంగా ఆలోచించటం, వ్యవహరించటం, చేసినప్పుడు మానవుడు తన సొంత ఆత్మకు తీవ్ర హాని, తీవ్ర అన్యాయం చేసుకుంటున్నాడు. దేవుడు ఏది ఉత్తమమో ఎరిగినవాడు. ఆయన తాను సృజించినవారికి మేలు కలిగేందుకు ప్రణాళికలు రూపకల్పన చేస్తాడు. ఆయన నిషేధించిన మార్గం

నిజమైన ఆనందాన్నిచ్చే మార్గంకాదు. అతిక్రమణ మార్గం దుఃఖం, నాశనానికి నడిపించే మార్గం.

తన బిడ్డలు బాధపడుతుంటే చూడడం దేవునికి ఆనందమన్న ఆలోచనను రానీయడం తప్పు. మానవుడి సంతోషంలో పరలోకమంతా ఆసక్తి చూపుతుంది. మన పరలోక జనకుడు తన బిడ్డలో ఎవరి సంతోషానికి అంతరాయం కలిగించడు. కాకపోతే బాధలు ఆశాభంగాలు కలిగించి సంతోషానికీ పరలోకానికి తలుపులు మూసేసి వినోదాన్ని విసర్జించాలని దైవ విధులు మనల్ని ఆదేశిస్తున్నాయి. లోక రక్షకుడు మనుషుల్ని వారున్న స్థితిలోనే వారి కోరికలతో, పొరపాట్లతో, బలహీనతలతో అంగీకరిస్తాడు. తన రక్తంద్వారా పాపంనుంచి శుద్ధిచేసి విమోచన చేయడమేగాక, తన కాడిని మోయడానికి, తన భారాన్ని భరించడానికి ఇష్టపడేవారందరి హృదయ వాంఛల్ని నెరవేర్చుతాడు. జీవాహారానపేక్షించి తన వద్దకు వచ్చేవారందరికి శాంతిని, విశ్రాంతిని అనుగ్రహించడమన్నది ఆయన ఉద్దేశం. అవిధేయులు ఎన్నడూ చేరజాలని ఉన్నత

శిఖరాలకు నడిపించే విధులనే మనం నెరవేర్చవలసిందిగా ఆయన కోరుతున్నాడు. అంతరంగంలో క్రీస్తు మహిమా నిరీక్షణ అయి ఉండడమే ఆత్మ పరంగా వాస్తవమైపై ఆనందదాయకమైన జీవితం.

"దేవునికి నన్ను నేను ఎలా సమర్పించుకోవాలి? అని అనేకమంది అడుగుతున్నారు. మిమ్మల్ని మీరు దేవునికి సమర్పించుకోవాలన్నది మీకోరిక. కాని నైతికంగా మీరు బలహీనులు, సందేహానికి బానిసలు; పాప జీవిత దురభ్యాసాల గుప్పెట్లో సతమతమౌతున్నారు. మీ వాగ్దానాలు, తీర్మానాలు నీటిమూటలు. మీ ఆలోచనలు, భావోద్రేకాలు, అనురాగాలు అదుపులోవుండవు. మీ భగ్నవాదాలు, నెరవేరని హామీలు, మీ నిజాయితీని, ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసే దేవుడు మిమ్మల్ని అంగీకరించడన్న సందేహం కలిగిస్తాయి. కాని మీరు నిస్పృహచెందనక్కరలేదు. మీరు గ్రహించాల్సిందల్లా చిత్తానికున్న యధార్ధమైన్ల శక్తి. ఇది మానవ స్వభావాన్ని అదుపుచేసే శక్తి. తీర్మానం, ఎంపిక చేసేశక్తి. చిత్తం యొక్క సక్రమ

చర్యమీద సమస్తం ఆధారపడి ఉంటుంది. మానవులకు దేవుడు ఎంపిక శక్తినిచ్చాడు. ఆ శక్తిని వారు ఎంపిక చేసుకోవలసియున్నారు. మీరు మీ హృదయాన్ని మార్చుకోలేరు. హృదయంలో పుట్టే అనురాగాన్ని మీకె మీరు దేవునికి ఇవ్వలేరు. కాకపోతే మీరు ఆయనను సేవించడానికి ఎంపిక చేసుకోవచ్చు. మీ చిత్తాన్ని ఆయనకు సమర్పించవచ్చు. అప్పుడు మీరు ఇచ్ఛయించడానికి కార్యసిద్ధి కార్య సిద్ధి కలుగజేసుకోవడానికి ఆయన మీలో పనిచేస్తాడు. ఇలా స్వభావమంతా పరిశుద్ధాత్మ నియంత్రణ క్రిందికి వస్తుంది. మీ ప్రేమానురాగాలు ఆయనపై కేంద్రీకృతమౌతాయి. మీ ఆలోచనలు, ఆయన చిత్రానికి అనుగుణంగా ఉంటాయి.

నీతిగా పరిశుద్ధంగా నివశించాలన్న కోరిక మంచిదే. అయితే మీరిక్కడ ఆగిపోతే దానివల్ల ఉపయోగం ఉండదు. క్రైస్తవులుగా ఉండాలని నిరీక్షిస్తూ ఆశిస్తూ ఎంతో మంది మరణిస్తారు. చిత్తాన్ని దేవునికి సమర్పించే వరకు రారు. క్రైస్తవులుగా ఉండడానికి ఇప్పుడే ఎంపిక చేసుకోరు.

చిత్తాన్ని స్వయంగా వినియోగిచటం ద్వారా మీ జీవితమంతా మార్చు చెందవచ్చు. మీ చిత్తాన్ని క్రీస్తుకు సమర్పించటం ద్వారా సర్వ ప్రధానులకు అధికారులకన్నా ఉన్నత శక్తి తో మీకు స్నేహ సంబంధం ఏర్పడుతుంది. మిమ్మల్ని స్థిరంగానిలిపే శక్తి నుంచి వస్తుంది. ఈ ప్రకారం నిత్యం దేవునికి సమర్పించుకోవడం వల్ల నూతన జీవితం అదే విశ్వాస జీవితం జీవించేందుకు మీకు శక్తి చేకూరుతుంది.

## 6వ అధ్యాయం - విశ్వాసం, అంగీకారం

పరిశుద్ధాత్మ వలన మీ అంతరాత్మ చైతన్యవంతం కాగా పాపం దుర్మార్గతను, దాని శక్తి, దానిదోషాన్ని, దానివల్ల దుఖాన్ని మీరు కొంతమేరకు చూడగలుగుతున్నారు. అది మీ దృష్టికి హేయమైందిగా కనిపిస్తుంది. మీకు దేవునితో ఎడబాటు కలిగిందని దుష్టశక్తికి మీరు బందీలై ఉన్నారని భావిస్తున్నారు. ఈ దుస్థితినుంచి తప్పించుకోవడానికి ఎంత గట్టిగా ప్రయత్నిస్తే మీ నిస్సాయత అంత స్పష్టంగా వ్యక్తమౌతుంది. మీ ఉద్దేశాలు శుద్ధమైనవికావు. మీ హృదయం నిష్కళంకంకాదు. మీ జీవితం స్వార్ధంతోను, పాపంతోను నిండినట్లు మీరు చూపిస్తున్నారు. క్షమాపణ, శుద్ధత, స్వేచ్ఛను మీరెంతగానో కోరుకుంటున్నారు. దేవునితో సామరస్యం, ఆయనను పోలి ఉండడం - వీటిని పొందడానికి మీరు ఏమి చేయగలరు?

మీకు కావలసినది సమాధానం. దైవ క్షమాపణ, సమాధానం, అంతర్గతంగా ప్రేమ. దాన్ని డబ్బు

కొనలేదు, ప్రతిభ సంపాదించలేదు. స్వప్రయత్నంద్వారా దాన్ని ఎన్నడూ పొందలేరు. అయితే దాన్ని మీకు “రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే” (యెషయా 55:1) దేవుడు ఉచితపరంగా ఇస్తానంటున్నాడు. చేయిచాపి అందిపుచ్చుకొన్నట్లయితే అదిమీదవుతుంది. ప్రభువంటున్నాడు. “మీపాపాములు రక్తము వలే ఎర్రనిపైనను అవి హిమమువలే తెల్లబడును, కెంపువలే ఎర్రనిపైనను అవి గొర్రె బొచ్చువలే తెల్లనివగును” (యెషయా 1:18). ‘’నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావముమీకు కలుగజేసెదను” (యెషయా 36:26).

మీ పాపాల్ని ఒప్పుకొని వాటిని దూరముగా ఉంచుతున్నారు. మిమ్మల్ని మీరు దేవునికి అంకితం చేసుకోవాలని నిర్ధారణ చేసుకున్నారు. ఇప్పుడు ఆయన దగ్గరకు వెళ్లి మీ పాపాల్ని శుభ్రంగా కడిగి మీకు నూతన హృదయాన్నియ్యమని మనవి చేయండి. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తాడని

విశ్వసించండి. ఎందుకంటే అది ఆయన పానము. యేసు ఈ లోకములో జీవించినపుడు నేర్పిన పాఠం ఇదే. దేవుడు వాగ్దానం చేసిన వరాన్ని పొందు తామని అది మనదని మనం విశ్వసించటం. ప్రజలుతన శక్తిపై విశ్వాసం కనపర్చినపుడు యేసు వారి వాధుల్ని నయం చేసాడు. వారు చూడగలిగిన విషయాల్లో వారికి నమ్మకం కలిగించి పాపాలు క్షమించేందుకు తనకున్న శక్తిని వారు నమ్మేటట్లు వారిని నడిపించాడు.

పక్షవాత రోగిని బాగుచేయడంలో దీన్ని స్పష్టంగా చెప్పాడు. "పాపములు క్షమించుటకు భూమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెను. అని చెప్పి (ఆపక్ష వాయువు గలవానినిచూచి) నీవులేచి మంచమెత్తుకుని నీ ఇంటికి పొమ్మని చెప్పగా, (మత్తయి 9:6) క్రీస్తు సూచక క్రియల్ని గూర్చి ప్రస్తావిస్తూ బోధకుడైన యెహాను కూడ ఇలా అంటున్నాడు. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్ముటనట్లును, నమ్మి ఆయన నామమందు

జీవము పొందునట్లు ఇవి వ్రాయబడెను”
(యోహాను 20:31).

యేసు వ్యాధి గ్రస్తులను స్వస్థపర్చడాన్ని గూర్చిన సామాన్య బైబిలు కథనాల నుంచి పాప క్షమాపణ వరకు ఆయన్ని ఎలా విశ్వసించాలో మనం కొంత నేర్చుకోవచ్చు. పక్షవాతంతో బెతెస్థ వద్ద ఉన్న వానికథకు తిరిగివద్దాం. వ్యాధిగ్రస్థుడు, నిస్సాహయకుడు. ముప్పయి ఎనిమిదేళ్ళుగాకాళ్ళు, చేతులు ఉపయోగించలేకపోయాడు. అయినా లేచినీపరుపు నెత్తుకునినడువుము ‘’అనియేసు అతణ్ణి ఆదేశించాడు. “ప్రభువా, నీవునన్ను స్వస్థపర్చి నట్లయితే నీమాటగెప్పింటాను” అని అతడని ఉండవచ్చు, కాని అతడలా అనలేదు. అతడు క్రీస్తుమాటలు నమ్మాడు. తాని స్వస్థత పొందుతాడని నమ్మాడు. వెంటనే ప్రయత్నంచేసాడు. నడవడానికి ఇచ్చయించాడు. నడిచాడు. క్రీస్తుమాటమీద చర్యకు ఉపక్రమించాడు. దేవుడు అతనికి శక్తినిచ్చాడు. అతడు స్వస్థత పొందాడు.

అలాగే మీరూ ఒక పాపి. మీ గత పాపాలకి నిష్కృతిలేదు. మీ హృదయాన్ని మీరు మార్చుకోలేరు. మిమ్మల్ని మీరు పరిశుద్ధుని చేసుకోలేరు. కాని క్రీస్తుద్వారా ఇదంతా మీకు చేస్తానని దేవుడు వాగ్దానము చేస్తున్నాడు. ఆ వాగ్దానాన్ని నమ్మండి. మీ పాపలను ఒప్పుకొనిమిమ్మల్ని దేవునికి సమర్పించుకోండి. ఆయనను సేవించడానికి ఇచ్ఛయించండి. మీరిది తప్పక చేస్తే మీకిచ్చినమాట దేవుడు నెరవేర్చుతాడు. మీరు ఆ వాగ్దానాన్ని నమ్మితే క్షమాపణ పొంది శుద్ధులయ్యారనీ నమ్మితే మీ లోపాల్ని దేవుడు పూరిస్తాడు. వ్యాధిగ్రస్థుడు తాను బాగుపడ్డానని నమ్మినప్పుడు అతడు నడపడానికి క్రీస్తు శక్తి ఎలాఇచ్చాడో అలాగే మీరు స్వస్థత పొందుతారు. ఇది నమ్మితే మీకలా జరుగుతుంది. స్వస్థతపొందాలన్న మనోభావంకలిగేవరకు వేచిఉండక "అదినమ్ముతున్నాను; నేనను కుంటున్నందుకు అదీ అలాగుకాదుగాని, దేవుడు వాగ్దానం చేసినందుకు" అని చెప్పండి.

యేసు ఇలా అంటున్నాడు, “ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటి నెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగును” (మార్కు 11:24) ఈ వాగ్దానంలో మీకు ఒక షరతుంది. దేవుని చిత్తం ప్రకారం ప్రార్థించాలన్నదే ఆ షరతు. మనల్ని తన బిడ్డలుగా తీర్చిదిద్దేందుకు, పరిశుద్ధ జీవితం జీవించేందుకు మనకు శక్తి నిచ్చేందుకు పాపంనుంచి మనలను శుద్ధి చేయడం అన్నది ఆయన చిత్తం. కాబట్టి మనం ఈ దీవెనలకోసం ప్రార్థించి వాటిని పొందుతామని నమ్మి, వాటిని పొందామని దేవునికి కృతజ్ఞతలు తెలపాలి. యేసు యొద్దకువెళ్ళి, శుద్ధిపొందిన దైవ ధర్మశాస్త్రం ముందుసిగ్గు, చింత లేకుండా నిలవడం మన ఆధిక్యత. “కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసు నందు వారికి ఏ శిక్షా వీధుయలేదు” (రోమా 8:1).

ఇక నుంచి మీరుమీసొంతంకారు, విలువ పెట్టి కొన బడ్డ వారు. ‘’వెండి బంగారములవంటి

క్షయ వస్తువుల చేత మీకు విమోచింపబడలేదుగాని, అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లవంటి క్రీస్తురక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురుకదా, (1పేతురు 1:18,19). దేవుని నమ్మటమన్న ఈ సామాన్య క్రియ ద్వారా మీ హృదయములో నూతన జీవానికి పరిశుద్ధాత్మ జన్మనిచ్చాడు. మీరు దేవుని పరిశుద్ధకుటుంబంలోని జన్మించిన బిడ్డలావున్నారు. దేవుడు తన కుమారుని ప్రేమించినట్లు మిమ్మల్ని ప్రేమిస్తాడు.

ఇప్పుడు మిమ్మల్ని మీరు యేసుకు సమర్పించుకొన్నారుగనుక వెనుదిరక కండి, ఆయన స్నేహం విడిచి దూరంగా వెళ్ళిపోకండి. అనుదిం ఇలా చెప్పండి, “నేను క్రీస్తు మనిషిని, నన్ను నేను ఆయనకు అంకితం చేసుకొన్నాను” తన ఆత్మ నిచ్చి, తన కృపలో మిమ్మల్ని ఎదిగింపజేయమని మనవి చేయండి. మిమ్మల్ని మీరు దేవునికి అంకితం చేసుకొని ఆయనను విశ్వసించటం ద్వారా ఆయన బిడ్డ ఎలా

కాగలుగుతున్నారో, అలాగే మీరు ఆయనయందు మీరు నివశించాల్సి ఉన్నారు. అపొస్తుడిలా పలుకుతున్నాడి, "కావున మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీకరించిన విధముగా... ఆయన యందుండి నడుచుకొనుడి"(కొలస్సీ 2:6).

తాము కృపకాలములో ఉన్నట్లు, ప్రభువు అనుగ్రహించే మేళ్ళను పొందకముందు తాము మార్పు చెందినవారమని నిరూపించుకోవడం అవసరమని కొందరు భవిస్తున్నట్లు కనిపిస్తుంది. వారు ఇప్పుడు సహితం దేవుని దీవెన పొందవచ్చు. తమ బలహీనతల్లో సహాయం అందించేందుకు ఆయన కృప అనగా క్రీస్తు ఆత్మ వారికి అవసరం. ఆత్మ లేకుండా దుష్టుని ప్రతిఘుటించటం అసాధ్యం. పాపులం, నిస్సాహాయకులం, అనాథలం, అయిన మనం సమస్త బలహీనత, అవివేక పాపంతో వచ్చి పశ్చాత్తాపంతో ఆయన పాదాలపై పడవచ్చు. ఆయన మహిమ మనల్ని ఆయన ప్రేమాబాహువుల్లో బంధిస్తుంది. మన గాయాలు

మాన్పుతుంది. మన సకల దుర్నీతి నుంచి పరిశుభ్రం చేస్తుంది.

వేలాదిమంది పొరబడేది ఇక్కడే. యేసు వారిని వ్యక్తిగతంగా, విడివిడిగా క్షమిస్తాడన్న సత్యాన్ని వారు నమ్మరు. దేవుని మాటను వారు నమ్మరు. షరతుల్ని పాటించే వారందరూ తమకే తామే తెలుసుకోవాల్సింది ఏమిటంటే, ప్రతీ పాపానికి క్షమాపణ ఉన్నదని, దేవుని వాగ్దానాలు మాకు కాదేమోనన్న సందేహాన్ని మీరు విడనాడాలి. పశ్చాత్తాపం పొందిన ప్రతి పాపికి అవి వర్తిస్తాయి. క్రీస్తుద్వారా శక్తి, పరిశుద్ధత, నీతి పొందలేనంత పాపులేవరూలేరు. పాపంతో కలుషితమైన్న మరకలు పడ్డ తమ వస్త్రాల్ని తీసివేసి వారికి నీతి వస్త్రం ధరింపజేయడానికి ఆయన వేచియున్నాడు. మరణించక జీవించేందుకు వారిని ఆహ్వానిస్తున్నాడు.

మనుషులు ఒకరితోనొకరు వ్యవహరించే రీతిగా దేవుడు మనతో వ్యవహ రించడు. ఆయన ఆలోచనలు కృప, ప్రేమ, దయతో కూడిన

ఆలోచనలు, ఆయన ఇలా అంటున్నాడు, "భక్తిహీనులు తమమార్గమును విడువవలేను, దుష్టులు తమ తలంపులను మానవలేను. వారు యెహోవాపైపు తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును. వారు మన దేవునిపై తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును" "మంచువిడిపోవునట్లుగా నీ యతిక్రమములను, మబ్బు తొలగునట్లుగా నీ పాపములను తుడిచి వేసి యున్నాను" (యెషయా 55:7, 44:22).

"మరణము నొందువాడుమరణమునొందుటనుబట్టి నేను సంతోషించు వాడనుకాను.

కావున మీరు మనస్సు త్రిప్పుకొనుడి. అప్పుడు మీరు బ్రతుకుదురు" (యెహెజ్కేలు 18:32). దేవుని వాగ్దానాన్ని ఎత్తుకుపోవడానికి సాతాను సన్నద్ధుడై ఉన్నాడు. ఆత్మలోని నిరీక్షణ వెలుగును తీసివేడానికి ప్రయత్నిస్తాడు. మీరు ఇది జరగనీయకూడదు. శోధకుడు చెప్పేమాటలు మీరు వినకండి. ఇలా చెప్పండి: "నాకు జీవాన్నివ్వడానికి యేసు మరణించాడు. ఆయన నన్ను

ప్రేమిస్తున్నాడు. నేను నశించటం ఆయన చిత్తం కాదు. కృపా బాహుళ్యంగల పరలోక జనకుడు నాకున్నాడు. ఆయన ప్రేమను నేను అలక్ష్యం చేసినప్పటికీ, ఆయన దీవెనలు నేను దుర్వినియోగం చేసినప్పటికీ నేను లేచి నా తండ్రివద్దకు వెళ్ళి ఇలా అంటాను, తండ్రి నేను పరలోకమునకు విరోధముగాను, నీయెదుట పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించికొనుటకు యోగ్యుడనుకాను; నన్ను నీకూలివారిలో ఒకనిగా పెట్టుకొనుము. ఈ సంచారికి ఎలాంటి అంగీకారంలభించిందో ఈ ఉపమానంతెలుపుతున్నది. "వాడంకా దూరముగా నున్నపుడు తండ్రి వానిని చూచి కనికరపడి పరుగెత్తి వాని మెడమీద ముద్దు పెట్టుకొనెను'' (లూకా 15 :18-20). హృదయన్ని చలింపజేసే ఈ ఉపమానం కూడ పరలోకమందున్న తండ్రి అసమాన్య ప్రేమను వ్యక్తం చేయలేకపోవుచున్నది. తనప్రవక్త వూలంగా ప్రభువిలా అంటున్నాడు, "శాశ్వతవెన్ల ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను'' (యిర్మియా 31:3). పాపి

తండ్రి గృహానికి దూరంగా ఉండి, దూరదేశములో తండ్రి ఆస్తిని పాడుచేస్తున్న తరుణంలో తండ్రి హృదయం అతడికోసం దుఖి:స్తుంది. దేవుని వద్దకు తిరిగి రావడానికి కలిగే ప్రతీ కోరిక సంచారిని తండ్రి ప్రేమాహృదయానికి ఆకర్షిస్తున్న పరిశుద్ధాత్ముని సున్నితమైన, ప్రేమ పూర్వకమైన్ల విజ్ఞాపన.

బైబిలులోని చక్కని వాగ్దానాలు మీ ముందుండగా మీరు సందేహించడానికి తావేది? పాపి పశ్చాత్తాపడి తన పాపాల్ని విడిచిపెట్టి యేసు చెంతకు తిరిగి రావడానికి ఆశిస్తుంటే అతణ్ణి ప్రభువు తిరస్కారించాడంటే మీరు నమ్మగలరా? అలాంటి ఆలోచనలు మనకు దూరమౌనుగాక! మన పరలోకపు తండ్రిని గూర్చి ఇట్టి ఆలోచనలు మీ ఆత్మకు హాని కలిగిస్తాయి. ఆయన పాపాన్ని ద్వేషిస్తాడు. కాని పాపిని ప్రేమిస్తాడు. ఇచ్ఛయించే వారందరూ రక్షణపొంది మహిమ రాజ్యంలో నిత్యమూ ధన్య జీవులయ్యేందుకు గాను క్రీస్తు రూపంలో ఆయన తన్నుతాను అర్పించుకున్నాడు. మన యెడల తన ప్రేమను

వ్యక్తం చేయడానికి ఆయన ఉపయోగించిన మాటలకన్నా సుతిమెత్తని పద ప్రయోగం ఇంకెక్కడైనా ఉంటుందా? ఆయన ఇలా అంటున్నాడు, స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణించకుండా తన చంటిపిల్లను మరచునా? వారైనా మరచుదురుగాని నేను మరువను. (యెషయా 49:15).

సందేహిస్తూ భయంతో వణుకుతున్న మీరంతా మీ కన్నులు పైకెత్తండి; మీ కొరకు విజ్ఞాపన సల్పడానికి యేసు నివశిస్తున్నాడు. తన కుమారుడు యేసును వరంగా ఇచ్చినందుకు దేవునికి కృతజ్ఞలు తెలుపండి మీకోసం ఆయన మరణం నిరర్ధకం కాకూ డదని ప్రార్ధన చేయండి. నేడుమిమ్మల్ని ఆత్మ ఆహ్వానిస్తున్నాడు. మీ పూర్ణ హృదయంతో యేసు చెంతకు రండి.వచ్చి, ఆయన ఇచ్చే దీవెనలు పొందండి.

దేవుని వాగ్దానాలను చదివేటప్పుడు అవి వర్ణనాతీతమైన ప్రేమను, కరుణను వెలిబుచ్చుతున్న మాటలను జ్ఞాపకము చేసుకోండి. అనంత ప్రేమకు

నిలమైన దేవునిహృదయం పాపిపట్ల మితిలేని కనికరం కలిగివుంటుంది. ‘’దేవునికృపామహ దెశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది” (ఎఫెసి 1:7). దేవుడు మీకు సహాయుడని మాత్రం నమ్మండి. మనివుడిలో తన నెత్తిక స్వరూపాన్ని పునరుద్ధరించాలని ఆయన అభిలషిస్తున్నాడు. పాపపు ఒప్పుకోలుతోను పశ్చాత్తాపం తోను మీరు దగ్గరకు వస్తే, కృపతోను క్షమాపణతోను ఆయన మీ దగ్గరకు వస్తాడు.

## 7వ అధ్యాయం - పరీక్షించబడ్డ శిష్యత్వం

“కాగా ఎవడెన్లను క్రీస్తునన్నుందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను”

ఒకడు వూరుకునస్సు పొందిన సమయం స్థలం ఖండితముగా చెప్పలేకపోవచ్చు. తత్సంబంధమైన పరిస్థితుల పరంపరను వివరించలేకపోవచ్చు. అలాగని అతడు అసలు మారు మనసు పొందలేకపోవడానికి ఇది రుజువుకూడ కాదు. నికోదేముతో క్రీస్తు ఇలా అన్నాడు; “గాలి తన కిష్టమైన్ల చోటను విసరును, నీవు దాని శబ్దమువిందువేగాని, అది ఎక్కడినుండి వచ్చునో, ఎక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును అలాగేయున్నాడు” (యోహాను 3:8) గాలి కంటికి కనిపించదు, అయినా దాని ఫలితాన్నీ స్పష్టంగా చూస్తాం, అనుభవిస్తాం. మానవ హృదయంలో పరిశుద్ధాత్మ పనికూడ అలాంటిదే. మానవ నేత్రానికి కనిపించని పునర్జనన శక్తి ఆత్మలో

నూతన జీవానికి జన్మనిస్తుంది. దేవుని స్వరూపములో ఒక నూతన వ్యక్తిని సృజిస్తుంది. ఆత్మ చేసేపని నిశబ్ధంగా పైకి కనిపించకుండా సాగిన తన క్రియలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. పరిశుద్ధాత్మ పని వలన మనసు నూతనమైతే, జీవితమూ ఆ వాస్తవాన్ని చాటుతుంది. మన హృదయాల్ని మార్చుకోవడంలో గాని దేవునితో సామరస్యం సాధించడంలోను గానీ మనమేమీ చేయలేకపోయినా, మనల్ని మనం గాని, మన మంచి పనుల్ని గాని మనం నమ్ముకోకుండా నివశించాల్సిన, మన అంతరంగంలో దైవ కృప ఉన్నదో లేదో మన జీవితాలేబయలుపర్చుతాయి. ప్రవర్తనలో, అలవాట్లలో, వ్యాపకాల్లో మార్పు కనిపిస్తుంది.

అప్పుడప్పుడూ చేసే మంచి పనుల వల్ల గాని చెడ్డపనుల వల్లగాని కాక అలవాటు ప్రకారం పలికే మాటలు చేసే క్రియల్ని బట్టి ప్రవర్తన వ్యక్తమౌతుంది.

క్రీస్తు పునరుజ్జీవన శక్తి లేకుండా ప్రవర్తనలో బాహ్యా నిర్దుష్టత ఉండవచ్చునన్నది నిజమే. పలుకుబడి కోసం, ప్రజాదరణకోసం కలిగే ఆకాంక్ష క్రమబద్ధ జీవితాన్ని ఉత్పత్తి చేయవచ్చు. ఆత్మ గౌరవం మన దుష్టత్వాన్ని మరుగుపర్చవచ్చు. స్వార్థ హృదయం ధర్మ కార్యాలెన్నో చేయవచ్చు. అయితే మనం ఎవరి పక్క ఉన్నామో నిర్ధారించడమెలా?

మన హృదయాన్ని ఆకట్టుకుంటున్నదెవరు? మనం ఎవరి గురించి ఆలోచిస్తున్నాం? ఎవరి గురించి మాట్లాడడంమన కిష్టం? మన ప్రేమానురాగాలు, జవ సత్త్వాలు, ఎవరికోసం దాచి ఉంచుతున్నాం? మనం క్రీస్తువారమైతే మనం ఆయన్ని గురించి ఆలోచిస్తాము. ఆయన గురించి మధుర భావాలు వెల్లుపెత్తుతాయి. మనతోపాటు మన సర్వస్వం ఆయనకు అంకితం చేస్తాం. అన్ని విషయాల్లోను ఆయన రూపం కలిగి ఉండడానికి, ఆయన స్వభావాన్ని అనుకరించడానికి, ఆయన చిత్తాన్ని జరిగించడానికి ఆయనను సంతోషపర్చడానికి ఆతృతగా ఉంటాం.

క్రీస్తులో నూతన సృష్టి పొందినవారు “ప్రేమ, సంతోషం, సమాధానం, దీర్ఘశాంతము, దూళత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము” అనే ఆత్మ ఫలాలు ఫలిస్తారు. “(గలతీ 5:22) వారు తమ పూర్వపు శరీరేచ్ఛల్ని అనుసరించి జీవించరు. కాని వారు దైవ కుమారునియందు విశ్వాసముంచి ఆయన అడుగు జాడల్ని వెంబడిస్తూ ఆయన ప్రవర్తనను ప్రతిబింబిస్తూ ఆయన పరిశుద్ధుడె ఉన్న రీతిగా తాము కూడ పరిశుద్ధంగా నివశిస్తారు. ఒకప్పుడు, తాము ద్వేషించిన వాటిని వారిప్పుడు ప్రేమిస్తారు. తాము ఒకప్పుడు ప్రేమించినవాటిని ఇప్పుడు ద్వేషిస్తారు. అహంకారులు, పొగరుబోతులు, దీనమనసులు, సాత్వికులు అవుతారు. డాంభికులు, గర్విష్టులు, కార్యశీలురు, వినయవంతులు అవుతారు. తాగుబోతులు అప్రమత్తులౌతారు. దుశ్శీలురు పవిత్రులవుతారు. వ్యర్థలోకాచారులకు తెరదిగుతుంది. క్రైస్తవులు “వేలుపటి అలంకారము” గాక సాధుపైనట్టియు, మృదుపైనట్టియునైన గుణమును అక్షయాలం

కారముగల... అంతరంగ స్వభావమును.. "(1 పేతురు 3:3,4) వెదుకుతారు.

దిద్దుబాటు కలుగజేసి పాశ్చాత్తాపం నిజమైన పశ్చాత్తాపానికి నిదర్శనం. పాపి తాను చేసిన వాగ్దానాన్ని పునరుద్ధరించినట్లైతే, తాను దొంగిలించినది తిరిగిస్తే, తన పాపాలు ఒప్పుకుంటే మరణంలో నుంచి జీవంలోకి దాటి వెళ్తానన్న నిశ్చయతను కలిగి ఉండవచ్చు.

తప్పులు చేసే పాపాత్ములమైన మనం యేసు వద్దకు వచ్చి ఆయన క్షమాపణ కృపలో పాలీ భాగస్తులమెత్తే హృదయంనుంచి ప్రేమ ప్రవహిస్తుంది. యేసు మోసే కాడి సులువైంది. గనుక భారం తేలికగావుంటుంది. విధినిర్వహణ, త్యాగం, ఆనందాయకంగా ఉంటాయి. చీకటితో నిండిన మార్గం నీతి సూర్యుని కిరణాలతో తేజోవంతమౌతుంది.

సుందరమైన క్రీస్తు శీలం ఆయన అనుచరుల్లో ప్రతిబింబిస్తుంది. దేవుని చిత్తం నెరవేర్చడం

ఆయనకుఅమితానందాన్నిచ్చింది. దేవుని ప్రేమ, ఆయన మహిమకోసం ఉత్సాహం- ఇదే మన రక్షకుని జీవితాన్ని నియంత్రించిన శక్తి. ఆయన క్రియల్నిటినీ అందంగా ఉదాత్తంగా రూపుదిద్దింది. ప్రేమే. ప్రేమ దైవ సంబంధమైనది. క్రీస్తుకు సమర్పితంకాని హృదయంలో ప్రేమ పుట్టదు. యేసు పరిపాలించే హృదంలోనే ప్రేమ ఉత్పత్తి ఔతుంది. ఆయన ముందు మనల్ని ప్రేమించాడు. గనుక మనం ప్రేమిస్తున్నాం'' (1యోహాను 4:19,ఆర్.వి.) దైవ కృప నూతనం చేసిన హృదయంలో ప్రేమే కార్యాచరణ సూత్రం, అది ప్రవర్తనను మార్చుతుంది, ఉద్వేగాన్ని చక్కబర్చుతుంది, భావోద్రేకాన్ని అదుపు చేస్తుంది, శత్రుత్వాన్ని అణిచివేస్తుంది, అనురాగాన్ని ఉదాత్తం చేస్తుంది. హృదయంలో దాచుకున్న ఈ ప్రేమ జీవితాన్ని ఆనందమయం చేసి చుట్టుపట్ల ఉన్న వారిపై సత్ప్రభావాన్ని ప్రసరిస్తుంది.

దేవుని బిడ్డలు - ముఖ్యంగా కొత్తగా యేసు కృపను అంగీకరించినవారు గమనించాల్సిన రెండు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది- ఇంతకుముందే

ప్రస్తావించాను. దేవునితో మంచి సంబంధం కలిగివుండేదుకు తమ సొంత క్రియలమీద ఆధారపడడం. ధర్మ శాస్త్రాన్ని కాపాడడం ద్వారా తన స్వక్రియలచే పరిశుద్ధుడవ్వడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి అసాధ్యమైన దాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నాడు. క్రీస్తు లేకుండా మనుషుడు చేయగలిగిన దంతా స్వార్థంతోను, పాపంతోను కలుషితమౌతుంది. విశ్వాసం ద్వారా క్రీస్తు కృపవలన మాత్రమే మనం పరిశుద్ధులం కాగలము.

పైదానికి విరుద్ధమైంది అపాయంలో దానికేమి తీసిపోయేది ఏంటంటే క్రీస్తునందలి విశ్వాసం మనుషుల్ని ధర్మశాస్త్ర విధుల నుంచి విముక్తుల్ని చేస్తుందనీ. విశ్వాసం ద్వారానే క్రీస్తు కృపలో మనం పాలిభాగస్థులమవుతాం గనుక మన విమోచనతో మన క్రియలకు ఎలాంటి సంబంధం లేదని నమ్మడం.

విధేయత కేవలం బాహ్యాచరణే కాదని, అది ప్రేమ పూర్వక సేవ అని ఇక్కడ గమనించాలి. దేవుని

ధర్మశాస్త్రం ఆయన స్వభావానికి వివరణ. అది గొప్ప ప్రేమ సూత్రానికి అక్షరరూపం. అందువల్ల ఇహపరలోకాల్లో దైవ పరిపాలనకు అది పునాది. మన హృదయాలు దేవుని స్వరూపంలోకి నూతనంగా మార్పు చెందితే దేవుని ప్రేమ ఆత్మలో పాదుకొంటే మన జీవితంలో పెద్దధర్మశాస్త్రంక్రియాత్మకం కాదా? ప్రేమ నియమం మన హృదయాల్లో నిక్షిప్తమైవున్నప్పుడు మానవుడు తన సృష్టికర్త పోలికకు మార్పు చెంది నప్పుడు ఈ నూతన నిబంధన వాగ్దానం నెరవేరుతుంది. "నా ధర్మ విధులను వారీ హృదయమునందుంచివారిమన స్సుమీద వాటినివ్రాయుదును" (హెబ్రీ10:16) ధర్మ శాస్త్రాన్ని హృదయంలో రాస్తే, అది జీవితాన్ని రూపుదిద్దదా? విధేయత అంటే సేవాతత్పరత, ప్రభుభక్తితో నిండిన ప్రేమ. ఇది శిష్యాత్వానికి నిజమైన గురుతు. లేఖనం ఇలా అంటుంది- "మనం ఆయన ఆజ్ఞలు గెక్టోనుటయే దేవుని ప్రేమించుట'' ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను గెక్టోననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు." (1యోహాను 5:3, 2:4). మానవుణ్ణి విధేయత

నుంచి విడిపించడానికి బదులు, విశ్వాసం మాత్రమే మనల్ని కృపలో పాలిభాగస్తుల్ని చేస్తుంది. విధేయులమవ్వ డానికి ఇది మనకు తోడ్పడుతుంది.

మన విధేయత వల్ల రక్షణ సంపాదించలేం. రక్షణ దేవుని ఉచిత వరం. దీన్ని విశ్వాసం ద్వారా పొందగలం. అయితే విధేయత విశ్వాస ఫలం. “పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయనయందు పాపమేమియులేదని మీకు తెలియును. ఆయనయందు నిలిచియుండు వాడెవడును పాపముచేయడు. పాపము చేయువాడెవడును ఆయనను చూడలేదు, ఎరుగ లేదు” (1యోహాను 3:5,6). అసలు పరీక్ష ఇది. మనం క్రీస్తునందు నిలిచి ఉంటే, మనలో దేవ ప్రేమ ఉంటే, మన మనోగతాలు, మన ఆలోచనలు, మన ఉద్దేశాలు, మన క్రియలు దేవ గ్రంథంలో విశదం చేయబడ్డట్లు ఆయన చిత్తానికి అనుగుణంగా ఉంటాయి. “చిన్న పిల్లలార, ఎవడును మిమ్మును మోసపరచకుండా చూచుకొనుడి, ఆయన

నీతిమంతుడైయున్నట్లు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు" (1యోహాను 3:7). సీనాయి కొండపై ప్రకటించబడ్డ దేవ పరిశుద్ధ ధర్మశాస్త్రప్రమాణాన్ని బట్టి నీతి నిర్వచించబడుతున్నది.

క్రీస్తును విశ్వసిస్తున్నామని చెప్పుకొంటూమనుషులుదేవునికి విధేయులు కానవసరం లేదని ప్రబోధించేవారి విశ్వాసం విశ్వాసం కానేకాదు. అది దురాభిమానం. "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు" "అలాగే విశ్వాసము క్రియలు లేని దెత్తే అది ఒంటిగా ఉండి మృతమెన్లదగును" (ఎఫెసీ2:8, యాకోబు2:17) లోకానికి రాకముందు యేసు తన్నుగూర్చి తాను ఇలా అన్నాడు: నేను నాతండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్నాను" (యోహాను15:10) లేఖనం ఇలా చెబుతుంది: "మనమాయన ఆజ్ఞలను గైకొనిన యెడల దీని వలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము... ఆయనయందు

నిలిచియున్నవాడనని చెప్పు కొనువాడు ఆయన ఎలాగున నడుచుకొనెనో అలాగే తానునూ నడుచుకొని బద్ధుడైయున్నాడు" (1యెహాను 2:3—6) "క్రీస్తుకూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడల యందు నడుచు కొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను" (1 పేతురు 2:21).

ఆదామవ్వలు పాపంలో పడడానికి ముందు నిత్యజీవం పొందడానికి పరదైసులో ఏ షరతు ఉన్నదో నేడు కూడ అదేషరతు ఉన్నది. అదేమంటే సంపూర్ణనీతి, దేవునీధర్మశాస్త్రానికి సంపూర్ణ విధేయత. ఇది మినహాయించి మరే షరతుపైనైనా నిత్యజీవం ఆధారపడి ఉంటే విశ్వం యావత్తు ఆనందానికి విఘూతం కలిగేది. పాపానికి రాజమార్గం ఏర్పడేది. పాప పర్యావసానంగా వచ్చే బాధలు, దుఃఖం నిత్యము కొనసాగేవి.

పాపనికి ముందు ధర్మశాస్త్రాన్ని ఆచరించటం వల్ల నీతి ప్రవర్తనను సాధించటం ఆదాముకు సాధ్యపడేదే. కానీ, ఆదాము దీన్ని

సాధించలేకపోయాడు. ఆదాము పాపము వల్ల మన స్వభావాలు దిగజారిపోయాయి. మనకే మనం నీతిమంతులం కాజాలము. మనం పాపులం, అపరిశుద్ధులం గనుక పరిశుద్ధధర్మశాస్త్రాన్ని పరిపూర్ణంగా ఆచరించలేం. దైవ శాస్త్ర షరతుల్ని నెరవేర్చడానికి సొంతగా మనకు నీతి లేదు. కనుక పరిష్కార మార్గమొకటి క్రీస్తు మనకు ఏర్పాటు చేసాడు. మనకు ఎదురయ్యే శ్రమలు శోధనల నడుమ క్రీస్తు ఈలోకంలో నివశించాడు. పాపరహితం జీవించాడు. మనకోసం మరణించాడు. ఇప్పుడు మన పాపాల్ని స్వీకరించి తన నీతిని మనకు అందిస్తున్నాడు. మిమ్మల్ని మీరు ఆయనకు సమర్పించుకుని ఆయనను మీ రక్షకునిగా స్వీకరించినట్లయితే మీరెంత పాపి అయినా ఆయనను బట్టి మీరు నీతిమంతులుగా పరిగణింపబడతారు. మీ ప్రవర్తన స్థానంలో క్రీస్తు ప్రవర్తన నిలుస్తుంది. అందువల్ల ఎన్నడూ పాపం చేయని వ్యక్తి వలే మిమ్మల్ని దేవుడు అంగీకరిస్తాడు.

ఇంతకన్నా గొప్ప సంగతేమిటంటే, క్రీస్తు మీ హృదయాన్ని మార్చుతాడు. విశ్వాస మూలంగా ఆయన మీ హృదయంలో నివశిస్తాడు. విశ్వాసం ద్వారా ఈ సంబంధాన్ని మీరు కొనసాగించాల్సివున్నారు. మీచిత్తాన్ని నిత్యముఆయనకు సమర్పించాల్సి వున్నారు.

ఇది మీరు చేసినంతకాలము మీరు ఇచ్ఛయించడానికి ఆయన చిత్రాన్ని అనుసరించి పనులు చేయడానికి మీకు తోడ్పాటునిస్తాడు. ‘‘నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితమునన్ను ప్రేమించి, నాకొరకు తన్ను తానుఅప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను‘‘ (గలతీ2:20) కనుక తన శిష్యులతో యేసు ఈ మాటలంటున్నాడు” మీ తండ్రి, ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడేగాని మాటలాడువారు మీరుకారు‘‘ (మత్తయి 10:20) ఇంతకీ క్రీస్తు మీలో పని చేస్తుండడంతో మీరు అదే స్వభావాన్ని కనబర్చుతారు. అవే మంచి కార్యాలు అనగా నీతి కార్యాలు చేస్తారు. కాబట్టి మనం

అతిశయించడానికి మనలో ఏమీలేదు. మనల్ని మనం హెచ్చించుకోవడానికి హేతువులేదు. మనకు అపాదీతమయ్యే క్రీస్తునీతి మనలోను, మన ద్వారాను ఆయన ఆత్మ చేస్తున్న పనే మన నిరీక్షణకు ఏకైక హేతువు.

విశ్వాసం గురించి మాట్లాడేటప్పుడు గుర్తుంచుకోవలసిన తేడా ఒకటుంది. విశ్వాసంకాని ఒక రకమైన నమ్మకం ఒకటుంది. దేవుని ఉనికి. ఆయన శక్తి, ఆయన సత్యవాక్కు ఇవి సాతాను, అతని అనుచరగణం సయితం కాదనలేని వాస్తవాలు. దయ్యములును నమ్మి వణుకుచున్నవి" (యాకోబు 2:19) అని బైబిలు చెబుతున్నది.

అయితే ఇదివిశ్వాసంకాదు. దేవుడంటే, విశ్వాసంమాత్రమేగాక, ఆయన చిత్రానికి సమర్పించుకోవడం ఎక్కడైతే ఉంటుందో, ఎక్కడైతే హృదయం ఆయనకు అంకిత మౌతుందో, అనురాగాలు ఆయనపై నిలిచి ఉంటాయో, అక్కడ విశ్వాసం ఉంటుంది. అది ప్రేమకు స్పందించి

ఆత్మను పరిశుద్ధం చేసే విశ్వాసం. ఈ విశ్వాసం వల్ల హృదయం దేవుని స్వరూపాన్ని నూతనంగా పొందుతుంది. నూతనత్వం పొందని హృదయం దైవ ధర్మ శాస్త్రానికి లోబడడంగాని దావీదుతో గళంకలిపి ''నీధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది, దీనమంతా దానిని ధ్యానించుచున్నాను" (కీర్తనలు 119:97) అనడంగాని చేయలేదు. ఈ శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను'' (రోమా 8:1) మనయందు ధర్మ శాస్త్రనుసారమైన నీతి నెరవేర్చబడుతున్నది.

క్షమాపూరితమైన క్రీస్తు ప్రేమను ఎరిగిన మీదట దేవుని బిడ్డలు కావాలన్న కోరిక బలంగా ఉన్నప్పటికీ, తమ ప్రవర్తన అసంపూర్ణమైందని, తమ జీవితం తప్పులతో నిండినదైనదని గుర్తించేవారు తమ హృదయాల్ని పరిశుద్ధాత్మ నూతన పర్చడానికి శకించేవారున్నారు. అట్టివారు నిరాశచెంది వెనుదిరగవద్దని నా హితవు. మన పొరపాట్ల నిమిత్తం యేసు పాదాలపెపడి తరచు విలపించవలసివస్తుంది. అయినా మనం నిస్పృహ చెందకూడదు. విరోధి చేతిలో మనం ఓడిపోయినా

దేవుడు మనలను విడిచిపెట్టడు. ఆయన మనలను ఎంతమాత్రమూ విడువడు. క్రీస్తు దేవుని కుడి పార్శ్వాన నిలిచి మన పక్షంగా విజ్ఞాపన చేస్తున్నాడు. యెహాను మనల్ని ఇలా ధైర్యపరుచున్నాడు: “మీరు పాపము చేయకుండుటకే ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడెన్లను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తర వాది తండ్రియొద్ద మనకున్నాడు. (1యోహాను 2:1) క్రీస్తు చెప్పిన ఈమాటలుమరువకండి. “తండ్రితోనే మిమ్ముమ్ను ప్రేమించుచున్నాడు'' (యోహాను 16:27). తనసొంత పవిత్రత, పరిశుద్ధత మీలో ప్రతిబింబించటం చూసేందుకుగాను మిమ్మల్ని తన చెంతకు పునరుద్ధించాలన్నది ఆయన ఆశ. మిమ్మల్ని మీరుఆయనకు సమర్పించుకుంటే, మీలోమంచిపనిప్రారంభించిన ఆప్రభువు దాన్ని యేసు క్రీస్తు దినం వరకూ కొనసాగిస్తాడు. ప్రగాఢ భక్తితో ప్రార్థన చేయండి. మరెక్కువగా విశ్వసించండి. స్వశక్తిపై తక్కువ నమ్మికయుంచి, రక్షకుని శక్తిని ఇంకా ఎక్కువగా ఆశ్రయిద్దాం.

అప్పుడు మన ముఖారోగ్య వికాసానికి నెలవైన ప్రభువును మనం కొనియాడదాం.

ఏ హృదయమైతే తన పాపి స్థితిని గుర్తించదో ఆ హృదయంలో క్రీస్తు పట్ల గాఢమైన ప్రేమ చోటుచేసుకోజాలదు. క్రీస్తు కృపవల్ల పరివర్తన చెందిన ఆత్మ ఆయన పరిశుద్ధ శీలాన్ని అభినదిస్తుంది. కాగా మనం మన నైతిక వైకల్యాన్ని చూడకపోతే మనం క్రీస్తు సౌందర్యాన్ని, వైశిష్ట్యాన్ని వీక్షించలేదనడానికి ఆ వైఫల్యం ఒక స్పష్టమైన నిదర్శనం.

మనలోని మంచిని మనం ఎంత తక్కువగా చూసి అంచనా వేసుకుంటే, మన రక్షకుని అపార పరిశుద్ధతను, సౌమ్యతను అంత ఎక్కువగా చూసి అంచనా వేస్తాం. మన పాప స్థితిని గూర్చిన అవగాహన మనల్ని క్షమించగల ప్రభువు వద్దకు నడుస్తుంది. ఆత్మ తన నిస్సహాయ స్థితిని గుర్తించి క్రీస్తు సహాయానికి చేయి చాచితే ఆయన తన స్వశక్తితో మనకు తన్నుతాను బయలు పర్చుకొంటాడు. మనకు ఆయన అవసరమన్న

భావన మనల్ని ఆయన చెంతకు, ఆయన వాక్యంవద్దకు ఎంత తరచుగా నడిపిస్తే, ఆయన శీలాన్ని గూర్చి అంత ఉన్నతాభిప్రాయం మనకు ఏర్పడుతుంది. అంత సంపూర్ణంగా మనం ఆయన స్వరూపాన్ని ప్రతిబింబిస్తాం,

## 8వ అధ్యాయం - క్రీస్తు పోలికగా పెరుగుదల

హృదయ పరివర్తన వలన మనం దేవుని పిల్లలమౌతాం. ఈ పరివర్తనను బైబిలు జన్మ అంటుంది. ఇంకా ఇది వ్యవసాయదారుడు విత్తిన మంచి విత్తనం మొలక ఎత్తడాన్ని పోలి ఉన్నది. అలాగే క్రీస్తును కొత్తగా అంగీకరించినవారుక్రీస్తునందు స్త్రీ, పురుషులుగా ఎదుగు" నిమిత్తం "కొత్తగా జన్మించిన శిశువులు"ను పోలి ఉన్నారు. (ఎఫెసి 4:15;1వ పేతురు 2:2) పొలంలో చల్లిన మంచి విత్తనాల వలే వారు పెరిగి మంచి పంటనివ్వాల్సి ఉన్నారు. "యెహోవా తన్ను మహిమ పర్చుకొనునట్లు నీతి అను మస్తకి వృక్షములన్నియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరుపెట్టబడును" (యెషయా 61:3) అంటున్నాడు.

యెషయా మర్మ సత్యాన్ని గ్రహించడానికి మనకు తోడ్పడేందుకు ప్రకృతి నుంచి సాదృశ్యాలు ఎన్నో ఉన్నాయి.

మానవుడి విజ్ఞానం, నైపుణ్యం, ప్రకృతిలోని అతి సూక్ష్మ జీవికి ప్రాణం పోయలేవు. దేవుడిచ్చిన ప్రాణం మూలంగానే వృక్షంగాని, జంతువుగాని జీవించ గలుగుతున్నాయి. అలాగేదేవునివద్ద నుంచి వచ్చే జీవం ద్వారానే మానవ హృదయాల్లో ఆధ్యాత్మిక జీవితం పుడుతుంది. ఒకడు "పైనుండి జన్మించితేగాని" (1యోహాను 3:3) క్రీస్తు ఇవ్వడానికి వచ్చిన జీవంలో పాలిభాగస్తుడు కాజాలడు.

జీవం విషయంలో ఎలాగో, పెరుగుదల విషయంలోనూ అలాగే మొగ్గను పువ్వు, పువ్వును పండుచేసేది దేవుడే. ఆయన శక్తివల్లనేవిత్తనం ''మొదటి మొలకును, తరువాత వెన్నును అటు తరువాత వెన్నులో ముదురుగింజలను" (మార్కు4:28) ఉత్పత్తిచేస్తుంది.

ఇశ్రాయేలు గురించి హోషేయ ప్రవక్త ఇలా అంటున్నాడు, ''తామర పుష్పము పెరుగునట్లు అతడు అభివృద్ధినొందును ''ధాన్యము వలే తిరిగి

మొలుతురు, ద్రాక్షచెట్టువలే వారు వికసింతురు''
(హో షేయ 14:5-7). "పువ్వులు ఎలాగ
ఎదుగుచున్నవో ఆలోచించుడి" (లూకా 12:27)
అంటున్నాడు యేసు. మొక్కలు పువ్వులు తమ
సొంత శ్రద్ధ, చింత, కృషివల్ల పెరగవు. అవి
బ్రతకడానికి దేవుడు ఏర్పాటు చేసిన పోషణను
స్వీకరించటం ద్వారా జీవిస్తాయి. పసిపాప తన
సొంత శక్తివల్ల, ఆలోచన వల్ల పెరుగుదల
సాధించలేదు. అలాగే మీ సొంత కృషి చింతద్వారా
మీరు ఆధ్యాత్మిక పెరుగుదలను సాధించటం
సాధ్యంకాదు. తన పెరుగుదలకు దోహదపడే గాలి,
సూర్యరస్మి, ఆహారంవంటి పోషకాల్ని పరిసరాల
నుంచి పొందటం ద్వారానే మొక్కగాని,
చంటిపాపగాని పెరగటం జరుగుతుంది. మొక్కలకి,
జంతువులకు ఈ సదుపాయాలు
సమకూర్చుతున్న ప్రకృతి ఎలాగో తనయందు
విశ్వాసముంచే ప్రజల విషయంలో క్రీస్తు అలాగే.
ఆయనే వారికి "నిత్యవెలుగు" (యెషయా 60:19)
సూర్యుడు కేడెమును'' (కీర్తనలు 84:1) చెట్టునకు
మంచుఉన్నట్లునేనతనికి (ఇశ్రాయేలు) ఉందును.''
(హోషేయా14:5) గడ్డికోసిన బీటి మీద కురియు

వానవలె... అతడు విజయము చేయును"
(కీర్తనలు 72:6) ఆయన జీవజలం.
''పరలోకమునుండి దిగివచ్చిన లోకమునకు
జీవమునిచ్చు ఆహారము" (యోహాను 6:33).

సాటిలేని తన పుత్రదానంలో దేవుడు సర్వలోకాన్ని
తన కృపావాతావరణంతో ఆవరించాడు.
భూమండలాల్ని ఆవరించివున్న వాయువు ఎంత
నిజమైందో అంత వాస్తవమైందో కృపావాతావరణం.
ప్రాణధారమైన ఈవాతావరణాన్ని పీల్చుకోవడానికి
ఈఎంపిక చేసుకునే వారందరూ జీవించి
యేసుక్రీస్తును పోలిన స్త్రీ పురుషులుగా
పెరుగుతారు.

ప్రకాశవంతమైన సూర్య కిరణాలు తన సౌందర్యాన్ని
సౌష్టవాన్ని పెంపొందించేందుకు గానుపుష్పం
సూర్యుడి తట్టు ఎలా తిరిగుతుందో అలాగే మన
ప్రవర్తన క్రీస్తు ప్రవర్తనకు లాగే
రూపుదిద్దుకునేందుకు మనం నీతి సూర్యుని
తట్టుకు తిరగాల్సి ఉన్నాం.

“నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో అలాగేనాయందు నిలిచియుంటేనేగాని మీరు ఫలింపరు. నాకుపేరుగావుండిమీరేమిచేయలేరు” (యోహాను 15:4,5) అన్నప్పుడు యేసు ఈ సత్యాన్ని బోధిస్తున్నాడు.

కొమ్మలు విరిగిన ఫలాలు ఫలించడానికి అవి చెట్టుమీద ఆధారపడడం ఎంత అవసరమో పరిశుద్ధంగా జీవించడానికి మీరు క్రీస్తుమీద ఆధారపడడం అంతే అవసరం. ఆయనకు వేరుగావుండి మీరు జీవించలేరు. శోధనను జయించడానికి గాని కృపలో పరిశుద్ధంగా పెరగడానికి గాని మీకు శక్తి లేదు. ఆయన యందు నిలిచి ఉంటేనే మీరు పెంపారగలరు. ఆయనలో నుంచి జీవాన్ని పొందుతుంటే మీరు ఎండిపోవటంగాని, ఫలించటంగాని జరగదు. మీరు నీటి కాలువల ప్రక్కనాటిన చెట్టులా వృద్ధిచెందుతారు.

ఈ ప్రక్రియలో కొంత భాగం తాము ఒంటరిగా నిర్వహించటం అవసరమని భావించేవారు చాలామంది ఉన్నారు. క్రీస్తుద్వారా పాప క్షమాపణ కలుగుతుందని వారు విశ్వసిస్తారు. అయినాతమ సొంత కృషి వలన నీతి జీవితం జీవించడానికి ప్రయత్నిస్తారు.

అలాంటి ప్రతిప్రయత్నంవిఫలమౌతుంది. "నాకుపేరుగావుండిమీరేమిచేయలేరు'' అంటున్నాడు యేసు. కృపలో మన పెరుగుదల, మన సంతోషం, మన ప్రయోజకత్వం క్రీస్తులో మన ఐక్యతమీద ఆధారపడివుంటాయి. ఆయనలో నిలిచివుంటూ ప్రతిరోజూ, ప్రతీఘుడియ క్రీస్తుతో సహవాసం కలిగిఉండడంద్వారా మనం కృపలో పెరగ వలసిఉన్నాం.

మన విశ్వాసానికి కర్త దాన్ని కొనసాగించేవాడు ఆయనే. అన్ని సమయ సందర్భాలలోను మొదటివాడు, కడపటివాడు ఆయనే. మనపరుగుకి ఆదిలోను అంతములోను మాత్రమే

గాక, మార్గంలో ప్రతీ అడుగున ఆయన మనతో ఉండాలి. ‘‘సదాకాలము యెహోవా యందు నా గురి నిలుపుచున్నాను. ఆయన నా కుడి పార్శ్వమందున్నాడు. గనుక నేను కదల్చబడను”(కీర్తనలు 16:8) అంటున్నాడు దావీదు.

“నేను క్రీస్తులో ఎలా నిలిచి ఉండాలి?” అన్న ప్రశ్న మీలో ఉత్పన్నమౌతుందా? ముందు ఆయనను ఎలా అంగీకరించాలో అలాగే ‘‘మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీకరించిన విధముగా... ఆయన యందు నడుచుకొనుడి’‘ “నీతిమంతుడైన వాడు విశ్వాసమూలముగా జీవించును” (కొలస్స 2:6,: హెబ్రి10:38). పూర్తిగా ఆయనకు చెందియుండడానికి, ఆయనను సేవించి ఆయనకు విధేయుడే జీవించడానికి మిమ్మల్ని మీరు దేవునికి సమర్పించుకొన్నారు. క్రీస్తును మీ స్వరక్షకునిగా అంగీకరించారు. మీ పాపాలకు మీరు ప్రాయశ్చిత్తం చెల్లించలేరు. మీ మనస్సును మీరు మార్చుకోలేరు అయితే మిమ్మల్ని మీరు దేవునికి సమర్పించుకొన్నారు. గనుక దేవుడు క్రీస్తునుబట్టి

ఇదంతా మీకోసం చేస్తాడని మీరు విశ్వసించారు. విశ్వాసమూలంగా మీరు క్రీస్తుకు చెందినవారు. విశ్వాసమూలంగా మీరు ఆయన పోలికలో పెరగాలి. ఇవ్వడం, పుచ్చుకోవడం ద్వారా మీరు మీకున్నదంతా ఇవ్వాలి. మీ హృదయంలో నివాసముండడానికి మీ బలమే ఉండడానికి మీనీతి, మీ నిత్య సహాయకుడు అయి ఉండ డానికి-ఆచరించేందుకు శక్తినివ్వడానికి-క్రీస్తును, ఆయనసకలదీపెల్ని అంగీక రించాలి.

ఉదయాన్నే మిమ్మల్ని మీరు దేవునికి సమర్పించుకోండి. ఇది మీ ప్రథమ విధిగా భావించండి. ఇలా ప్రార్ధన చేయండి, "దేవా, నన్ను పూర్తిగా నీవాడిగా స్వీకరించు. నా ప్రణాళికలన్నిటినీ, నీవద్ద పెడుతున్నాను. నన్ను ఈ రోజు సేవలకు ఉపయోగించుకో నన్నెడును ఎడబాయకు. నేను చేసే పనంతా నీద్వారానే జరగనీ" ఇదీ దినదినం జరగాల్సిన పని. ప్రతిదినం మిమ్మల్ని మీరు దేవునికి అంకితం చేసుకోండి. మీ ప్రణాళికలన్నీ ఆయనముందుపెట్టండి. ఆయన చిత్తానుసరించి అవి కొనసాగడమో ఆగి

పోవడమో జరగాలి. ఇలా రోజురోజుకు మీ జీవితాన్ని దేవునికి అప్పగిస్తే మీరు క్రీస్తు పోలికకు క్రమక్రమంగా మార్పు చెందుతారు.

క్రీస్తులో ఉన్న జీవితం ప్రశాంత జీవితం, ఉద్రేకం, ఉద్వేగం ఉండకపోవచ్చు. కాని స్థిరమైన, శాంతికరమైన్ల విశ్వాసం అవసరం. మీ నిరీక్షణ మీలో లేదు. మీ నిరీక్షణ క్రీస్తులోవుంది. మీ బలహీనత ఆయన బలంతో, మీ అవివేకం ఆయన వివేకంతో, మీదుర్బలత ఆయన శక్తితో జత పడతాయి. గనుక మీరు మీపై ఆధారపడనక్కరలేదు. మీ మనసు స్వార్ధాలోచనలు మాని క్రీస్తుపై దృష్టి నిలపాలి. క్రీస్తు, ప్రేమ, సౌందర్యం, సంపూర్ణత, శీలంపే మనస్సు ధ్యానించాలి. తన్నుతాను ఉపేక్షించుకోవడంలో క్రీస్తు తన్నుతాను తగ్గించుకోవడంలో క్రీస్తు, పవిత్రత, పరిశుద్ధతలతో క్రీస్తు, సాటిలేని ప్రేమలో క్రీస్తు ఆత్మ ధ్యానించాల్సిన అంశం ఇదే. ఆయనను ప్రేమించటం, అనుకరించటం, ఆయనపైపూర్తిగాఆధారపడడం ద్వారానేమీరు ఆయన పోలికకు పరివర్తన

చెందకలుగుతారు. ''నాయందు నిలిచియుండిడి''
అంటున్నాడు యేసు. ఈ మాటలను విశ్రాంతి,
స్థిరత, విశ్వాసాన్ని సూచిస్తున్నాయి."
నాయొద్దకురండి, నేను మీకు విశ్రాంతినికలుగ
జేతును'' (11:28) అంటూ ఆయన
ఆహ్వానిస్తున్నాడు. కీర్తన రచయిత మాటలుకూడ
ఇదే భావాన్ని వ్యక్తం చేస్తున్నాయి. "యెహోవా
ఎదుట మౌనముగా నుండి ఆయన కొరకు
కనిపెట్టుము'' (కీర్తనలు37:7). యెషయా ఈ
నిశ్చయతను ఉద్ఘటిస్తున్నాడు. ''మీరు మరలివచ్చి
ఊరకుండుట వలన రక్షింపబడెదరు'' (యెషయా
30:15) ఈ విశ్రాంతి నిష్క్రియలో లేదు. రక్షకుని
ఆహ్వానములో విశ్రాంతి వాగ్దానం, పనికి పిలుపుతో
సంయుక్తమైయుంది: ''నాకాడి ఎత్తుకొని...
నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి
దొరుకును" (మత్తయి 11:29) క్రీస్తులో సంపూర్ణ
విశ్రాంతి పొందేవారు ఆయన సేవలలో అత్యంత
ఉద్రేకముగా, చురుకుగా నిమగ్నులైవుంటారు.

మనసు స్వార్థంతో నిండినప్పుడు జీవానికి, శక్తికి
నిలయమైన క్రీస్తుకు అది దూరమౌతుంది.

అందుచేత మన గమనాన్ని రక్షకునిమీదనుంచి మళ్ళించి, క్రీస్తుతో ఆత్మకు సంబంధం లేకుండా చేయడానికి సాతాను నిర్విరామంగా కృషి చేస్తాడు. లోక భోగాలు, జీవితంలోని చింతలు, సమస్యలు దుఖాలు, ఇతర దోషాలు లేదా స్వీయ దోషాలు లోటుపాట్లు - వీటి పెక్తి లేక వీటిలో కొన్నింటి పెకై మనసు మళ్ళిస్తాడు. సాతాను వలలో పడవద్దు. మనస్సాక్షి కలిగి భక్తిగా నివశించగోరే అనేకుల్ని తమ తప్పిదాల గురించి, బలహీనతలగురించి ఆలోచించేటట్లు చేసి, ఇలా క్రీస్తుకి, వారికి మధ్య అగాధం, సృష్టించి జయంసాధించ జూస్తాడు. మనం స్వార్ధ ప్రయోజనాలకి పెద్దపీట వేయకూడదు. మాకు రక్షణ ఉన్నదా లేదా అన్న భయాందోళలకు లోనుకాకూడదు. ఇదంతా ఆత్మను దేవునికి దూరంగా ఉంచుతుంది. మీ ఆత్మను దేవునికి అప్పగించి ఆయనపై నమ్మకం ఉంచండి. యేసు గురించి మాట్లాడండి, ఆలోచించండి. స్వార్ధాలోచనలకు స్వస్థి పలకండి. సందేహాన్ని సాగనంపండి. భయాన్ని భర్తరఫ్ చేయండి. అపొస్తులుడు పౌలుతో గొంతుకలిపి ఇలా పలకండి," ఇకను జీవించువాడను నేను కాను,

క్రీస్తే నాయందు జీవించుచున్నాడు'' నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నాకొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2;20) దేవునియందు విశ్రాంతి పొందండి, మీరు ఆయనకు అప్పగించినదాన్ని భద్రంగా ఉంచడానికి ఆయన సమర్థుడు. ఆయన చేతులకు మిమ్మల్ని మీరు అప్పగించుకుంటే మిమ్మల్ని ప్రేమించిన క్రీస్తు ద్వారా మీకు ఆయన అత్యధిక జయం అనుగ్రహిస్తాడు.

క్రీస్తు మానవ స్వభావాన్ని స్వీకరించినపుడు మానవాళి తనతో ప్రేమ బంధంతో అనుసంధానం చేసుకున్నాడు. ఈ ప్రేమ బంధాన్ని ఏ శక్తీ ఎన్నడూ తెంచలేదు. మానవుడే తన సొంత నిర్ణయం చొప్పున దాన్ని తెంచుకోగలడు. ఈ బంధాన్ని తెంచివేసి క్రీస్తు తో తెగతెంపులు చేసుకోవడానికి మనల్ని ప్రేరేపించేందుకు సాతాను మన ముందున్న ఎన్నో ఆశలు, ఆకర్షణలు ఉంచుతున్నాడు. మనం మెళుకువగా

ఉండవలసింది ఇక్కడే. వేరొక ప్రభువును ఎంపిక చేసుకోవడానికి మనల్ని ఏ శక్తీ మోసపుచ్చకుండా మనం మెళుకువగావుండి, ప్రార్థించాలి. మన దృష్టి క్రీస్తుపై కేంద్రీకృతమైయుండాలి. అప్పుడు ఆయన మనల్ని లాగుకోగలిగేవారెవరూ లేరు. ఎలప్పుడు ఆయనను వీక్షించడంలో మనం ''మహిమనుండి అధికమహిమనుపొందుచు, ప్రభువు ఆత్మచేత ఆపోలికగానే మార్చ బడుచున్నాము. "(2వకొరింథీ 3:18).

తొలి దినాల శిష్యులు తమ ప్రియతమ రక్షకుని పోలికను ఇలా సాధించారు. వారు యేసు మాటలు విని, తమ అవసరం ఏమిటో గుర్తించారు. ఆయనను అన్వేషించారు, కనుగొన్నారు, అనుసరించారు. గృహంలో, బల్లవద్ద, గదిల, పొలంలో వారు ఆయనతో ఉన్నారు. ఉపాధ్యాయుడితో విధ్యార్ధులుండే రీతిగా వారు ఆయనతో ఉండి, ప్రతిదినం ఆయన నోటి నుంచి సత్యమనే పాఠాలు నేర్చుకున్నారు. తమ వీధులేమిటో తెలుసుకోవడానికి సేవకులు తమ యజమానితో ఎలా మసులుకుంటారో, అలా

ఆయనపట్ల మసులుకున్నారు ఆ శిష్యులు. “మనవంటి స్వభావముగల” మనుషులే (యాకోబు 5:17). మనలాగేవారుకూడపాపంతో పోరాడారు. పరిశుద్ధంగా జీవించేందుకు ఇదే కృప వారికీ అగత్యమయింది. రక్షకుని పోలికను మిక్కిలి సంపూర్ణంగా ప్రతిబింబించిన ప్రియ శిష్యుడు యోహానుకు సైతం గుణ సౌందర్యం స్వభావసిద్ధంగా రాలేదు. ప్రతిష్టకోసం పట్టుదల, గాఢమైన వాంఛమాత్రమే గాకుండా హాని కలిగినప్పుడు దుందుడుకుతనం, ఆక్రోషం ప్రదర్శించాడు. కానీ దైవ ప్రదర్శనను తిలకించినపుడు తన కొరత ఏమిటో తెలుసుకొని వినయవంతుడయ్యాడు. దైవ కుమారుని దైనందిన జీవితంలో తాను చూసిన బలం, ఓర్పు, శక్తి, కనికరం, ఠీవి, అణుకువ యోహాను హృదయాన్ని ప్రేమాభినందనలతో నింపాయి. రోజురోజు తన హృదయం యేసుకు ఆకర్షితమయి చివరకు రక్షకుని ప్రేమలో తనస్వార్థమంతా మటుమాయమయింది. ఆగ్రహం, దురాశలతో కూడిన తన మనస్తత్వం మార్పును కలిగించే క్రీస్తు శక్తికి సమర్పితమయింది. పరిశుద్ధాత్మ పునర్జీవప్రభావంఅతడి హృదయాన్ని

నవీనం చేసింది. క్రీస్తు ప్రేమ శక్తి ప్రవర్తనలో పరివర్తన కలిగింది. ఇది యేసుతో ఏర్పడ్డ స్నేహం ఫలితమే. హృదయంలో యేసు నివశిస్తే స్వభావమే మారిపోతుంది. క్రీస్తు ఆత్మ, హృదయాన్ని ప్రేమతో నింపి, ఆత్మను వశపర్చుకొనిఆలోచనలు, కోరికల్ని పరలోకం వైపుకు త్రిప్పుతాడు.

క్రీస్తు పరలోకానికి ఆరోహణుడైనప్పటికీ ఆయన ఇంకా తమతో ఉన్నట్లే ఆయన శిష్యులు భావించేవారు. అది ప్రేమతో వెలుగుతో నిండిన వ్యక్తిగత సన్నిధి. తమతో నడిచిన, మాట్లాడిన, ప్రార్థించిన యేసు తమ హృదయాలకు నిరీక్షణ, ఆదరణ చేకూర్చిన యేసు ఇంకా తనవారికి సమాధాన వర్తమానాన్ని అందిస్తుండగానే వారి మధ్య నుంచి పరలోకానికి వెళ్ళిపోయాడు. దూత బృందం ఆయనను స్వాగత పూర్వకంగా స్వీకరిస్తుండగా ఆయన మధుర స్వర ప్రతి ధ్వనులు శిష్యుల చెవులకు వినిపించాయి.

“ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను” (మత్తయి 28:20).

మనవ పోలికతోనే ఆయన పరలోకానికి వెళ్ళాడు. ఆయన పరలోకానికి వెళ్ళినట్లు వారికి తెలుసు. ఆయన ఇంకా తన మిత్రుడు, రక్షకుడని, ఆయన ప్రేమ, సానుభూతులు మారలేదని, బాధిత మానవజాతి తన అస్మదీయులని ఆయన పరిగణ అని వారికి తెలుసు. తాను విమోచించిన నరుల రక్షణార్థం తాను చెల్లించిన మూల్యానికి గుర్తుగా గాయపర్చబడ్డ తన చేతులు, కాళ్ళు చూపిస్తూ యేసు తన సొంత రక్తపు విలువను దేవునికి సమర్పిస్తున్నాడు. తమకు విలాసాలు సిద్ధం చేయడానికి యేసు పరలోకం వెళ్ళాడని తనవద్ద నివశించేందుకు తమను తీసుకువెళ్ళడానికి మళ్ళీ వస్తాడని వారికి తెలుసు.

క్రీస్తు ఆరోహణానంతరం శిష్యులు సమావేశమైనప్పుడు, తండ్రి తమ మనవుల్ని యేసు పేరిట సమర్పించటానికి ఆతృతగావున్నారు. ప్రజల భక్తి, గౌరవాలతో వంగి ఈ నిశ్చయతతో ప్రార్థన చేసారు. ''మీరు తండ్రిని నాపేరిట ఏమి అడిగినను మీకు అనుగ్రహించునని

మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇది వరకు మీరేమి నాపేరిట అడుగలేదు. మీసంతోషము పరిపూర్ణమగునటులు అడుగుడి, మీకుదొరకును' '(యోహాను16:23, 24). శక్తివంతమైన ఈ వాదనతో వారు విశ్వాస హస్తాన్ని ఉన్నతంగా, మరింత ఉన్నతంగా చాపారు. చనిపోయిన క్రీస్తుయేసే, అంతేకాదు, మృతులలోనుండి లేచిన వాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే"(రోమా 8:34) ఆయన "మీతోకూడానివశించును" (యోహాను 14:17) అని ఎవరిగురించి యేసు చెప్పాడో ఆ ఆదరణ కర్త సన్నిధికి వారికి పెంచుకొస్తు అనుగ్రహించింది. ఇంకా ఆయన ఇలా అన్నాడు, ''నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళిన యెడల ఆదరణ కర్త మీ దగ్గరకురాడు, నేను వెళ్ళిన యెడల ఆయనను మీయొద్దకు పంపుదును" (యోహాను 16:7) తన బిడ్డల హృదయాల్లో ఇక నుంచి క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా నిత్యమూ నివశిస్తాడు. తాను వ్యక్తిగతంగా వారితో ఉన్నప్పటిక న్న ఇప్పుడు ఆయనతోవారి

సంబంధం మరింత సన్నిహితంగా ఉంటుంది. అంతరంగంలో నివశిస్తున్న క్రీస్తు వెలుగు, ప్రేమ, శక్తి వారి ద్వారా ప్రకాశించగా వారిని చూసిన వారందరూ ఆశ్చర్యపడి వారు యేసుతో కూడ ఉండిన వారిని గుర్తెరిగిరి" (అ.కా. 4:13).

శిషులు ఏకమైయుండడానికి యేసుఏమైతే చేసాడో అదే ఈనాడు తన పిల్లలకు చేయాలని క్రీస్తు ఆశిస్తున్నాడు. ఎందుకంటే చివరి ప్రార్ధనలో ఆ చిన్న అనుచర బృందం తన చుట్టూ సమావేశమైయుండగా యేసిలా అన్నాడు, "వారి కొరకు మాత్రమునేను ప్రార్థించుటలేదు, వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై ఉండవలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను" (యోహాను 17:20) యేసు మనకోసం ప్రార్థించాడు. తాను తండ్రితో ఏకమైయున్న లాగే మనంకూడ తనతో ఏకమై ఉండాలని ఆ ప్రార్ధనలో ఆకాంక్షిస్తున్నాడు. ఇది ఎంత ముచ్చటైన కలయిక!

రక్షకుడు తన్ను గురించి తాను ఇలా చెప్పుకొంటున్నాడు: “కుమారుడు... తనంతట తాను ఏదియు చేయనేరడు; “తండ్రి నాయందు నివశించుచు తనక్రియలు చేయుచున్నాడు” (యోహాను 5:19,14:10) అలాగేనప్పుడు, క్రీస్తు మన హృదయాల్లో నివశిస్తుంటే, “ఇచ్ఛయించుటకును, కార్యసిద్ధి కలుగజేయుటకును “(ఫిలిప్పీ2:13). ఆయన మనలో కార్య సిద్ధి కలుగజేస్తాడు. అప్పుడు ఆయన పని చేసినట్లు మనం పని చేస్తాం. ఆయన స్ఫూర్తిని ప్రదర్శిస్తాం. ఇలా ఆయనను ప్రేమిస్తూ, ఆయన యందు నివశిస్తూ “క్రీస్తువలే ఉండుటకు మనమన్ని విషయాలలో ఎదుగుదుము”(ఎఫెసి 4:15).

## 9వ అధ్యాయం - సేవా నిరతి, జీవితం

విశ్వమంతటిలో జీవం, వెలుగు,
సంతోషానందాలకు దేవుడే నిలయం.
సూర్యకిరణాల్లా నిత్యము గలగల ప్రవహించే
సెలయేరులా దేవుని దీవెనలు ఆయన సృష్టిలోని
సకల జీవులలకు ప్రవహిస్తూవుంటాయి.
దేవుడిచ్చిన జీవం మానవ హృదయాల్లో నుంచి
ప్రేమగా దీవెనగా ఇతరులకు ప్రవహిస్తుంది.

పాపంవల్ల పతనమైన మనుషుల్ని ఉద్దేశించి
విమోచించడంలో మన రక్షకుడు ఎంతో
ఆనందాన్ని అనుభవించాడు. ఇందు నిమిత్తం
ఆయన తనప్రాణాన్ని లెక్కచేయక సిలువను
సహించాడు, సిగ్గును భరించాడు. అలాగే దేవ
దూతలు, ఇతరుల ఆనందంకోసం పనిచేస్తుంటారు.
ఆవని వారికి ఆనందానిస్తుంది. నిర్భాగ్యులు, అన్ని
విధాల తక్కువ స్థాయిలో ఉన్నవారికి సేవలు
హీనమైనసై సేవగా స్వార్థపరులు పరిగణిస్తారు.
అయితే వారికి సేవ చేయడమే పాపరహిత
దేవదూతలు నిమగ్నమైయున్న పని. ఆత్మ

త్యాగంతో కూడిన క్రీస్తు ప్రేమ స్ఫూర్తితో పరలోకం నిండివుంది. ఆ స్ఫూర్తే పరలోక వాసులకి అమితానందం కూర్చుతుంది. ఆ స్ఫూర్తినే క్రీస్తు అనుచరులు కలిగివుంటారు. అదే వారు చేయనున్న సేవ.

క్రీస్తు హృదయమందిరములో చోటు చేసుకున్నప్పుడు అది దాచలేని పరిమళంగా పరిణమిస్తుంది. మనతో సంబంధాలున్న వారందరూ దాని పరిశుద్ధ ప్రభావానికి లోనౌతారు. హృదయంలో క్రీస్తు స్వభావం ఉంటే అది ఎడారిలో నీటి ఊటనుపోలి ఉంటుంది. అది అందరికోసం ప్రవహిస్తుంది. మరణానికి సిద్ధంగా ఉన్నవారు జీవజలానికి తహతలాడేటట్లు చేస్తుంది.

యేసు పట్లమన ప్రేమ మానవుల హితంకోరి వారిని ఉద్ధరించాలన్న కోరికతో యేసు పనిచేస్తున్నట్లు పనిచేయడంలో వెల్లడవుతుంది. దైవ సృష్టిలో సకల ప్రాణుల యెడల ప్రేమ, దయ, సానుభూతి కలిగి ఉండడానికి ఆ ప్రేమ నడిపిస్తుంది.

ఈ లోకంలో రక్షకుడు యేసు జీవితం సుఖజీవనానికి, స్వార్ధాసక్తులకి అంతిమవ్వలేదు. పాపం వల్ల నాశనమౌతున్న మానవాళి రక్షణార్ధం ఆయన చిత్తశుద్ధితో అవిరామంగా శ్రమించాడు. ఇందుకుగాను ఆత్మ నిరసన మార్గాన పయనించాడు. కఠిన పరిశ్రమను, బాధాకరమైపై ప్రయాణాన్ని, ఆయాస ప్రయాసాలతో నిండిన సేవల్ని శ్రమను తప్పించుకోవాలని ప్రయత్నం చేయలేదు. "మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగానీ పరిచారము చేయుటకు అనేకులు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెను" అని ఆయన అన్నాడు. (మత్తయి 20:28). ఇదే ఆయన జీవిత పరమావధి. మరి దేనికీ ప్రాధన్యంలేదు. దేవుని చిత్తాన్ని జరిగించి ఆయన కార్యాన్ని ముగించడమే ఆయనకు అన్నాపనాలు. ఆయన సేవలో స్వార్థానికి, స్వార్థ ప్రయోజనాలకి తావులేదు..

కాబట్టి ఎవరి నిమిత్తమైతే యేసు మృతిచెందాడో ఆ ప్రజలు దేవుని ఉచిత కృపలో పాలు

పంచుకునేందుకు కోసం క్రీస్తు కృపలో ఉన్నవారు ఎట్టి త్యాగానికైనా సంసిద్ధులై ఉంటారు. లోకంలో తమ ఉనికి వల్ల వారు లోకాన్ని మెరుగైన తావుగా తీర్చి దిద్దుతారు. ఈ స్ఫూర్తి నిజమైన మారుమనసు పొందిన ఆత్మలో పుట్టి పెరిగిందే. ఒకడు క్రీస్తు చెంతకు వచ్చిన వెంటనే యేసులో గొప్ప మిత్రుణ్ణి తాను కనుగొన్నట్లు ఇతరులకు తెలియజేయాలన్న కోరిక అతడి హృదయంలో చోటుచేసుకుంటుంది. రక్షణ, శుద్ధీకరణ ను అనుగ్రహించే ఈ సత్యాన్ని హృదయంలో దాచి ఉంచలేం. మనం క్రీస్తు నీతిని ధరించినవరం. పరిశుద్ధాత్మ అంతర్గత ఉనికి వల్ల కలిగే ఆనందంతో నిండిని వారం అయితే ఆయన గురించి మాట్లాడకుండా ఉండలేము. యెహోవా ఉత్తముడని మనం రుచిచూసీతెలుసుకున్నట్లయితే, ఇతరులకు చెప్పడానికీ మనవద్దసమాచారముంటుంది.

రక్షకుని కనుగొన్నప్పుడు ఫిలుప్పు మాదిరిగా రక్షకుని సన్నిధిలో మనం ఇతరులను ఆహ్వానిస్తాము. క్రీస్తులోని ఆకర్షణలకు, రానున్న

లోకంలోని సత్యాలకు వారి మనసుల్ని ఆకర్షించడానికి మనం ప్రయత్నిస్తాం. యేసు నడిచిన మార్గంలో నడవాలన్న కోరిక ప్రబలమౌతుంది. "లోకపాపమును మోసుకొనిపోవుదేవుని గొర్రెపిల్ల" (యోహాను 1:29) మన చుట్టూ ఉన్న ప్రజలు చూడాలన్న వాంఛ మనకు కలుగుతుంది.

ఇతరులకు మేలు చేసే కృషి మనకు మేలుగా పరిణమిస్తుంది. రక్షణ ప్రణాళికలో మన కొక పాత్ర నివ్వడంలో దేవుని ఉద్దేశం ఇదే. దైవ స్వభావంలో పాలు పంచుకునే ఒక విశిష్టావకాశాన్ని ఆయనమానవులకు అనుగ్రహించాడు. ఇక మానవులు తమ సహమానవులతో తమదీవెనలనుపంచుకోవాల్సివున్నారు. మానవులకు దేవుడి వ్వగలిగిన అత్యున్నత సన్మాన, ఆనందం ఇదే. అనురాగ సేవల్లో ఇలా పాలు పొందేవారు తమ సృష్టికర్త కు మిక్కిలి సన్నిహితులౌతారు. సువార్త సేవా బాధ్యతను, కారుణ్య సేవా నిర్వహణను దేవుడు పరలోక దూతలకు అప్పగించగలిగియుండేవాడే. తన కార్య

నిర్వాహణకు దేవుడు ఇతర సాధనాల్ని ఉపయోగించగలిగియుండేవాడే, ఇలాగుండగా, ఆయన తన అనంత ప్రేమ కారణంగా తనతో క్రీస్తును, దేవదూతలతోను మనల్ని జత పనివారిగా ఎంపిక చేసాడు. ఈ స్వార్ధరహిత సేవ ఫలితంగా కలిగే శుభాలు, ఆనందం, ఆధ్యాత్మిక ప్రగతిని మనం పొందాలన్నదే ఆయన ఉద్దేశం.

శ్రమలు, బాధలలో క్రీస్తుతో సహవాసం ద్వారా మనం ఆయన సానుభూతిని పొందగలుగుతాం. పరుల మేలుకోసం చేసేప్రతీ త్యాగం, దాత హృదయంలో ఉపకార గుణాన్ని పటిష్టంచేసి "ఆయన ధనవంతుడైయుండియు, మీరు తమ దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడు" (2కొరింథి 8:9) ఆయన లోక విమోచనకునితో అతడి ఆత్మీయతను పెంపుచేస్తుంది. మన సృష్టిలో దేవుని ఉద్దేశాన్ని ఇలా నెరవేర్చుతున్నప్పుడే బ్రతుకు మనకు దీవెనకరంగా ఉంటుంది.

దేవుడు ఉద్దేశించినరీతిగా మీరు ప్రజల మధ్య పనిచేసి ఆత్మల్ని రక్షకుని చెంతకు ఆకర్షించినట్లయితే, దైవ విషయాల్లో మరింత అనుభవం, జ్ఞానం, అవసరమని గుర్తించి నీతి కొరకు ఆకలి దప్పులు కలిగివుంటారు. దేవునితో విజ్ఞాపన చేస్తారు. గనుక మీ విశ్వాసం పటిష్టమౌతుంది. రక్షణ భావిలో నుంచి లోతైన నీళ్ళు చేదుకుని మీ ఆత్మ దాహార్తి తీర్చుకొంటారు. శ్రమలు, ప్రతికూలత ఎదురైనప్పుడు మీరు బైబిలుని, ప్రార్ధనను ఆశ్రయిస్తారు. మనప్రభువు రక్షకుడయిన యేసుక్రీస్తు అనుగ్రహించే కృపలో ను జ్ఞానం లోను అభివృద్ధిపొందుతూ లోతైన ఆధ్యాత్మిక అనుభవాన్ని గడిస్తారు.

పరులకందించే స్వార్ధ రహిత సేవాస్ఫూర్తి దాత ప్రవర్తనకు గాంభీర్యం, స్థైర్యం క్రీస్తును పోలిన సౌమ్యతను చేకూర్చి ఆ వ్యక్తికి శాంతి ఆనందానిస్తుంది. ఉన్నతమైన కోరికలు చోటు చేసుకుంటాయి. సోమరితనానికి గాని స్వార్ధప్రయోజనాలకు గాని తావుండదు. క్రైస్తవ కృపల్ని ఇలా ఆచరణలో పెట్టేవారు వృద్ధిచెంది

దేవుని పక్షంగా కృషి చేసేందుకు బలోపేతులౌతారు. వారికి స్పష్టమైన్ల ఆధ్యాత్మిక అవగాహన, స్థిరమైన, పెరుగుతున్న విశ్వాసం, ప్రార్థన ద్వారా వృద్ధిచెందుతున్న శక్తి కలుగుతాయి. వారి హృదయాల్లో పైవాత్మ పనిచేస్తు దేవుని స్పర్శకు ఆత్మలోని పవిత్ర స్వర మాధుర్యాన్ని మేలుకొలుపుతాడు. ఇతరులకు మేలు చేయడంలో ఇలా నిస్వార్థంగా సేవలు చేసేవారు నిశ్చయముగా తమ
రక్షణనుసంపాదించుకుంటున్నవారనవచ్చును.

మనం చేయాల్సిందిగా క్రీస్తు ఆశించినపనిని, అనగా మనం చేయగలిగిన సహాయాన్ని, మేలును, అవి అవసరమైన వారికి అందించడంలో ప్రత్యుపకారాపేక్ష లేకుండా, శక్తివంచన లేకుండా, చేయడమే మనం కృపలో పెరగడానికి గల ఒక మార్గం, వ్యాయామం వల్ల బలం కలుగుతుంది. శ్రమవల్ల ఆయువు పెరుగుతుంది. కృపవలన వచ్చే దీవెనల్ని అంగీకరించి క్రైస్తవ జీవితం జీవించడానికి ప్రయత్నిస్తూ క్రీస్తుకోసం ఎలాంటి సేవా చేయని ప్రజలు, పనిచేయకుండా తిని బ్రతకడానికి

ప్రయత్నించే వ్యక్తులులాంటివారు. ఆధ్యాత్మికంగాను, ప్రకృతిపరంగాను ఇదెప్పుడూ క్షీణతకు, మరణానికి దారితీస్తుంది. కాళ్ళకు చేతులకు వ్యాయామమివ్వని వ్యక్తి అనతి కాలంలోనే వాటిని ఉపయోగించని స్థితికి దిగజారతాడు. అలాగే దేవుడిచ్చిన సామర్థ్యాన్ని ఉపయోగించడానికి నిరాకరించే వ్యక్తి క్రీస్తు పోలికగా పెరగటంలో విఫలమవ్వడమేగాక, తనకున్న శక్తిని కూడా కోల్పోతాడు.

క్రీస్తు సంఘం మానవుల రక్షణ నిమిత్తం దేవుడు నెలకొల్పిన వ్యవస్థ, సువార్తను లోకానికందించటందానికర్తవ్యం. ఈకర్తవ్యభారం క్రైస్తవులందరిమీదా ఉంది. తమత మసమర్ధతలు అవకాశాలమేరకు ప్రతివారు రక్షకుడిచ్చిన ఈఆదేశాన్ని నెరవేర్చవలసి ఉన్నారు. క్రీస్తుని ఎరుగని ప్రజలకు ఆయన ప్రేమను గురించి చెప్పడానికి మనకు ప్రత్యక్ష పర్చబడ్డ ఆ ప్రేమ మనల్ని బలవంతం చేస్తున్నది. దేవుడు మనకు వెలుగునిచ్చాడు. అది కేవలం మనకోసమే కాదు;

దేవుని యెరుగని వారికి చూపించడానికి కూడ దాన్ని మనకిచ్చాడు.

క్రీస్తు అనుచరులు తమ విధి ఏమిటో గ్రహించగలిగి ఉంటే అన్యదేశాల్లో సువార్త ప్రకటించడానికి ఇప్పుడు ఒక వ్యక్తి ఉన్న స్థలంలో వేలాదిమంది ఉండేవారే, ఈసేవలో వ్యక్తిగతంగా పాల్గొనలేని వారందరూ ఈ సేవను ద్రవ్య సహాయం, సానుభూతి, ప్రార్ధనలతో బలపర్చగలరు. క్రైస్తవ దేశాల్లో ఆత్మల రక్షణ దిశగా మరెక్కువ కృషి జరుగుతున్నది. క్రీస్తు సేవ చేయడానికి మనంఅన్యదేశాలకు వెళ్ళనక్కరలేదు. గృహపరిసరాల్ని విడిచి పెట్టనక్కర లేదు. సేవను మన కుటుంబ పరిధిలోనే, మన స్నేహితులమధ్య, మన వ్యాపార స్థలాల్లోనే మనం చేయవచ్చు.

యేసు ఇహలోక జీవితంలో సింహ భాగం నజరేతులోని వడ్రంగి శాలలో ఓపికగా పరిశ్రమించడంలో గడిచింది. ఆయన శ్రామికులు కార్మికుల ప్రక్క గుర్తింపుగాని ఆదరణ గానిలేకుండా

నడుస్తున్నప్పుడు సేవచేసే దూతలు ఆ ప్రభువుతో నడిచారు. వ్యాధిగ్రస్తుల్ని

బాగుచేసినప్పుడు లేదా తుఫాను తాకిన గలలియా సముద్రంపై నడచినపుడు ఎంత నమ్మకముగా తన కర్తవ్యాన్ని నిర్వహించాడో అంతే నమ్మకంగా తన సామాన్య వ్యక్తి విధుల్ని ఆయన నిర్వహించాడు. కనుక జీవితములో మిక్కిలి స్వల్పమైన్ల విధిల్లో, హోదాల్లో మనం యేసుతో కలసి నడవవచ్చు, పనిచేయవచ్చు.

అపొస్తుడిలా అంటున్నాడు, “ప్రతి మనుష్యుడు ఏ స్థితిలో పిలవబడునో ఆ స్థితిలోనే దేవునితో సహవాసము కలిగియుండవలెను” (1కొరి7:24) ఒక వ్యాపారస్తుడు నమ్మకంగా వ్యాపారం చేయడం ద్వారా ప్రభువును మహిమపర్చవచ్చు. అతడు నిజంగా క్రీస్తు అనుచరుడై తన కార్యకలాపాలన్నిటిలోనూ తన మతాన్ని కనబర్చి క్రీస్తు స్వభావాన్ని బోధపర్చుతాడు. యంత్ర నిపుణుడు గలలియా కొండ ప్రాంతంలో అతి సామాన వృత్తిలో

శ్రమించిన యేసుకు నమ్మకమైన ప్రతినిధి కావచ్చు. క్రీస్తునామం ధరించిన ప్రతీ వారు తాము చేస్తే మంచి పనులు చూసిన ప్రజలు సృష్టికర్త, విమోచకుడు అయిన క్రీస్తును మహిమ పర్చే విధంగా పనిచేయాల్సి ఉన్నారు.

తమకన్నా ఇతరులకు మేలైన వరాలున్నాయన్న సాకుతో అనేకమంది తమ వరాల్ని క్రీస్తు సేవకు అంకితం చేయడంలేదు. విలక్షణమైన్ల వరాలున్న వారే తమ వరాల్ని దైవ సేవకు అంకితం చేయాల్సివున్నారన్న అభిప్రాయం ప్రచారమౌతుంది. తక్కిన వారిని తోసి రాజుని ఒక ప్రత్యేకతరగతికి చెందిన వారికే వరాలివ్వడం జరుగుతుందని, కృషిలోను, ఫలితంలోనువారు పాలు పంచుకోనవసరం లేదని ఒక భావన ఉంది. అయితే ఉపమానంలో వ్యక్తమైన అభిప్రాయం అదికాదు. గృహ యజమాని తన సేవకుల్ని పిలిచి ప్రతివారికీ వారివారి పని ఇచ్చాడు.

జీవితంలో ప్రాముఖ్యంలేని చిన్న చిన్న విధుల్ని "ప్రభువునిమిత్తం" (కొలస్సి 3:23) ప్రేమా స్వభావంతో నెరవేర్చవచ్చు. హృదయంలో దేవుని ప్రేమ ఉంటే అది జీవితంలో ప్రస్ఫుటంగా కినిపిస్తుంది. క్రీస్తు పరమళం మనల్ని వరిస్తుంది. మన ప్రభావం ఉద్దరించి మేలు చేసేదిగా పరిణమిస్తుంది.

దైవ సేవ చేసేందుకు గొప్ప తరుణాలకోసం లేక అసమాన్య శక్తి సామర్ధ్యాల కోసం మీరు వేచి ఉండనవసరంలేదు. లోకం మిమ్ముల్ని గూర్చి ఏమి తలస్తుందని కూడ ఆలోచించవలసిన పనికూడాలేదు. మీ విశ్వాసం, చిత్తశుద్ధి, నిజాయితీని మీ జీవితం నిరూపిస్తే, మీరు తమ శ్రేయస్సును కోరుతున్నట్లు నమ్మితే, మీ కృషిచాలా మట్టుకు ఫలిస్తుంది.

క్రీస్తు అనుచరుల్లో అతి సామాన్యులు, నిరుపేదలు ఇతరులకు సహాయకారులు కావచ్చు. తాము గొప్ప మేలు చేస్తున్నామని వారు గుర్తించక పోవచ్చు. కాని వారికి తెలియకుండానే వారి

ప్రభావం సముద్ర కెరటాలవలే విస్తరిల్లుతుంది. దాని ఫలితాలు అంతిమ ప్రతిఫలానిచ్చే ప్రభువు దినం వరకూ వారికి తెలియకపోవచ్చు. తాము గొప్ప పని చేస్తున్నట్లు వారు ఎరుగరు, భావించరు. జయాన్ని గురించి వారికి ఆందోళన అవసరంలేదు. దేవుడిచ్చిన పనని నమ్మకముగా, నిరాడంబరముగాచేసుకుంటూ ముందుకు సాగడమేవారి పని. అలా చేసిన నాడు వారి జీవితం వ్యర్థం కాదు. వారి జీవితాలు దినదినం క్రీస్తుపోలికకు మార్పు చెందుతాయి. ఈలోక జీవితములో వారు దేవునితో జత పనివారు గనుక రానున్న నిత్య జీవనంలో ఉన్నతమైన సేవకు, స్వచ్ఛమైన ఆనందానికి అర్హులవుతారు.

## 10వ అధ్యాయం - దేవుని గూర్చిన జ్ఞానం

దేవుడు నమకు తన్ను తాను బయలు పర్చుకొని మనతో సాంగత్యం చేయడానికి ఎన్నో వీధులుగా ప్రయత్నిస్తున్నాడు. ప్రకృతి ఎడతెరిపిలేకుండా మన జ్ఞానేంద్రియాలతో సంభాషిస్తుంటుంది. దేవుని హస్త కృత్యాలువెలువర్తిన్న ఆయన ప్రేమ మహిమలు నిష్పక్షపాత హృదయానికి ఎంతోతృప్తినిస్తాయి. ప్రకృతి విన్యాసాలద్వారా దేవుడు పంపే వర్తమానాన్ని వినే చెవి వినగ్రహిస్తుంది. పచ్చని పొలాలు, ఆకాశానం టుతున్న వృక్షాలు, మొగ్గలు, పువ్వులు, పయనించే మేఘాలు,చిటపట పడే చినుకులు, గలగలపారే సెలయేర్లు ఆకాశ విశాలంలోని మహిమలుమన హృదయాన్ని పలకరించి వాటి సృష్టికర్త తో పరిచయానికి మనల్ని ఆహ్వానిస్తున్నాయి.

మన రక్షకుడు విలువైన పాఠాల్ని ప్రకృతిలో గుప్త పరిచాడు. చెట్లు, పక్షులు, కొండ లోయల్లోని పుష్పాలు, కొండలు, సరస్సులు, అందమెన్న

ఆకాశం దైనందన జీవితంలోని సంఘటనలు, పరిసరాలు - ఇవన్నీ దేవుని సత్యవాక్కు లతో జతపడి ఉన్నాయి. మానవ జీవితంలోని శ్రమలు, చింతలనడుమ కూడ దేవుడు ఉద్దేశించిన పాఠాలు తరచు ఇలా స్మృతి పథంలో కదలాడ్డాయి.

తన బిడ్డలమైన మనం తన సృష్టిని అభినందించాలని మన భూలోక గృహాన్ని సాదాగా నిరాడంబరముగా, కాని అందంగా అలంకరించడంలో ఆనందం పొందాలని దేవుడు కోరుతున్నాడు. ఆయన అందాన్ని ప్రేమిస్తాడు. బాహ్య సౌందర్యంకన్నా గుణ సౌందర్యాన్ని ఆయన ప్రేమిస్తాడు. పవిత్రత, నిరాడంబరతలు పువ్వుల మూగ సొగసు వంటివి. వీటిని సాధించలసిందిగా దేవుడు మనల్ని కోరుతున్నాడు.

మనం వినడానికి ఇష్టపడే దైవ సృష్టి, విధేయత, నమ్మకం గురించి విలువైన పాఠాలు మనకు నేర్పుతుంది. తమకు నిర్దేశించిన మార్గంలో యుగాలు తరబడి అతరిక్షంలో పయనిస్తున్న నక్షత్రాలు మొదలుకొని అతి సూక్షమమైన అణువు

వరకు ఉన్న ప్రకృతి జాలం సృష్టినాధుని చిత్తాన్ని నెరవేర్చుతున్నాయి. తాను సృజించిన సమస్తాన్ని దేవుడు పరిరక్షించి పోషిస్తాడు. అంతరిక్షంలో లెక్కకు మించిన లోకాన్ని సంరక్షిస్తున్న దేవుడు జంకులేకుండా పాటలు పాడే పిచ్చుకనుకూడా సంరక్షిస్తాడు. మనుషులు పార్ధనవంటి తమ దిన కార్యకలాపాల్లో నిమగ్నులైనప్పుడు, రాత్రి పడుకొన్నప్పుడు, ఉదయం నిద్రలేచి నప్పుడు ధనవంతుడు తన భయంతో విందులు వినోదాల్లో మునిగి తేలుతున్నప్పుడు లేదా పేదవాడు తన పిల్లల్ని పోగు చేసుకొని చాలీచాలని భోజనానికి కూర్చున్నప్పుడు
పరలోకమందున్న తండ్రిప్రతివారీని ప్రేమతో పరిశీలిస్తాడు. ఆయన ఎరుగని కన్నీళ్లులేవు.

గుర్తించని మందహాసంలేదు.

ఇది వునం పూర్తిగా నమ్మితే మన అనవసర ఆందోళనలన్నీ మటుమాయమౌతాయి. ఇప్పటికి వలే నిరుత్సాహం ఇక ఉండదు. ఎందుకంటే అది చిన్నదేగాని, పెద్దదేగాని మన సమస్తం దేవునికి

విడిచిపెడాం. ఈ చింతలు, ఆందోళనలు ఆయనను తికమక పెట్టలేవు. వాటి భారం ఆయనను కృంగదీయలేదు. ఎంతోమందికి దూరమవుతున్న ఆత్మ శాంతి అప్పుడు మనకు లభిస్తుంది.

సుందరమైన ఈ జగత్తు అందాలు చూసి ఆనందానుభూతి పొందుతున్న తరుణంలో పాపం, మరణం ఇక ఉండవని పరలోకం గురించి ఆలోచించండి. అక్కడ ప్రకృతిపై శాప ఛాయలు ఉండనే వుండవు. రక్షణ పొందేవారి నివాసం ఎలా ఉంటుందో ఒకింత ఆలోచించండి. మీ అతిచక్కని ఊహా చిత్రం కన్నా అది ఎంతో ఉజ్వలమైన్న జీవనం. ప్రకృతిలో దేవుడు మనకిస్తున్న ఉచిత వర్గాల్లో ఆయన మహిమ ప్రకాశత అంతంత మాత్రమే మనకు కనిపిస్తుంది. "దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏమి సిద్ధపరిచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" (1కొరి2:9)అంటున్నది వాక్యం.

ప్రకృతి గురించి కవి, ప్రకృతి శాస్త్రవేత్త ఎన్నో విషయాలు చెప్పుతారు కాని భూమిని ఎక్కువగా అభినందించి దాని అందాన్ని చూసి ఆనందించేవాడు క్రైస్తవుడే. కారణమేటంటే పువ్వులోను, ముళ్ళపొదల్లోను చెట్టులోను దేవుని హస్తకృత్యాన్ని అతడు గుర్తిస్తాడు. కొండను, లోయను, నదిని, సముద్రాన్ని మానవుడి పట్ల దేవుని ప్రేమకు నిదర్శనంగా పరిగణించని వారిపైనా వాటి ప్రాముఖ్యతను పూర్తిగా గుర్తించడంలేదని చెప్పాలి.

తన కృపాకార్యాల ద్వారా తన ఆత్మ ప్రభావం మన హృదయాలపై ప్రసరించటం వల్ల దేవుడు మనతో మాట్లాడతాడు. మన పరిస్థితులు, పరిసరాలు, మన చుట్టూ రోజూ చోటు చేసుకుంటున్న మార్పుల్ని గ్రహించడానికి మన హృదయాలు సిద్ధంగా ఉన్నట్లయితే మనం విలువైన పాఠాలు నేర్చుకోవచ్చు. తన కృపా బాహుళ్యాన్ని బట్టి దేవుని కొనియాడుతూ కీర్తనకారుడిలా అంటున్నాడు, "లోకము యెహోవా కృపతో నిండియున్నది"(కీర్త33:5) "బుద్ధిమంతుడెవ్వ

వాడు ఈ విషయములో ఆలోచించును, యెహోవా కృపాతిశయములను జనులు తలపోయుదురుగాక'' (కీర్త 107:43).

దేవుడు తన వాక్యంద్వారా మనతో మాట్లాడతాడు. వాక్యంలో ఆయన ప్రవర్తన, ప్రత్యక్షత, మనుషులతో ఆయన వ్యవహరిస్తున్న తీరు, విమోచనా మహత్కార్యం గురించి

మనకు స్పష్టమైన వివరణ ఉన్నది. పూర్వం పితరులు, ప్రవక్తలు, పరిశుద్ధ జనుల చరిత్ర మనముందున్నది. వారు "మనవంటి స్వభావముగవ మనుష్యులే" (యాకోబు 517) మనం గురవుతున్న ఆశా భంగాలకే వారు గురయ్యారు. మనకు వలే వారుకూడ శోధనకు లొంగారు. అయినా మళ్ళీ ధైర్యం తెచ్చుకుని దేవుని కృపవల్ల విజయం సాధించారు. వారిని చూసి ధైర్యం తెచ్చుకుని, నీతి కోసం ప్రయాసపడడానికి మనలో ఉత్సాహం కలుగుతుంది. వారికి కలిగిన అనుభవాల్ని, వారు పొందిన వెలుగు, ప్రేమ, దీవెనను, కృప ద్వారా

వారు సాధించినకార్యాలు, వారినిఆవేశపర్చిన ఆత్మను గురించి చదువుతున్నప్పుడు వారి మాదిరిని అనుసరించాలన్న కోరిక, వారి ప్రవర్తన వంటి ప్రవర్తన కావాలన్న తపన, వారికి వలే దేవునితో నడవాలన్న ఆశ మనలో ఒక జ్వాల అయి మండుతుంది.

పాత నిబంధన లేఖనాల్ని గురించి - క్రొత్తనిబంధన లేఖనాల్ని గురించి కూడ ఇదే నిజం - యేసు ఇలా అన్నాడు, “అవే నన్ను గూర్చిసాక్ష్యమిచ్చుచున్నవి” (యోహాను 5:39) ఆయనే మన రక్షకుడు. నిత్యజీవానికి మన నిరీక్షణ ఆయనే. ఔను, బైబిలు యావత్తు క్రీస్తును గురించే చెబుతున్నది. “కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు” అన్న మొదటి దాఖలా లగాయితు” ఇదిగో త్వరగా వచ్చుచున్నాను” (ప్రకటన 22:12) అన్న చివరివాగ్దానంవరకుఆయనపనుల్ని గురించి చదువు చున్నాము.

ఆయన స్వరం వింటున్నాము. రక్షకునితో పరిచయంకావాలని ఆశించి నట్లయితే పరిశుద్ధ లేఖనాలు అధ్యయనం చేయండి.

దైవ వాక్కులతో మీ హృదయాన్ని నింపుకోండి. అవి మీదాహాన్ని చల్లార్చగల జీవ జలాలు, పరలోకంనుంచి వస్తున్న జీవాహారం. "మీరు మనుష్యకుమారుని శరీరము తిని, ఆయన రక్తము త్రాగితేనేకానీ మీలో మీరు జీవముకలవారు కారు" (యోహాను 653) అన్నాడు యేసు. దీన్ని ఇలా విశదపర్చుతున్నాడు, "నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు, జీవమునెయున్నవి" (యోహాను 6:63) మన శరీర నిర్మాణం మన ఆహార పానియాల్ని బట్టి ఉంటుంది. స్వాభావిక విషయాల్లో ఎలాగో ఆధ్యాత్మిక విషయాలోనూ అలాగే మనం దేనిమీద ధాన్యం నిలుపుతామో అది మన ఆధ్యాత్మిక పెళ్తరిని, శక్తిని రూప కల్పన చేస్తుంది.

దేవదూతలు రక్షణాంశాన్ని పరిశీలించడానికి ముచ్చట పడతారు. అనంత కాలములో

యుగయుగాలుగా ఇదే రక్షణ పొందిన జనులు అధ్యయనం చేయనున్న శాస్త్రం, పాడనున్న గానం. అందుచేత ఇది ఇప్పుడు జాగ్రత్తగా ఆలోచించాల్సిన అధ్యయనం చేయాల్సిన అంశం కాదా? యేసు అపారప్రేమ, మనకోసం ఆయన ఆత్మార్పణం, ఇవి మనం తీవ్రంగా పరిగణించవలసిన అంశాలు. మన ప్రియతమ విమోచకుడు, ఉత్తరవాది అయిన యేసు శీలంపే మనం ధ్యానం నిలపడం అవసరం. ప్రజల్ని తమ పాపాలనుంచి రక్షించేందుకు అవతరించిన ఆ ప్రభువు చేపట్టిన కార్యంపై మన దృష్టిని నిలపాలి. ఇలా పరలోక విషయాలపై మనం ధ్యానం నిలిపేకొద్దీ మన విశ్వాసం, ప్రేమా పటిష్టమౌతాయి. మన ప్రార్ధనలు దేవునికి మరింత ప్రీతికరంగా పరిణమిస్తాయి. ఎందుచేతనంటే అవి విశ్వాసంతోను, ప్రేమతోను మిళితమే పట్టుదల, విజ్ఞతతో కూడిన ప్రార్ధనలౌతాయి. వారికి యేసుపై మిక్కిలి స్థిరమైన్ల నమ్మిక కలుగుతుంది. తన ద్వారా దేవుని వద్దకు వచ్చేవారని సంపూర్ణంగా రక్షించడానికి యేసు శక్తిమంతుడని దినదినమూ నమ్మేందుకు వారికి ప్రత్యక్షానుభవం కలుగుతుంది.

రక్షకును సంపూర్ణత్వంపై ధ్యానించే కొద్దీ పూర్తిగా మార్పు చెంది ఆయన పవిత్ర స్వరూపానికి మారాలని మనం ఆకాంక్షిస్తాము. మనం ఆరాధిస్తున్న ఆ ప్రభువు పోలికగా పరివర్తన చెందడానికి ఆత్మ ఆకలి దప్పులు గొంటుంది. క్రీస్తుమీద మన ధ్యానం ఎంత ఎక్కువగా నిలిస్తే ఆయనను గురించి పరులతో అంత ఎక్కువగా మాట్లాడతాం, అంత ఎక్కువగా ఆయన్ని లోకానికి కనబర్చుతాం.

బైబిలు కేవలం విద్వాంసుల కోసమే వ్రాయబడిందికాదు. ఇంకా చెప్పాలంటే అది సామాన్య ప్రజానీకానికి ఉద్దేశించబడింది. రక్షణకు అవసరమైన మహత్తర సత్యాలు వట్టవగలులా విశదంగా కనిపిస్తున్నాయి. స్పష్టంగా, గోచరిస్తున్న దెపై చిత్తానికి బదులు తమసొంతతీర్మానాన్ని అనుసరించేవారుతప్ప ఇంకెవరూఅపోహపడిదారితప్పేవారుండరు.

లేఖనాలు బోధిస్తున్నదేమిటి? అన్న విషయంపై మనం ఎవరి సాక్ష్యాన్ని అంగీకరించ కూడదు. దైవ

వాక్కుల్ని మనంతటమనమే పరిష్కరించాలి. మనం చేయాల్సిన ఆలోచనను ఇతరులకు విడిచిపెడే మన శక్తి కుంటువడుతుంది. మన స్వార్థాలు క్షీణిస్తాయి. ధ్యానానికి అర్హమైన అంశాలపై మానసిక శక్తుల వ్యాయామం జరగకుంటే, అవి క్షీణించి దైవ వాక్యం లోతైన భావాన్ని గ్రహించే శక్తిని కోల్పోతాయి. లేఖనంతో లేఖనం ఆధ్యాత్మిక సంగతులతో ఆధ్యాత్మిక సంగతులు సరిపోల్చుతూ, ఆయా బేబీలు అంశాల సంబంధాన్ని గ్రహించడంలో నిమగ్నమె మనస్సు వృద్ధి చెందుతుంది.

బుద్ధిని బలోపేతం చేయడంలో లేఖన పఠనాన్ని మించిన సాధనం మరొకటిలేదు. బైబిలులో విశాల, ఉదాత్తసత్యాలుఆలోచల్ని ఉన్నతం చేసి, మానసిక శక్తుల్ని పటిష్టపర్చేశక్తి గలవి. ఏ ఇతర గ్రంథమూ ఈకార్యాన్ని సాధించలేదు. దైవ వాక్యాన్ని పఠించాల్సిందిగా పఠిస్తే మనుషుల మన సువిశాలవువుతుంది. ప్రవర్తన ఉదాత్తమవుతుంది. నేడు అరుదుగా కనిపించే స్థిరమైన్ల కార్యదీక్ష వారిలో చోటు చేసుకుంటుంది.

అయితే లేఖనాన్ని ఆదరాబాదరగా పఠించటం వల్ల ప్రయోజనమేదీ ఉండదు. ఒక వ్యక్తి బైబిలును సంపూర్ణముగా చదివినా దాని రమ్యతను చూడలేకపోవచ్చు లేదా దాని అంతరార్ధాన్ని గ్రహించలేకపోవచ్చు. ఒక వాక్యభాగాన్ని దాని ప్రాముఖ్యత మనసుకు తేటతెల్లమై, రక్షణ ప్రణాళికతో దాని సంబంధం స్పష్టమయ్యేంతవరకు అధ్యయనం చేయడం, ఖచ్చితమైన ఉద్దేశం లేకుండా సానుకూలమైన ఉపదేశం పొందకుండా, కొన్ని అధ్యాయాలు యధాపాలంగాచదవడం కన్నా ఎంతో లాభదాయకమవుతుంది. బైబిలుని దగ్గరుంచుకుని సమయం దొరికినప్పుడల్లా పఠించండి. వచనాల్ని కంఠస్తం చేయడం, వీధుల్లో నడిచేటప్పుడు సయితం ఒక వాక్య భాగాన్ని పఠించి, దానిపై ధ్యానించి, తద్వారా దాన్ని మనసులో నాటింపజేసుకోవచ్చు.

ఏకాగ్రత, ప్రార్ధనాపూర్వక పఠనం లేకుండా జ్ఞానాన్ని ఆర్జించలేం. కొన్ని లేఖన భాగాలు సునాయాసంగాగ్రాహితమవుతాయి.

కానికొన్నింటికి అర్థం ఒకసారి చదివితే గ్రాహ్యమయ్యేంత సులువుగా లభించదు. లేఖనాన్ని లేఖనంతో పోల్చటం అవసరం. నిశితమైన పరిశోధనా, ప్రార్థనాపూర్వక ధ్యానం అవసరం. ఇట్టి వాక్యాపఠనం ఎంతో లాభదాయకం. భూర్భములో నిక్షిప్తమైయున్న ప్రశక్త లోహ నాళాన్ని గని కార్మికుడుకనుగొనే రీతిగా వాక్యంలో జాగ్రత్తగా వెదికే వారికి కనిపించకుండా నిక్షిప్తమై ఉన్న సిరులకోసం వెదికే వ్యక్తి విలువైన్ల సత్యాన్ని కనుగొంటాడు. ఆవేశంతో నిండిని దేవ వాక్కుల్ని హృదయం ధ్యానిస్తే అవి జీవపు ఊట నుంచి ప్రవహించే సెలయేళ్ళవలే ఉంటాయి.

ప్రార్థన లేకుండా బైబిలు పఠనాన్ని ప్రారభించకూడదు. బైబిలు పుటలు తెరవక ముందు పరిశుద్ధాత్మ చైతన్యం కోసం ప్రార్థించండి. దేవుడు అనుగ్రహిస్తాడు. నతానియేలు యేసు వద్దకు వచ్చినప్పుడు ఆయన ఇలా అన్నాడు, "ఇదిగో ఇతడు నిజముగా ఇశ్రాయేలీయడు, ఇతని యందు ఏకపటమూలేదు" అందుకు నతానియేలు "నన్ను నీవు ఎలాగు ఎరుగుదువు?" అనగా,

“ఫిలిప్పు నిన్ను పిలవకమునుపే ఆ అంజూరపు చెట్టుక్రింద వున్నప్పుడే నిన్ను చూచితిని’‘ (యోహాను 147,48) అని యేసు బదులు పలికాడు. సత్యాన్ని తెలుసుకునేందుకు సహాయమందించమని ఆయనను ఆర్ధిస్తే యేసు మనల్నికూడ రహస్య ప్రార్ధనా స్థలాల్లో చూస్తాడు. దేవుని మార్గ దర్శకత్వము కోసం వినయ మనస్సుతో వెదికే వారితో మహిమలోక దూతలు ఉంటారు.

పరిశుద్ధాత్మ రక్షకుని హెచ్చించి మహిమపర్చుతాడు. యేసును, ఆయన పవిత్రనీతిని, ఆయన ద్వారా మనకుగల రక్షణను మనకు సమర్పించడమే పరిశుద్ధాత్మ నిర్వహించే అధికారిక బాధ్యత. ‘’ఆయనా వాటిలోనివి తీసుకొని మీకు తెలియ జేయును” (యోహాను 16:14). సత్య స్వరూపిఅయిన ఆత్మ ఒక్కటే దైవ సత్యాన్ని శక్తివంతంగా బోధించగల ఉపాధ్యాయుడు. మానవాళికోసం మరణించడానికి తన కుమారుని అర్పించి మానవుడి ఉపాధ్యాయునిగా, మార్గదర్శకుడిగా ఉండేందుకు తన ఆత్మను

వినియోగించిన దేవుడు మన జాతిని ఎంతగా అభిమానిస్తుంది!

## 11వ అధ్యాయం - ప్రార్ధనాధిక్యత

ప్రకృతి ద్వారా, ప్రత్యక్షత ద్వారా, తన కృపాకార్యాలద్వారా, తన ఆత్మ ప్రభావం ద్వారా దేవుడు మనతో మాట్లాడతాడు. అయితే ఇవి మాత్రమే సరిపోవు. మనం మన హృదయభారాన్ని ఆయనకు వెలుబుచ్చుకోవాలి. ఆధ్యాత్మిక శక్తికోసం మనంమన పరలోక జనకునితో ఆత్మీయత పెంచుకోవాలి. మన మనసు ఆయనకు ఆకర్షితం కావచ్చు. ఆయన పనులు, కృపలు, దీవెనల్ని మనం మననం చేసుకోవచ్చు. ఇది నిజంగా ఆయనతో ఆత్మీయత కలిగివుండడంకాదు. ఆయనతో సాన్నిహిత్యం కలిగివుండడానికి మన జీవితం గురించి ఆయనతో చెప్పుకోవడానికి మనకేదో ఉండాలి.

హృదయం తెరచి ఒక స్నేహితునితో మాట్లాడేటట్లు దేవునితో మాట్లాడడమే ప్రార్ధన. మన స్థితి ఏమిటో దేవునికి తెలియపర్చడం అగత్యమనికాదు. ఆయనను స్వీకరించడానికి ఇది అవసరం. ప్రార్ధన

దేవునిని మనవద్దకు తీసుకురాదుకాని మనల్ని ఆయన వద్దకు తీసుకువెళ్తుంది.

యేసు ఈ లోకంలో నివశించీపుడు తన శిష్య బృందానికి ప్రార్ధించటం నేర్పించాడు. తమ అనుదినావసరాలు ఏమిటో దేవునికి విన్నవించుకుంటూ తమ చింతలన్నీ ఆయనకు విడిచిపెట్టవలసిందిగా వారికి సూచించాడు. తమ మనవుల్ని దేవుడు ఆలకిస్తాడంటూ వారికి యేసు ఇచ్చిన హామీ మనకు కూడా వర్తిస్తుంది.

మానవుల మధ్య నివశించిన కాలంలో యేసు తరచు ప్రార్ధన చేసాడు. మన అవసరాలు, బలహీనతలు వంటివే తనవీనని మన రక్షకుడు బయలు పర్చాడు. విధి నిర్వహణలోను, శ్రమలోను ధైర్యంగా ముందుకు సాగడానికి గాను తండ్రి వద్దనుంచి నూతన శక్తికోసం ఇందుమూలముగా యేసు ఒక విజ్ఞాపకుడూ, దరకస్తుదారుడు అయ్యాడు. అన్ని విషయాల్లోను ఆయనే మనకు ఆదర్శం. మన బలహీనతలో ఆయన మన సోదరుడు, సమస్త విషయాలలోను మన వలే

శోధింపబడెను'' కాని పాపరహితుడెన్ల ఆయన స్వభావం దృష్టి నుంచి మరలిపోయింది. పాపలోకంలో ఆయన కష్టాలు, ఆత్మ వేదన అను భవించాడు. తన తండ్రితో సహవాసం ఆయనకు ఆదరణ, ఆనందం లభించాయి. దైవ కుమారుడు లోక రక్షకుడే ప్రార్ధన అవశ్యకతను గుర్తిస్తే దుర్భల పాపమానవుల మెన్ల మనం ఎడతెగని ప్రార్ధన అవసరాన్ని మరింతగా గుర్తించాల్సివున్నాం!

మనపై తన దీవేనల్ని ని కుమ్మరించడానికి మన పరమ తండ్రి వేచివున్నాడు. తన అపార ప్రేమ ఊట నుంచి సమృద్ధిగా తాగడం అన్న ఆధిక్యత మనకు కులుగుతుంది. మనం ఇంత తక్కువగా ప్రార్ధించటం ఎంత ఆశ్చర్యం! అతి దీనులేన్ల తన బిడ్డల యధార్ధ ప్రార్ధన వినడానికి దేవుడు ఇష్టంగాను, సంసిద్ధంగాను ఉన్నాడు. అయినా మన అవసరాన్ని దేవునికి విన్నవించు కోవడానికి మనం సంశయిస్తున్నాం. దేవుని అపారమైన ప్రేమా హృదయం శోధనకు గురి అయిన మనుషుల పట్ల ప్రేమ గలిగి వారి కోరిన దానికి తలంచినదానికి మించి అనుగ్రహించడానికి సింద్ధంగా ఉండగా, వారి

విశ్వాసం కొరవడి, వారి ప్రార్థన అంతంత మాత్రంగానేవుంటే, వారికి సాయం చేయడానికి దేవ దూతలు ఏమనుకుంటారు? దేవుని ముందు వంగి నమస్కరించటం దేవ దూతలకెంతో ఆనందం. ఆయనకు దగ్గరగా ఉండడానికి ఆశిస్తారు. ఆయనతో సాంగత్యం అరుదైన ఆనందంగా భావిస్తారు. అయినా ఆయన ఆసరా అత్యంత అగత్యమైన మనుషులు ఆయన ఆత్మ శాంతి లేకుండా, ఆయన సన్నిధి సహవాసం లేకుండా పయనించటంలో తృప్తి చెందునట్లు కనిపిస్తుంది.

ప్రార్థనను అశ్రద్ధ చేసేవారిని దుష్టుడి అంధకారం ఆవరిస్తుంది. సాతాను శోధనలు వారిని పాపంలోకి నడిపిస్తాయి. ఇదంతా వారు దేవుడు ఏర్పాటు చేసిన ప్రార్థనావకాశాల్ని వినియోగించుకుపోవడంవల్లే సంభవిస్తుంది. దేవుని ధనాగారం తెరిచేందుకు ప్రార్థన విశ్వాసం చేతిలో తాళపు చెవి అయినప్పుడు దేవుని కుమారులు కుమార్తెలు ప్రార్థించడానికి ఎందుకు వెనుకాడాలి? ఈ ధనాగారంలో అపారమైన నిధులున్నాయి. మెలుకువగా ఉండి,

ఎడతెగకుండాపోయే అపాయముంది. శోధనను ప్రతిఘటించేందుకుగాను విశ్వాసం, విజ్ఞాపనలద్వారా మనం కృపను శక్తిని పొందకుండా అడ్డుతగిలేందుకు సాతాను కృపాసన మార్గానికి ఆటంకం కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నాడు. దేవుడు మన ప్రార్ధనలు ఆలకించి వాటికి ప్రతిస్పందించాడికి కొన్ని షరతులున్నాయి. వీటిలో మొదటిది ఆయన సహాయం అవసరమని మనం గుర్తించటం. ఆయన ఈ వాగ్దానం చేసాడు. "నేను దప్పిగల వాని మీద నీళ్ళను ఎండిన భూమి మీద ప్రవాహ జలములను కుమ్మరించెదను" (యెష44:3) నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు, దేవుని అమితంగా ప్రేమించేవారు నిశ్చయముగా తృప్తి పొందుతారు. ఆత్మ ప్రభావం ప్రసరించేందుకుగాను హృదయాన్ని తెరచి ఉంచాలి. ఇది జరగకపోతే దైవ దీవెనల్ని అందుకోలేం.

మనగొప్ప అవసరమే మన పక్షంగా వినిపించే అనర్గళ వాదన. మనకు ఈ కార్యాలు చేయడానికి మనం ప్రభువును ఆర్జించాలి. "అడుగుడి మీ కియ్యబడును" తన సొంత కుమారుని

అనుగ్రహించుటకువెనుక దీయక మన అందరికొరకుఆయనను అప్పగించిన వాడు ఆయనతోపాటు సమస్తముమనకెందుకు అనుగ్రహింపడు?” (మత్తయి7:7, రోమా 8:32) అంటున్నాడు యేసు.

మనం మన హృదయాల్లో పాపాన్ని లక్ష్యంచేస్తే, తెలిసిన పాపాన్ని విడిచిపెట్టకుండా ఉంటే ప్రభువు మన ప్రార్ధన ఆలకించడు. పశ్చాత్తాపంతో విరిగి నలిగిన ఆత్మ ఆయనకు ఎల్లప్పుడూ అంగీకృతమే. మనం తెలిసిన పాపాలన్నింటినీ సరిజేసుకున్నప్పుడు దేవుడు మన మనవుల్ని ఆలకిస్తాడని నమ్మవచ్చు. మన అర్హతవల్ల దేవుని అంగీకారాన్ని పొందలేము. యేసు యోగ్యతే మనల్ని రక్షిస్తుంది; ఆయన రక్తం మనల్ని శుద్ధిపర్చుతుంది. ఆయన అంగీకారం పొందడానికి ఏర్పాటైన్న షరతులు పాటించటం మన వంతు పని.

సఫల ప్రార్ధనలో మరో భాగం విశ్వాసం. ‘‘దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను ఫలము దయచేయువాడనియు,

నమ్మవలెనుగదా" (హెబ్రీ 11:6) తన శిష్యులతో యేసు ఇలా అన్నాడు,
"ప్రార్ధనచేయునప్పుడుమీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అది మీకు కలుగును" (మార్కు 11:24). ఆయమ చెప్పిన మాట నమ్ముతున్నామా?

ఆయన వాగ్దానం విశాలమైనది, పరిమితి లేనిది. వాగ్దానం చేసిన ప్రభువు నమ్మదగినవాడు. ప్రార్థించేటపుడు మనం అడిగింది దొరకకపోయినా ప్రభువు వింటున్నాడని, మన ప్రార్ధన ఫలం అనుగ్రహిస్తాడని నమ్మాలి. మనం తప్పులు చేస్తాం. మనకు దూరదృష్టి ఉండదు. అందుచేత కొన్నిసార్లు మనకు మేలు చేయని వాటికోసం అడుగుతాము. అయితే ప్రేమగల మన పరలోకపు తండ్రి మనకు ఏది మంచిదో, అది ఇచ్చి, తద్వారా మన ప్రార్ధనకు జవాబు ఇస్తాడు. మనం దివ్య దృష్టిపొంది విషయాన్ని యథాతథంగా చూడగలిగితే దేవుడిచ్చిందే కోరదగిందని గుర్తిస్తాము.

మన ప్రార్ధనలకు జవాబు రావడంలేదన్నట్లు కనిపించినపుడు వాగ్దానాన్ని మనం గట్టిగా పట్టుకోనివుండాలి. ఎందుకంటే జవాబు దొరికేసమయం తప్పక వస్తుంది, మనకెంతో అవసరమైన్ల దీవెనను పొందుతాము. కాని మనం కోరిందే. మనం కోరి విధముగా వచ్చేదే ప్రార్ధనకు జవాబు అని అనుకోవడం మూర్ఖత్వం. దేవుడు మహా జ్ఞాని; ఆయన తప్పుచేయడు. నీతిగా జీవించేవారికివ్వకుండా ఏమేలును అట్టిపెట్టుకోడు, కనుకనే మీప్రార్ధనకువెంటనే ఫలంకనిపించకపోయినా, ఆయననువిశ్వసించడానికి భయపడకూడదు. "అడుగుడిమీకియ్యబడును'' (మత్తయి7:7) అన్న ఆయన వాగ్దానాన్ని నమ్మండి.

విశ్వాసం కలిగి ఉండడానికి ముందు, సందేహాలు, భయాలు, గుప్పిట్లో మనముంటే లేదా మనకు స్పష్టంగా కనిపించని సమస్యలన్నింటిని పరిష్కరించడానికి మనం ప్రయత్నిస్తే, మన చిక్కులు అధికమౌతాయి. మనం ఉన్న రీతిగానే, అనగా మన నిస్సహాయ, నిరాధార స్థితిలో దేవుని

యొద్దకు వచ్చి విశ్వసిస్తూ, సర్వం ఎరిగిన ఆయనకు సృష్టిలోని సమస్తాన్ని చూసే ఆయనకు, సర్వాన్ని తనమాటతోను, చిత్తంతోను పరిపాలించే ఆయనకు దీనంగా మన విన్నపాలు తెలియజేస్తే ఆయన మొర వింటాడు. తన వెలుగు మన హృదయాల్లో ప్రకాశింపజేస్తాడు. యధార్థ ప్రార్థన వల్ల అనంతుడైన్ల దేవునితో మనకు సంబంధం ఏర్పడుతుంది. ప్రేమతో కరుణాకటాక్షాలతో వంగి, రక్షకుడు మన ముఖంలోకి చూసాడనడానికి గొప్ప నిదర్శన మనకు లేకపోవచ్చు. కానీ ఇది నిజం. ఆయన స్పర్శని మనం గుర్తించలేకపోవచ్చు. కాని ప్రేమ కనికరాలుగల ఆయన హస్తం మనమీద ఉన్నది.

మనం దేవుని కృపకోసం, దీవెనలకోసం, వచ్చినప్పుడు మన సొంత హృదయాల్లో ప్రేమ క్షమాశీలత ఉండాలి. "మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మ ఋణములను క్షమించుము" (మత్తయి 6:12) అని ప్రార్థన చేస్తూనే క్షమించని గుణం మనం ఎలా కలిగి ఉండగలం? క్షమించమంటూ మనంచేసే ప్రార్థనల్ని

దేవుడు వినాలంటే మనం కూడా అదే రీతిగా అదే మేరకు ఇతరుల్ని క్షమించాలి.

విసుగకుండా ప్రార్థించటం ఫలం పొందటానికి ఒక షరతు. విశ్వాసంలోను అనుభవంలో మనం పెరగాలంటే మనం ఎల్లప్పుడూ ప్రార్థించాలి. ప్రార్థన యందు నిలకడగా ఉండి కృతజ్ఞత గలవారే దానియందు మెలుకువగా ఉండడానికి మనం "ప్రార్థనయందు పట్టుదల గలిగి'' ఉండాలి. (కొలస్సి 4:2; రోమా 12:12) "స్వస్థబుద్ధి గలవారె ప్రార్థన చేయుటకు మెలుకువగా ఉండుడి" (1 పేతురు4:7) అంటూ విశ్వాసులకు హితవు పలుకుతున్నాడు పేతురు. పౌలు ఇలా సూచిస్తున్నాడు, " ప్రతీ విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీవిన్నపములుదేవునికి తెలియ జేయుడి'' (ఫిలిప్పి4:6). యూదా అంటున్నాడు, "ప్రియులారా, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచూ, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొనియుండుడి" (యూదా 20:21). ఎడతెగకచేసే ప్రార్థన అంటే దేవునితో అవిచ్ఛిన్నత ఐక్యత. ఈ ఐక్యతవల్ల దేవుని వద్దనుంచి జీవం

మన జీవితంలోకి ప్రవేశిస్తుంది. పవిత్రత, పరిశుద్ధత మన జీవితంనుంచి తిరిగి దేవుని వద్దకు ప్రవహిస్తాయి. విసుగక ప్రార్థించటం అవసరం. దీనికి ఆటంకాలు ఏర్పడనీయకండి. మీ ఆత్మకు యేసుకు మధ్య సంబంధాల కొనసాగింపుకు కృషి చేయండి. ప్రార్థన ఎక్కడ జరుగుతుందో అక్కడికి వెళ్ళేందుకు ప్రయత్నించండి. దేవునితో వాస్తవంగా కోరేవారు ప్రార్థన సమావేశంలో వుంటారు. విధి నిర్వహణలో నమ్మకంగా ఉంటారు. దేవుని వద్దనుంచి వస్తున్న సత్యాన్ని స్వీకరించడానికి కలిగే ప్రతీ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుంటారు.

మనం కుటుంబ పరిధిలో ప్రార్థన చేసుకోవాలి. అన్నిటికన్నా ముఖ్యంగా రహస్య ప్రార్థనను అశ్రద్ధ చేయకూడదు. ఆత్మకు జీవం ఇదే. ప్రార్థనను నిర్లక్ష్యం చేసిన ఆత్మ వర్ధిల్లడం అసాధ్యం. కుటుంబ లేదా బహిరంగప్రార్థనమాత్రమేచాలదు. దేవుని విమర్శనా త్మక దృష్టికి ఆత్మ ఏకాంతంలో తన్నుతాను సమర్పించుకోవాలి. ప్రార్థనను ఆలకించే

దేవుడేరహస్యప్రార్థననువినవలసివున్నాడు.
అలాంటి మనవుల్ని ఏ దురదచెవీ వినరాదు.

రహస్య ప్రార్ధనలో ఆత్మ పరిసర ప్రభావాలకు, ఉద్రేకానికి లోను కాదు. నిశ్చలంగా, అయినా తీవ్రంగాఅదిదేవుని వెంబడిస్తుంది. రహస్యాలు ఎరిగినవాడు, హృదయంనుంచి వచ్చే ప్రార్థన వినే చెవిగలవాడు అయిన ప్రభువు నుంచి బయలు వేడలే ప్రభావం మధురమైంది, నిత్యంనిలిచే నిర్మల, సామాన్య విశ్వాసం ద్వారా ఆత్మ దేవునితో సహవాసం చేసి, సాతానుతో పోరాటంలో తన్ను బలోపేతం చేయడానికి దైవ కాంతి కిరణాల్ని సమీకరించుకొంటుంది. దేవుడే మన శక్తికి నిలయం.

మీరు రహస్య మందిరములో ప్రార్థించండి. మీ దైనందిన కార్య కలాపాలపై తిరిగేటప్పుడు మీ హృదయాన్ని దేవుని తట్టుతిప్పి ప్రార్థించండి. హానోకు దేవునితో ఈవిధంగానే నడిచాడు. ఈ రహస్య ప్రార్థనలు దైవ కృపాసనం ముందు

ప్రశస్తధూపంగా పరిమళిస్తాయి. ఇలా దేవునిమీద ధ్యాన్యాన్ని నిలిపే వ్యక్తిని సాతాను ఆకర్షించలేడు.

దేవునికి విన్నపాలు సమర్పించుకునేందుకు అనువుకాని సమయం కాని స్థలం గాని లేదు. ప్రార్థన పైఖరితో హృదయాన్ని దేవుని తట్టు త్రిప్పడానికి మనల్ని ఆటంక పర్చగలిగిందేదీ లేదు. జనులతో కిటకిటలాడే వీధిలో, వ్యాపార వ్యవహారాల మధ్యలో మన విన్నపాల్ని అర్తహషస్త రాజు ముందు నెహేమ్యా తన మనవిని విన్నవించినట్లు మనం దేవునికి సమర్పించి ఆయన నడుపుదలను అభ్యర్ధించవచ్చు. మనం ఎక్కడుంటే అక్కడ రహస్య ప్రార్థన స్థలాన్ని మన ఆత్మలో నివశించ వలసిందిగా యేసును ఆహ్వానించాలి.

మనచుట్టూ ఉన్న వాతావరణం అవినీతితో కలుషితమైన్ల మనం ఆ కల్మషాన్ని పీల్చుకోనవసరంలేదు. పరలోక పరిశుద్ధ వాతావరణంలో మనం నివశించవచ్చు. ప్రార్థన ద్వారా ఆత్మను దేవుని సన్నిధిలో నడిపించి,

తద్వారా చెడ్డ ఊహలకు, ఆలోచనలకు తలుపుమూసివేయవచ్చు. దేవునిదీవెనల్ని మద్దతును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నవారు పరిశుద్ధ వాతావరణములో నడుస్తూ దేవునితో నిత్యం సహవాసం చేస్తారు.

యేసును గురించి ఇంకా స్పష్టమైన అభిప్రాయాలు, నిత్య వాస్తవాల విలువలను గూర్చి సంపూర్ణ అవగాహన మనకు అవసరం. పరిశుద్ధతలోని రమ్యత దైవ జనుల హృదయాల్ని నింపాల్సివుంది. ఇది జరగడానికి మనం పరలోక విషయాలు ఆవిష్కరణ కోసం వెదకాలి.

మన ఆత్మ పరలోక వేపుకు ఆకర్షితం కావాలి. అప్పుడు పరలోక వాయువును కొంతమేరకు పీల్చుకోవడానికి దేవుడు మనకు అవకాశమిస్తాడు. మనం దేవునికి అతి సమీపంగా ఉండవచ్చు. అప్పుడు శ్రమలు కలిగితే పువ్వు సహజంగా సూర్యుడి దిశగా తిరిగేటట్లు మన ఆలోచనలు ఆయన తట్టు తిరుగుతాయి.

మీ కోరికలు, మీ ఆనందాలు, మీ దుఖాలు మీ చింతలు, మీ భయాలు, దేవుని ముందుంచండి. ఆయన మోయలేని భారం ఉండదు. మీ తలవెంట్రుకలు లెక్కించగల ఆయనతనబిడ్డలవిషయములో శ్రద్ధచూపడా ?"ఆయనఎంత జాలి, కనికరము గలవాడని మీరు తెలిసికొనియున్నారు"(యాకోబు5:11). మనదుఃఖాలు ఆయనప్రేమాహృదయాన్నిచలింపజేస్తాయి. వాటిని మనం ప్రస్థావిస్తేఆయనకుదుఖం: కలుగుతుంది. మనసు ఆంధోళనకు గురయితే సమస్తాన్ని ఆయనవద్దకు తీసుకెళ్ళండి. ఆయన లోకాన్ని ఉనికిలో ఉంచుతాడు గనుక విశ్వ వ్యవహారాలన్నిటిని శాసించేవాడు ఆయనే గనుక ఆయన మోయలేని భారమేదీలేదు. మనశాంతికి సంబంధించిన ఏవిషయమునెప్లా ఆయన గుర్తించలేనంత చిన్న విషయంకాదు. మన అనుభవములో ఆయన చదవలేనంత చీకటి అధ్యాయాలుండవు. ఆయన పరిష్కరించలేని సమస్య ఉండదు. మన పరమ జనకుడువరిశీలించకుండా లేక ఆయన తక్షణ

ఆసక్తి చూపించకుండా ఆయన పిల్లల్లో మిక్కిలి అల్పుడికి ఏ చిక్కూ వాటిల్లదు. ఏ ఆంధోళనా ఆత్మనుక్షోభింప జేయదు. ఏ పెదవులకీ ఆనందం చేకూరదు. ఏ నోటినుంచీ యధార్ధ ప్రార్ధన వెలవడదు. ''గుండె చెదరినవారిని ఆయన బాగుచేయువాడు, వారి గాయములు కట్టువాడు" (కీర్త147:3) దేవునికి ప్రతీ ఆత్మలో ఉన్న సంబంధం బాంధవ్యాలు విలక్షణమైనవి. ఏమీ వెలితిలేనివీనూ, ఆయన ఆలనాపాలన పంచుకోవడానికి ఆయన ప్రియ కుమారుని అనుగ్రహించడానికి ఈ భూగోళంపై ఇంకొక వ్యక్తి లేడనిపించే సంబంధాలు ఇవి.

"మీరు నా పేరిట అడుగుదురుగాని మీ విషయమెన్లను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు. తండ్రితానే మిమ్మును ప్రేమించుచున్నాడు" "మీరు నాపేరిట తండ్రినీ ఏమీ అడుగుదురో అది ఆయన మీ కనుగ్రహించునట్లు నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని" (యోహాను 16:26, 27:15,16) అంటున్నాడుయేసు. యేసు పేరిట ప్రార్ధించడమంటే

ప్రార్థన మొదటిలోను, చివరిలోను ఆపేరు పలకడం మాత్రమే కాదు, ఆయన వాగ్దానాలు విశ్వసిస్తూ ఆయన కృపపై ఆధారపడుతూ, ఆయన పనులు చేస్తూ మనం యేసు మనసుతోను ఆత్మతోను ప్రార్థన చేయడమని దీనిభావం.

భక్తి కార్యాలు ఆచరించడానికి మనం విరాగులమూ సన్యాసులమూ కావాలని లోకాన్ని విడిచిపెట్టి అరణ్యాలకు వెళ్ళిపోవాలని దేవుని అభిమతంకాదు. జీవితం క్రీస్తు జీవితంలా ఉండాలి. పర్వతానికి ప్రజలకు మధ్య దినమెల్లా ప్రార్థించడం తప్ప ఇంకేమీ చేయని వాడు అనతికాలంలోనే ప్రార్థించటం మానివేస్తాడు. లేదా అతని ప్రార్ధనలు చిలుక పలుకుల్లా ఒకే ఒరవడిలో ఉంటాయి. మనుషుల సాంఘిక జీవితంనుంచి, క్రైస్తవ విధి నిర్వహణ నుంచి సిలువనుభరించటంనుంచి దూరముగా వెళ్ళిపోతే, తమకోసం ఎంతో శ్రమించిన ప్రభువు కోసం వారు పనిచేయడం మానేస్తే వారికి ప్రార్థించేందుకు విషయంగాని, భక్తి జీవితానికి ఉత్సాహంగాని ఉండవు. వారి ప్రార్ధనలు వ్యక్తిగతమె స్వార్థానికి అద్దం పడతాయి. వారు మానవాళి

అవసరాల నిమిత్తం ప్రార్థించలేరు. క్రీస్తు రాజ్య ప్రగతికి కృషి చేయడం కోసం, శక్తి కోసం విజ్ఞాపన చేయరు..

దేవ సేవలో ఒకరినొకరు బలపర్చుకునేందుకు, ఉద్రేకపర్చుకునేందుకు కలిసికట్టుగా కృషిచేసే ఆధిక్యతను అశ్రద్ధచేస్తే మనమే నష్టపోతాము. దైవ వాక్యంలోని సత్యాలు మన మనసుల్లో తమ స్పష్టతను, ప్రాముఖ్యతను కోల్పోతాము, శుద్ధీకరణకూర్చే ఆ సత్యాల ప్రభావంవల్ల మన హృదయాలు ఉత్తేజం పొంది స్పందించని కారణంగా మనం ఆధ్యాత్మికంగా క్షీణిస్తాం. క్రైస్తవులుగా మన సహవాసంలో పరస్పర సానుభూతి కొరవడినందువల్ల మనం బహుగా నష్టపోతము, ఇతరులతో సంబంధం లేకుండా తన మానాన తానుండే వ్యక్తి దేవుడు తనకిచ్చిన బాధ్యతను నిర్వర్తించడంలేదు. మన ప్రవర్తిలోని సాంఘిక లక్షణాల్ని ప్రోది చేయడంవల్ల మనకు సానుభూతి లభిస్తుంది. దైవ సేవలో మనకు బలంచేకూర్చే సాధనమవుతుంది.

క్రైస్తవులు ఒకరినొకరితో స్నేహబంధాలు కలిసిమెలసి నివసిస్తూ దైవ ప్రేమను గూర్చి విమోచన సత్యాల్ని గురించి ముచ్చటించుకొంటూ ఉంటే, వ్యక్తిగతంగా వారి హృదయాలు ఉత్తేజం పొందుతాయి. ఇతరులకు ఉత్తేజం కలుగుతుందుకూడ. పరలోకమందున్న మన తండ్రి గురించి అనుదినమూ నేర్చుకుంటూ ఆయన కృపలో తాజా అనుభూతి పొందవచ్చు. అప్పుడు ఆయన ప్రేమను ప్రస్తావించగోరతాం. ఈ ప్రక్రియలో మన హృదయాలు ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని సంతరించుకుంటాయి. మనల్ని గురించి మనం తక్కువ, యేసుని గురించి ఎక్కువ ఆలోచించటం, మాట్లాడడం చేస్తే ఆయన సన్నిధి మనతో మరెక్కువగా ఉంటుంది.

మన విషయంలో దేవునిశ్రద్ధను గూర్చిన నిదర్శనం ఎంత తరచుగా కనిపిస్తే అంత తరచుగా మనం ఆయనను గూర్చి ఆలోచించినట్లయితే, ఆయన నిత్యమూమన ఆలోచనల్లోనేవుంటాడు. ఆయననుగూర్చి నిత్యము మాట్లాడతాము. ఆయనను నిత్యము శ్లాఘిస్తూనే వుంటాము.

ఈలోక సంగతులు మాట్లాడుతుంటాము. ఎందుకంటే వాటిలో మనకు ఆసక్తి మెండు. స్నేహితుల్ని ప్రేమిస్తాముగనుక వారినిగురించి మాట్లాడతాము. మన సుఖ దుఃఖాలు వాళ్ళతోనే ముడిపడివుంటాయి. చెప్పాలంటే ఈ లోకంలో స్నేహితులకన్నా యేసుని ప్రేమించడానికి ఎంతో బలమైన హేతువుమనకున్నది.

మన తలంపులన్నిటిలో ఆయనకు ప్రథమ స్థానాన్నివ్వటం, ఆయన మంచి తనం గురించి, ఆయన శక్తిని గురించి మాట్లాడడం మనకు అతి స్వాభావిక విషయంకావాలి. దేవుడు మనకు అనుగ్రహించిన వరాలు ఆయన కోసం మనం ఏమీ త్యాగం చేయలేనంతగా మన అశక్తుల్ని ఆలోచనల్ని ఆకట్టుకోకూడదు. అవి ఆయనను మనకు నిత్యం జ్ఞాపకం చేస్తూ, ప్రేమా, కృతజ్ఞతానుబంధాలతో మనల్ని ఆయనకు బంధించాలి. ఈలోకంలో లోతట్టు ప్రాంతాలకు అతిచేరువగా మనం నివశిస్తున్నాం. పరలోక గుడారములోతెరచివున్న ద్వారంపై మన దృష్టిని నిలుపుదాం. "తన ద్వారా దేవుని యొద్దకు వచ్చు

వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడైన ” (హెబ్రీ7:25) క్రీస్తు ముఖంపై అక్కడ దేవుని మహిమ ప్రకాశిస్తుంది.

“ఆయన కృపనుబట్టియు నరులకు ఆయన చేయు ఆశ్చర్య కార్యములను బట్టియు‘‘ (కీర్త107:8) మనం దేవునికి ఎక్కువగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. మన భక్తి ప్రార్థనలు అడగడం పొందడానికే పరిమితం కారాదు. మనం పొందుతున్న ఉపకారాల్ని విస్మరిస్తూ, మన అవసరాలు కోరికల గురించే మనం ఎల్లప్పుడు ఆలోచించకూడదు. మనం అతిగా ప్రార్థన చేయడమన్నది లేదేమోగాని అతి స్వల్పంగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించటం జరుగుచున్నది. ప్రతినిత్యం మనం దేవుని కృపలు అందుకుంటున్నాం. ఆయన మనం ఎంత తక్కువగా దేవునిక కృతజ్ఞలర్పిస్తాం. ఆయన మనకు చేసిన ఉపకారాలనిమిత్తం ఆయనను అంతంత మాత్రంగానే కొనియాడతాము.

పూర్వ దేవుని ఆరాధించేందుకు ఇశ్రాయేలు ప్రజలు సమావేశమైనప్పుడు ఆయనిలా ఆదేశించాడు, ''మీరును మీ దేవుడైన యెహోవా మిమ్ముnaశీర్వాదించి, మీకు కలుగజేసిన మీ కుటుంబములను మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనము చేసి మీచేతి పనులన్నిటయందు సంతోషింపవలెను" (ద్వితి 12:7) దేవుని మహిమార్థమై చేసినంతాసంతోషంతో, స్తుతిగానంతో, కృతజ్ఞతావందనముతో జరిగించాలి. విచారం తోను, దుఖ:ముతోకాదు.

మన దేవుడు అపారమైన్ల కృపగల తండ్రి. ఆయన ఆరాధన కార్యక్రమము హృదయ వేదనతో, దుఖ:ముతోనిండిందిగా పరిగణించకూడదు. ప్రభువును ఆరాధించటం, ఆయన సేవలో పాలుపంచుకోవడం ఆనందదాయకం కావాలి. దేవుడు ఎవరికోసం ఇంత గొప్ప రక్షణను ఏర్పాటుచేస్తాడో అట్టి తన బిడ్డలు తాను కఠినుడు, దయలేని యజమాని అన్నట్లు భావించరాదని ఆయన కోరిక. తన ప్రజలకు ఆయన ఉత్తమనే

స్తము. వారు ఆయనను ఆరాధించిన పుడు, వారిని దీవించేందుకు, ఓదార్చేందుకు, వారి హృదయాల్ని ప్రేమ, సంతోషాలతో నింపేందుకు ఆయన వేచి ఉంటాడు, దేవుని ప్రజలు దేవ సేవలో ఓదార్పు పొందాలని, అది కష్టమని భావించటం కన్న ఆనందదాయకమని పరిగణించాలని ఆయన కోరిక. తనను ఆరాధించేందుకు వచ్చేవారు తన శ్రద్ధాశక్తులు, ప్రేమనుగూర్చి మంచి అభిప్రాయం కలిగివుండాలని దేవుడు అభిలాషిస్తున్నాడు. ఇందు మూలంగా వారు తమ దీన దిన కార్యకలాపాల్లో ఆనందం పొంది, అన్ని విషయాల్లోనూ నమ్మకంగాను నిజాయితీగాను వ్యవహరించడానికి వారికి కృప కలుగుతుంది. మనం సిలువ చుట్టూ సమావేశమవ్వాలి. మన ధ్యానాంశం ప్రస్తావన విషయం, మన మిక్కిలీ ఉత్సాహభరిత భావోద్వేగం సిలువవేయబడ్డ క్రీస్తే అయివుండాలి. దేవునివద్ద నుంచి మనకు వస్తున్న ప్రతీదీవెనను మనం మననం చేసుకోవాలి. ఆయన మహత్తరప్రేమను మనం గుర్తించినప్పుడు మనకోసం సిలువకు మేకులతో కొట్టబడ్డ చేతిని అప్పగించడానికి మనం సంసిద్ధులం కావాలి.

స్తుతి రెక్కలతో ఆత్మ పరలోకం దగ్గరలోకి ఎగరవచ్చు. పరలోకంలో పాటలు సంగీతం మధ్య దైవారాధన జరుగుతుంది. మనం మన కృతజ్ఞతల్ని వ్యక్తం చేసేటప్పుడు పరలోకంలోని దూత గణాల ఆరాధన తలపిస్తున్నాం. "స్తుతియాగము అర్పించు వాడు"

దేవుని మహిమపర్చుచున్నాడు" (కీర్తన 50:23), "ఆనంద సంతోషములను కృతజ్ఞతా స్తుతియ సంగీత గానము"(యెషయా 51:3)తో మన సృష్టికర్త సన్నిధిలోకి వద్దాం.

## 12వ అధ్యాయం - సందేహం కలిగినప్పుడు

అనేకమంది, ముఖ్యంగా క్రైస్తవ జీవిత ప్రస్థానం ఆరంభంలో ఉన్నవాళ్ళు, సందేహాలతో సతమతమౌతుంటారు. వారు విశదం చేయలేని విషయాలు లేదా గ్రహించలేని విషయాలు బైబిలులో ఉంటాయి. వాటిని ఆసరాగా తీసుకుని లేఖనాలు దేవుని మూలంగా కలిగినవన్న సత్యాన్ని విశ్వసించకుండా వారిని ఉంచేందుకు సాతాను ప్రయత్నిస్తాడు. "నేను యధార్ధ మార్గాన్ని తెలుసుకోవడమెలా? బైబిలు వాస్తవంగా దేవుని వాక్యమే అయితే సందేహాలు, సంశయాల్ని ఎలా నివారించుకోగలను?

మన విశ్వాసానికి ఆధారంగా చాలినంత నిదర్శనం ఇవ్వకుండా నమ్మ వలసిందిగా దేవుడు మనల్ని ఎన్నడూ కోరడు. ఆయన ఉనికి, ఆయన ప్రవర్తన, ఆయన వాక్యం, వాస్తవికత సాక్షాధారాలతో నిరూపితమయ్యాయి. ఇది మనం అంగీకరిస్తున్న నిదర్శనం. ఇది కోకొల్లలుగా ఉన్న నిదర్శనంకూడ. అయినప్పటికినీ సందేహానికి ఆస్కారం లేకుండా

చేయలేదు దేవుడు. మన విశ్వాసం, నిదర్శనంపై తప్పు ప్రదర్శన ఆధారపడకూడదు. శంకించగోరేవారికి బోలెడు అవకాశముంటుంది. సత్యం తెలుసు కోవాలని ఆశించేవారికి కావలసినంత నిదర్శనం ఉంది. వారి విశ్వాసం దీనిపైన ఆనుకొని ఉంటుంది.

ఆది అంతాలులేని దేవుని ప్రవర్తనను గాని పనుల్ని గాని పూర్తిగా అవగతం చేసుకోవడం మానవ మనస్సులకు అసాధ్యం. చురుకైన బుద్ధికి, విద్యా వికాసంగల మనస్సుకు పరిశుద్ధదేవుడు నిత్యమూఒకమర్మంగానే మిగిలిపోతాడు. "దేవుని గాఢం శములనునీవుతెలుసుకొనగలవా? సర్వశక్తుడగుదేవునిగూర్చినీకు పరిపూర్ణజ్ఞానము కలుగునా? అది ఆకాశవీధి అంత ఉన్నతమైన్లది, నీవేమి చేయుదువు? పాతాళము కంటే లోతుగా నున్నది. నీవేమి యెరుగుదువు?" ) యోబు 1:7,8) అపొస్తులైన పౌలు ఇలా విస్మయం చెందుతున్నాడు "ఆహా, దేవునిబుద్ధి జ్ఞానములు బాహుళ్యము ఎంతో గంభీరము, ఆయన తీర్పులు ఎంతో అశక్యములు; ఆయన మార్గములు ఎంతో

అగమ్యములు” (రోమా 11:33).
“మేఘాంధకారములు ఆయనచుట్టూ’‘ ఉన్నప్పటికీనీ “నీతి న్యాయములు ఆయన సింహాసనమునకు ఆధారములు” (కీర్త99:2) ఆయన మాతో వ్యవహరిస్తున్న తీరును, ఆయన కార్యచరణకు ప్రేరణను మనం ఈ మేరకు గ్రహించగలుగుతున్నాం గనుక గొప్పశక్తితో కూడిన అనంత ప్రేమను, మహిమనుమనం తెలుసుకోవచ్చు. ఎంతమేరకుతెలుసు కోవడంమనకు శ్రేయస్సుకరమో, అంతవరకు ఆయన ఉద్దేశాల్ని మనం అవగాహన చేసుకోవచ్చు. దీనికి మించి సర్వ శక్తిగలఆయన హస్తాన్ని, విస్తారమైన ప్రేమతో నిండిన ఆయన హృదయాన్ని మనంకేవలం విశ్వసించ వలసివున్నాం .

దేవుని ప్రవర్తన వలే ఆయన వాక్యం మర్మాలతో నిండి ఉంది. ఈ మర్మాల్ని పరిమిత జ్ఞానంగల మానవులు పూర్తిగా గ్రహించలేరు. అభిప్రాయాలు పుట్టిస్తాడు. అప్పుడు మన పరమ జనకుని గూర్చిన సత్యాలపై మనసు నిలవడానికి బదులు

సాతాను సృష్టించే అపోహలపై మనసుపెట్టి దేవుని శంకించటం, ఆయననుగూర్చి గొణుక్కోవడం చేస్తాం. మన మతపరమైన జీవితంలో సంతోషం లేకుండా చేయడానికి సాతాను సర్వదా ప్రయత్నిస్తునేవుంటాడు. అది శ్రమతో, కష్టంతో కూడిన పనిగా కనిపించేటట్లుగా చేస్తాడు. మతాన్ని గూర్చి క్రైస్తవుడు తన అపనమ్మకము ద్వారా ఈ దృక్పథాన్ని కనపర్చితే అతడు సాతాను అబద్దానికి మద్దతు పలుకుతున్నట్లే.

జీవిత మార్గాన పయనించే అనేకులు తమ వైఫల్యాలు, ఆశాభంగాల్ని గురించి ఆలోచించి నిరాశ నిస్పృహలకు గురవుతారు. నేనుఐరోపాలో పర్యటించే తరుణంలో ఇదే పనిచేస్తు తీవ్ర వ్యధకు గురయిన ఒక సోదరికి తనను ఉద్రేకపర్చే సలహా ఇవ్వమంటూ నాకీ లేఖ రాసారు. ఆమె లేఖ చదివిన మరుసటి రాత్రి ఒక తోటలో ఉన్నట్లు కలగన్నాను. ఆ తోట యజమానిలా కనిపించిన ఒకరు ఆతోట దారులగుండా నన్ను నడిపిస్తున్నారు. పూలు ఏరుకుంటూ, వాటి సువాసనలు పీల్చుకుంటూ నేను ఎంతో

ఆనందిస్తున్నప్పుడు నా ప్రక్కనే నడుస్తున్న ఈ సహోదరి తన మార్గానికి అడ్డంగా ఉన్న కొన్ని ముళ్ళ పొదలపెక్షి నా గమనించి ఆహ్వానించారు. దుఖి:స్తూ ఆమె అక్కడే నిలిచిపోయారు. తోటమాలి వెంట దారిలో నడవడంలేదు. ముళ్ళ గచ్చ పొదల్లో నుంచి నడుస్తున్నారు. "ఇంత చక్కనితోట అందాన్ని ఈముళ్ళు పాడుచేస్తున్నాయని నిట్టూర్చారు". "ఆ ముళ్ళ జోలికి పోకండి. అవి మీకు గాయాలు చేస్తాయి. గులాబీలు, మల్లెలు, కనకాంబ్రాలే ఏరుకోండి" అన్నాడు తోటమాలి,

మీ అనుభవంలో ఉజ్వల ఘట్టాలు లేవా? దేవుని ఆత్మకు స్పందిస్తూ మీ హృదయాన్ని తృప్తి పరచిన ప్రశక్త సమయాలు లేవా? మీ జీవిత అనుభవ అధ్యాయాల్ని తిరగవేసేటప్పుడు సంతోషం కలిగించే పుటలు మీకు కనిపించటంలేదా? దేవుని వాగ్దానాలు మీ దారి పొడుగునా సువాసన విరజిమ్మే పువ్వుల్లా లేవా? వాటి అందాలు సుగంధాల ఆనందంతో మీ హృదయము నిండనీయండి.

గతంలోని ఆ ప్రేయ స్మృతుల్ని అనగా దోషాలు, ఆశాభంగాన్ని పొలుచేసుకొని నిరుత్సాహం, ఆశాభంగం కలిగేంతగా వాటి గురించి ప్రస్తావించి ప్రలాపించటం మంచిది కాదు. నిరాశ చెందిన వ్యక్తిని అంధకారం అలుముకొంటుంది. అది దేవునివెలుగు ప్రకాశించకుండా ఆత్మను మూసివేసి ఇతరుల మార్గంలో చీకటి నీడలు నింపుతుంది.

దేవుడు మన కందిస్తున్న చిత్రాలు తేటగా స్పష్టంగా ఉన్నందుకు ఆయనకు కృతజ్ఞతలు. ఆయన ప్రేమను గూర్చిన వాగ్దానాన్ని వక్రీకరించి వాటిని నిత్యం చూస్తువుందాం. మానవుణి సాతాను ప్రాబల్యంనుండి కాపాడేందుకుగాను దైవ కుమారుడుతండ్రీసింహాసనాన్ని త్యాగం చేయడం; పరలోకాన్ని వెనుక ప్రభువు మహి మను మరుగుపర్చే మర్మాలున్నాయి. ఈ మర్మాలు అవగాహన విషయంలో మనస్సును చిక్కులు పెట్టినా సత్యాన్వేషణలో భక్తివిశ్వాసాలు పుట్టిస్తాయి. ఎంతో లోతుగా బైబిలును పరిశోధిస్తే అది సజీవ దేవుని జీవ వాక్యమన్న విశ్వాసం అంత బలీయం

చేస్తుంది. ఉన్నతమైన దైవ ప్రత్యక్షత ముందు మానవ ఆలోచన వినమ్రతతో వంగుతుంది.

బైబిలులోని మహత్తర సత్యాల్ని సంపూర్ణముగా గ్రహించలేమని తెలుసు కోవడం పరిమితులుగల మనసు అపార జ్ఞానియైన్ల దేవుని అవగాహన చేసుకోవడానికి సరిపోదని ఒప్పుకోవడమే; మనుషుడు పరిమితమైన తన మానవ జ్ఞానంతో సర్వ జ్ఞానియైన దేవుని ఉద్దేశాల్ని గ్రహించలేడని గుర్తించడమే.

దైవ వాక్యంలోని మర్మాలన్నిటిని గ్రహించలేకపోతున్నందువల్ల నాస్తికులు, అవిశ్వాసులు, దైవ వాక్యాన్ని విసర్జిస్తారు. బైబిలు నమ్ముతున్నట్లు చెప్పేవారందరూ ఈ విషయంలో క్షేమంగా ఉన్నారని చెప్పలేం. అపొస్తులుడిలా హెచ్చరిస్తున్నాడు, "సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసము లేని దుష్ట హృదయము మీలో ఎవనియందైన్లను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి'' (హెబ్రీ3:12) లేఖనాల్లో బయలు పర్చబడినంత

వరకు బైబిలు బోధనాల్ని "దేవుని మర్మములను"
(1కొరి2:10) జాగ్రత్తగా పఠించటం మంచిది.
రహస్యాలు మనదేవుడైన యెహోవాకు
చెందినవెన్లప్పటికినీ "బయలు పర్చబడినవి
ఎల్లప్పుడు మనవి" (ద్వితి 29:29) కాగా
మనసుకున్న పరిశీలక శక్తిని భ్రష్టు పట్టించేందుకు
సాతాను కృషి చేస్తాడు. బైబిలు సత్య పరిశీలనలో
కొంత అహంభావం సమ్మిళత మవ్వడం వల్ల ఒక
లేఖన భాగాన్ని తృప్తికరంగా విశదం
చేయలేకపోయినప్పుడు మనుషులు సహనాన్ని
కోల్పోయి నిరాసక్తులవుతారు. పరిశుద్ధ వాక్యంత
వుకుఅర్ధ మువ్వడంలేదన్నది వారినెంతో
కించపర్చుతుంది. ఆసత్యాన్ని దేవుడు తమకు
బయలు పర్చడానికి ఎన్నుకున్న సమయం వరకు
ఓపికగా కనిపెట్టడం వారి కిష్టముండదు. లేఖనాల్ని
అర్ధం చేసుకోవడానికి ఏ సహాయము లేకుండా
తమ మానవ వివేకమే సరిపోతుందని వారి భావన.
ఇది జరగనప్పుడు లేఖనాల అధికారాన్నే వారు
త్రోసిపుచ్చుతారు. బైబిలు బోధిస్తున్నదన్న
ప్రజాభిప్రాయముగలసూత్రాలు, సిద్ధాంతాలెన్నో
బెబ్జిలు ఆధారితాలు కావన్నది వాస్తవం.

ఇంకా చెప్పాలంటే అవి బైబిలు స్ఫూర్తికే విరుద్ధం. ఇలాంటి విషయాలు అనేకమంది మనసుల్లో సంశయాలు కావు; వాక్యాన్ని వక్రీకరించి మనుషులు సృష్టించే సమస్యలు.

దేవుని గురించి ఆయన కార్యాలగురించి మానవులకు పూర్తిగా అవగాహన సాధ్యమైతే ఇది సాధించిన తదుపరి కనుగోవల్సిన సత్యం. పెంపొందించుకోవడానికి జ్ఞానం ఇక ఉండవు. మానసిక వికాసానికి ఇక తావుండదు. ఇక దేవుని సర్వాధికారం ఉండదు. ఉన్న జ్ఞానానంతా సముపార్జించడంతో మానవుడు పురోభివృద్ధి సాధించడం మానేస్తాడు. ఇదిలా జరగడంలేదు కనుక దేవునికి ధన్యవాదాలు. దేవుడు పరిమితులు లేనివాడు. "బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములై వున్నవి'' (కొలస్సి 2:3)నిత్య కాలమంతా మనుషులు వేదుకుతూ ఉన్నా, నేర్చుకుంటూ ఉన్నా ఆయన జ్ఞానం, మంచితనం, శక్తి, సర్వ సంపదల్ని పూర్తిగా గ్రహించలేరు.

తన వాక్యంలోని సత్యాలు తన ప్రజలకు ఈ జీవితంలో సహితం విశద మవ్వాలన్నది దేవుని వాంఛ. ఈ జ్ఞానాన్ని సంపాదించడానికి ఒకే ఒక మార్గం ఉంది. దైవ వాక్యం ఎవనివలన కలిగిందో ఆ పరిశుద్ధాత్మ వికాసం వల్లనే మనం వాక్యాన్ని అవగాహన చేసుకోగలుగుతాం. దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు.

"ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు" (1కొరింథీ 2:10,11). రక్షకుడు తన శిష్యులకిచ్చిన వాగ్దానం ఇది. "అయితే ఆయన, సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును. ఆయన వాటిలో నివి తీసుకుని మీకు తెలియజేయును" (యోహాను 16:13,14).

మనవుడు తన హేతువాది శక్తిని వినియోగించాల్సిందిగా దేవుడు కోరు తున్నాడు. ఇతరాత్ర బైబిలు పఠనం దేనికంటేకూడ మనసును ఎక్కువగా బలపర్చి, ఉన్నతం చేస్తుంది. అలాగని

ఈ హేతువాదశక్తిని దేవుణ్ణి చేసి ఆరాధించకూడదు. ఇది మానవ బలహీనతలకు, దౌర్భగ్యానికి లోనేవుంటుంది. మన లేఖన అవగాహన పైమబ్బులు కమ్ముకున్నందువల్ల స్పష్టమైన సత్యాలే అర్ధంకాకుండా ఉంటే, చంటి బిడ్డవంటి విశ్వాసం తో నేర్చుకోవడానికి సిద్ధపడి సిద్ధపడి పరిశుద్ధాత్మ సహాయం ఆర్ధించాలి. దేవునిశక్తి వివేకాల్ని గూర్చిన స్పృహ, ఆయన ఔన్నత్యాన్ని గ్రహించడానికి మన అశక్తత మనలో దీన మనసు పుట్టించాలి. అప్పుడు ఆయన సముఖంలో ప్రవేశిస్తున్నట్లుగా పరిశుద్ధ భీతితో మనం ఆయన వాక్యాన్ని తెరవాలి. బైబిలు విషయానికి వచ్చేసరికి హేతువాదం తనకన్నా మిన్న అయిన అధికారాన్ని గుర్తిం చాల్సివుంటుంది. హృదయం, మనస్సు, "నేనుఉన్న వాడను" అనుగొప్ప దేవుని ముందు వంగి నమస్కర్రించాలి.

అర్ధం చేసుకోవడానికి కష్టమనిపించేవి, స్పష్టంకానివి చాలా సంగతులున్నాయి. వాటిని గ్రహించాలని కోరేవారికి బోధపడేందుకు దేవుడు వాటిని సరళపర్చుతాడు. ఇందుకు పరిశుద్ధాత్మ

సహాయం అవసరం. పరిశుద్ధాత్మ నడుపుదల లేకుండా మనం లేఖనాల్ని వక్రీకరించడానికి వాటికి అపార్ధాలు చెప్పడానికి అవకాశముంది. ఉపయోగం లేని బైబిలు పఠనం ఎక్కువగా జరుగుతుంది. అనేక సందర్భాలలో అది హానీకరంగా పరిణమిస్తుంది. దైవ వాక్యాన్ని యధాపాలంగాను, ప్రార్ధన చేసుకోకుండా తెరచినపుడు ఆలోచనలు, అనురాగాలు దేవునిపెనిలవనప్పుడు లేక అవి ఆయన చిత్తానికి అనుగుణంగా లేనప్పుడు మనసు సందేహంతో మసకబారుతుంది. ప్రతీ బైబిల్ పఠనం నాస్తిక భావాల్ని బలపర్చుతుంది. సత్య విరోధి తలంపులను అదుపు చేసి వాక్యానికి తప్పుడు అర్ధాలు ప్రతిపాదిస్తాడు. మాటలోను, క్రియలోనుదేవునికి అనుగుణంగా వ్యవహరించినపుడు మనుషులు ఎంతటి విద్యావంతులేనా లేఖన అవగాహనలో పొరబడడం జరుగుతుంది. వారి వాక్యానాలు నమ్మడం క్షేమంకాదు. ఎవ లేఖనాలను తప్పులు పట్టుకోవడానికి పఠిస్తారో వారికి ఆధ్యాత్మిక అవగాహన వుండదు. వక్ర దృష్టిగల ఆ వ్యక్తులు

సరళమైనవై, స్పష్టమైనవైన సంగతుల్లో సందేహాల్ని, అపనమ్మకాల్ని చూస్తారు.

కప్పి పుచ్చేందుకు వారెంత ప్రయత్నించినా పెక్కు సందర్భాల్లో సందేహానికి, నాస్తికతకు అసలు కారణం పాపాన్ని ప్రేమించడమే. గర్వంతో నిండిన హృదయానికీ, పాపాన్ని ప్రేమించే హృదయానికి దేవుని వాక్య బోధనలు, ఆంక్షలు నచ్చవు. దైవ వాక్య వీధుల్ని పాటించడానికి ఇష్టపడని వారు వాక్యాధికారాన్ని ప్రశ్నించడానికి సిద్ధమౌతారు. సత్యాన్ని నిగ్గుతేల్చడానికి సత్యమేదో తెలుసుకోవాలన్న కోరిక,దాన్ని అనుసరించాలన్న ఆసక్తిగల హృదయం అవసరం. ఈ ఉద్దేశంతో బైబిలు పఠనాన్ని చేపట్టే వారందరికి అది దేవుని వాక్యమని నమ్మడానికి బోలెడు నిదర్శనం దొరుకుతుంది. అందులో సత్యాల్ని గ్రహించి తద్వారా రక్షణ జ్ఞానం విషయంలో వారు వివేకవంతులౌతారు.'' ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయు నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో లేక సొయంతట నేనేబోధించుచున్నానో వాడు తెలిసికొనును"

(యోహాను 7:17) అంటున్నాడు క్రీస్తు. మీకు గ్రాహ్యంగాని అంశాన్ని ప్రశ్నించి విమర్శించేబదులు ఇప్పటిదాకా మీరు పొందిన వెలుగు ననుసరించి జీవిస్తే మరింత వెలుగు మీకు కలుగుతుంది. క్రీస్తు కృపవల్ల మీరు అవగతం చేసుకున్న ప్రతీ వీధిని నెరవేర్చండి. ఇప్పుడు మీకు సందేహాత్మకంగా ఉన్నవాటిని గ్రహించి నెరవేర్చడానికి అప్పుడు మీకు శక్తి సామర్థ్యాలు లభిస్తాయి.

విద్యావంతులకు, నిరక్షరాస్యులకు అందరికీ అందుబాటులో ఉన్న నిదర్శనం ఒకటుంది. అది అనుభవం, ఆయన వాక్యం, ఆయన వాగ్దానాలు వాస్తవికమైనవోకావో నిగ్గు తేల్చడానికి దేవుడు మనల్ని ఆహ్వానిస్తున్నాడు . "యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుడి" (కీర్తనలు 34;8) అంటూ ఆయన మనల్ని పిలుస్తున్నాడు. ఇంకొకరి మాటమీద ఆధారపడడం కన్నా, స్వయంగా మనమే రుచి చూసి తెలుసుకొనడం మంచిది.

“అడుగుడి మీకు దొరుకును” (యోహాను 16:24) అంటున్నాడాయన. ఆయన వాగ్దానాలు నెరవేరతాయి. అవి ఎన్నడూ విఫలమవ్వలేదు. అయ్యే అవకాశమూలేదు. యేసు చెంతకు వచ్చి ఆయన ప్రేమలో మనం ఉత్సాహించినపుడు ఆయన సన్నిధి కాంతిలో మన సందేహాలు, మన చీకట్లు మాయమౌతాయి. ఆయన మనలను అంధకార సంబంధమైనఅధికారములో నుండి విడుదల పొందుతాను. తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నీవాసులుగా చేసెను”( కొలస్సీ 1:13) అంటున్నాడు అపొస్తలుడైన్ల పౌలు. మరణంనుంచి జీవానికి వెళ్తున్న ప్రతీవాడు “దేవుని సత్యవంతుడను మాటకు ముద్ర (యోహాను 3:33) వేయగలుగుతున్నాడు. అతడు ఇలా సాక్ష్యమీయగలుగుతాడు. “నాకు సహాయం అవసరంకాగా, దాన్ని యేసులో కనుగొన్నాను. ఆయన నా అవసరాలు తీర్చాడు; ఆకలిగొన్న నాహృదయాన్ని తృప్తిపరిచాడు. బైబిలు ఇప్పుడునాకు యేసు క్రీస్తును గూర్చిన ఆవిష్కరణ. యేసును నేనెందుకు నమ్ముతున్నాని అడుగుతారా ? ఎందుకంటే ఆయన నాకు పరమ

రక్షకుడు. నేనుబేబీలును ఎందుకు నమ్ముతున్నాను? ఎందుకంటే అది నాఆత్మకు దేవునిస్వరం." బైబిలు నిజమని, క్రీస్తు దేవుని కుమారుడని ఘోషించేసాక్ష్యం మనలోనే ఉంది. మనంచమత్కారంగా అల్లిన కథల్ని అనుసరించటం లేదనిమనకు తెలుసు.

పేతురు విశ్వాసులకు ఇలా హితవు పలుకుతున్నాడు. "మన ప్రభువు రక్షకుడెన్ల యేసు క్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధిపొందుడి" (2 పేతురు 3:18). దైవ ప్రజలు కృపయందు పెరిగినప్పుడు, దేవుని వాక్యాన్ని గూర్చిన స్పష్టమైన అవగాహనను నిత్యము పొందుతూ ఉంటారు. వాక్యంలోని పవిత్ర సత్యాల్ని గూర్చి నూతన రమ్యం అయిన వెలుగును పొందుతారు. అన్ని యుగాల్లోను సంఘ చరిత్రను గూర్చిన సత్యం ఇదే. అంతవరకూ కొనసాగే నత్యం కూడ ఇదే. ''పట్టపగలగు వరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు నీతిమంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును" (సామెతలు 4:18).

మానసిక అభివృద్ధికి వాగ్దానాన్ని స్వీకరిస్తూ, మహాశక్తుల్ని దేవుని శక్తితో సంయుక్తపరచి మనకున్న ప్రతీశక్తిని వెలుగుకు నిలయమైన దేవునితో ప్రత్యక్ష సంబంధం ఏర్పర్చుకుంటే మనం భవిష్యత్తును విశ్వాసంతో ఎదుర్కోవచ్చు. దైవ కృపల విషయంలో మనల్ని గజిబిజి పరచిందంతా అప్పుడు తేట తెల్లమవ్వనున్నందుకు ఉత్సహించవచ్చు. గ్రహించడానికి కష్టమైన విషయాలు అప్పుడు బోధపడతాయి. పరిమిత జ్ఞానంగల మన మనసులు ఎక్కడైతే గందరగోళం, లక్ష్య వైఫల్యం కనుగొన్నవో అక్కడ సంపూర్ణమైన, మనోహరమైన్ల సామరస్యాన్ని కనుగొంటాయి. “ఇప్పుడుఅద్దములో చూచినట్లు సూచ నగాచూచుచున్నాము. అప్పుడుముఖాముఖిగాచూతుము. ఇప్పుడు కొంతవరకే ఎరిగి యున్నాము. అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును” (కొరి 1:12).

## 13వ అధ్యాయం - ప్రభువునందు ఆనందం

దేవుని ప్రజలు క్రీస్తుకు రాయబారులుగా ఉంటూ ఆయన మంచితనాన్ని కృపను ప్రదర్శించడానికి ఆహ్వానితులు. యేసు తండ్రి ప్రవర్తనను బయలుపర్చు తున్నట్లే మనంకూడ క్రీస్తు కరుణాకటాక్షాలు ప్రేమానురాగాలు ఎరుగని వారికి ఆయనను బయలుపర్చాల్సివున్నాం. ''నీవు నన్ను లోకమునకుపంపిన ప్రకారము నేనునూ వారిని లోకమునకు పంపితిని'' అన్నాడు యేసు. “వారి యందు నేనునూ నాయందు నీవును ఉండుట వలన నీవు నన్ను పంపితివని లోకము తెలుసుకొనునట్లు” (యోహాను 17:18-23),

అపొస్తలుడైన పౌలు యేసు శిష్యులకు ఇలా ఉద్భోధిస్తున్నాడు. “మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు”(2కొరింథి3:2,3)తన బిడ్డల ప్రతీ ఒక్కరిలోను యేసు లోకానికి ఒక లేఖ పంపుతున్నాడు. మీరు క్రీస్తు అనుచరులెల్లే మీ

కుటుంబానికి, మీ గ్రామానికి, మీ వీధికి మీకు ఒక ఉత్తరాన్ని పంపుతున్నాడు. మీలో నివశిస్తున్న క్రీస్తు తనతో పరిచయం లేని వారి హృదయాల తో మాట్లాడగోరుతున్నాడు. వారు బైబిలు చదవకపోవచ్చు, బైబిలు పుటల్లో నుండి వినవచ్చే స్వరాన్ని వారు వినకపోవచ్చు దైవ కార్యాలద్వారా వ్యక్తమౌతున్న ప్రేమను వారు చూడలేకపోవచ్చు. ఏమేన్టి మీరు యేసుకు నిజమైన్ల రాయబారి అయితే ఆయన మంచితనాన్ని కొంతవరకు మీద్వారా వారు గ్రహించి ఆయనను ప్రేమించి ఆయన సేవ చేయడానికి సాధ్యపడుతుంది.

క్రైస్తవులు పరలోక మార్గంలో వెలుగు నింపేవారు. తమ ప్రకాశిస్తున్న క్రీస్తు వెలుగునువారు లోకానికి ప్రతిఫలింపజేయాల్సివున్నారు. వారి జీవిత సరళి, ప్రవర్తనను బట్టి క్రీస్తును, ఆయన సేవను గూర్చి ఇతరులు సరియైన అభిప్రాయం ఏర్పరచుకోగలిగి ఉండాలి. మనం క్రీస్తుకు రాయబారులమైతే, ఆయన సేవను ఆకర్షణీయం చేస్తాం. నిజం చెప్పాలంటే అది ఉత్సాహభరిత సేవ. భారంగా, విచారంగా మసలుతూ సణుగుకొంటూ

గొణుగుకొంటూ ఫిర్యాదులు చేసేవారు దేవుని గురించి క్రైస్తవ జీవితం గురించి ఇతరులకు దురభిప్రాయం కలిగిస్తున్నారు. తనబిడ్డలుసంతోషంగా నివశించటం దేవునికి ఇష్టంలేదన్న అభిప్రాయాన్ని వారు కలిగిస్తారు. ఈ విధంగా వారు దేవునికి వ్యతిరేకముగా అబద్ధ సాక్ష్యం పలుకుతారు.

దేవుని బిడ్డల్లో అపనమ్మకం నిస్పృహ పుట్టించగలిగినప్పుడు సాతాను ఎంతో సంతోషిస్తాడు. దేవుని మనం అనుమానించటం, మనల్ని రక్షించేందుకు ఆయనకున్న శక్తి సామర్థ్యాన్ని శంకించి చూడడం అతడికి అమితానందం. తన కార్యాలవల్ల మనకు హాని కలిగించడమే దేవుని ఉద్దేశమని మనల్ని నమ్మించడానికి చూస్తాడు. ప్రభువు దయ, కనికరాలు లేనివానిగా చిత్రించడానికే సాతానుడీ అవిశ్రాంతకృషి, దేవుని గూర్చిన సత్యాన్ని అదే పనిగా వక్రీకరిస్తాడు. దేవుని విషయమె మనసులో తప్పుడు ఊహలు అభిప్రాయాలు పుట్టిస్తాడు. అప్పుడు మన పరమ జనకుని గూర్చిన సత్యాలపై

మనసు నిలవడానికి బదులుసాతాను సృష్టించే అపోహాలపై మనస పెట్టి దేవుని శంకిచటం, ఆయ నను గూర్చి గొణుగుకోవటం చేస్తాం. మన మతపరమైన్న జీవితంలో సంతోషం లేకుండా చేయడానికి సాతాను సర్వదా ప్రయత్నిస్తునేవుంటాడు. అదీ శ్రమతో, కష్టంతో కూడిన పనిగా కనిపించేటట్లు చేస్తాడు. మతాన్ని గూర్చి క్రైస్తవుడు తన నమ్మకం ద్వారా ఈ దృక్పధాన్ని కనబర్చితే అతడు సాతాను అబద్ధానికి మద్దతు పలుకుతున్నట్లే..

దేవుని ప్రేమను శంకించి ఆయన వాగ్దానాలని నమ్మనట్లు కనిపించినప్పుడు మనం దేవుని అగౌరవపర్చి పరిశుద్ధాత్మను దుఖ:పరుస్తున్న వారమవుతాము. ఒక తల్లి తన జీవితమంతా తనబిడ్డలమంచికోసం సదుపాయంకోసం ధారపోసినప్పుడు తన బిడ్డలు ప్రతి నిత్యం ఆమె గురించి ఫిర్యాదులు చేస్తుంటే ఆమె ఏమనుకుంటుంది? ఆమె ప్రేమ నిజమైనదికాదని వారు నమ్మరనుకుందాం. అది ఆమె హృదయాన్ని బద్దలుకొడు తుంది.

తన బిడ్డలు ఇలా వ్యవహరిస్తే ఏ తండ్రి అయినా ఎలా స్పందిస్తాడు? మనకు జీవం కలిగేందుకు గాను మనపట్ల తనకున్న ప్రేమను బట్టి తన అద్వితీయ కుమారుని అర్పించిన మన పరమ జనకుని ప్రేమను మనం శంకించినపుడు ఆయన మనల్ని ఎలా పరిగణిస్తాడు? అపొస్తలుడిలా వ్రాస్తున్నాడు, "తనసొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? "(రోమా 8:32) అయినా ఎందరు తమ మాటల్లో కాకపోయినా తమ క్రియల్లో ఇలా అంటున్నారు, "నావిషయములో ఇది ప్రభువుచిత్తం కాకపోవచ్చు. ఆయన ఇతరుల్ని ప్రేమిస్తున్నాడేమోగాని నన్ను మాత్రం ప్రేమించలేదు"..

ఇదంతా మీ ఆత్మకే హానికరం. మీరు పెలుబుచ్చే ప్రతి సందేశం సాతాను శోధనకు ఆహ్వానం. మీలో సంశయించే తత్వాన్ని అది బలోపేతం చేస్తుంది.

సేవలందించే దూతల్ని దుఖ:పర్చిమీవద్దనుంచి తరిమివేస్తుంది. సాతాను మిమ్ముల్ని శోధించినపుడు సందేహాల్ని సూచించే ఒక్క మాటకూడ పలకకండి. అతడి సలహాలకు తలుపు తెరవడానికి మీరు ఎంపిక చేసుకుంటే మీలో అపనమ్మకం చోటుచేసు కుంటుంది. మీరు తిరుగుబాటు ధోరిణిలో ప్రశ్నించటం మొదలుపెడతారు. మీరు మీ మనో భావాలు వ్యక్తంచేస్తే, మీరు వెలిబుచ్చే ప్రతీ సంశయం మీపే ప్రతి స్పందించడమే కాక, అది ఒక విత్తనంగా పరిణమించి మొలకెత్తి ఇతరుల జీవితంలో ఫలాలు ఫలిస్తుంది. మీ మాటల ప్రభావాన్ని నిర్వీర్యంచేయడం అసాధ్యం. సాతాను శోధననుంచి ఉరుల నుంచి మీరు తప్పించుకోవచ్చునేమోగాని మీ ప్రభావం స్పశించిన వారందరూ మీరు రగిలించిన అవిశ్వాసజ్వాలల నుంచి తప్పించుకోలేకపోవచ్చు. మనం ఆధ్యాత్మిక శక్తిని జీవాన్ని ఇచ్చే మాటలే మాట్లాడడం ఎంతో ప్రాముఖ్యం.

మీపరమగురువుయేసుని గూర్చి లోకానికి మీరు ఎలాంటి నివేదికను సమర్పిస్తున్నారో తెలుసుకోవడానికి దేవదూతలు అతిశ్రద్ధగా వింటున్నారు. మీ పక్షంగా తండ్రిముందు విజ్ఞాపన చేయడానికి జీవిస్తున్న ఆ ప్రభువు గురించే సంభాషణ జరగనీయండి. ఒక స్నేహితునితో కరచాలనం చేసినపుడు మీ పెదవులపై నుంచి, మీ హృదయంలోనుంచి దేవ సంస్తుతి మాటలు వెలువబడనీయండి. అతడి తలంపులు యేసుపై కేంద్రీకృతం కావడానికి ఇది తోడ్పడుతుంది. శ్రమలు అందరికి కలుగుతాయి. భరించలేని దుఖాలు, జయించలేని శోధనలు ఎదురవుతాయి. మీ కష్టాల్ని మీతోటి మానవులకు చెప్పుకోక వాటన్నిటినీ ప్రార్థన ద్వారా దేవునికి నివేదించుకోండి. సందేహం, నిరాశ వెలిబుచ్చే ఒక్క మాటకూడ పలకకూడదన్న నియమాన్ని పాటించండి. నిరీక్షణ పుట్టించి, ఆనందాన్ని కలిగించే మాటలు మాట్లాడడం ద్వారా ఇతరుల జీవితాన్ని ఉత్తేజపర్చి వారి కృషికి చేయూతనివ్వడంలో మీరు ఎంతో సాయం చేయగలుగుతారు.

స్వార్థంతో, దుష్ట శక్తులతో పోరాటంలో శోధన తీవ్ర వత్తిడికి గురై కూలిపో వడానికి దాదాపు సిద్ధంగావున్న వీరులు చాలామంది ఉన్నారు. అలాంటి వ్యక్తి జరుపుతున్న పోరాటంలో తడిని నిరుత్సాహపర్చవద్దు. ధైర్యం, నిరీక్షణ కలిగించే మాటలతో అతనిని ఉద్రేకపర్చి ముందుకు సాగమంటూ ప్రోత్సహించండి. ఈ విధంగా క్రీస్తువెలుగు మీనుంచి ప్రకాశించవచ్చు. "మనలో ఎవడును తనకోసమే బ్రతకడు'' (రోమా14:7) మనకు తెలియ కుండానే మనం చూసే ప్రభావం వల్ల ఇతరులు ఉద్రేకాన్ని, బలాన్ని పొందవచ్చు. లేదా అధైర్యంచెంది క్రీస్తునుంచి, సత్యంనుంచి వెనుదిరిగి పోవచ్చు. క్రీస్తు జీవితం, శీలాన్ని గురించి పెక్కుమందిలో తప్పుడు అభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. ఆయనలో ఉత్సాహం, ఉద్రేకం లేదని, యన కొరకొరలాడుతూ కఠిన ముఖ పైఖరితో ఉంటాడనీ, సంతోషం లేని వాడని వారి ఊహ. ఈ దురభిప్రాయాలు పెక్కు సందర్భాలలో మతానుభావాన్ని పూర్తిగా మార్చివేస్తాయి..

యేసు కన్నీళ్ళు విడిచాడని ఆయన ఎన్నడూ మందహాసం చేయలేదని తరచు వింటాం. మనరక్షకుడు నిజంగా వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించిన వాడుగాను జీవించాడు. ఎందుకంటే మనుషుల విచారాలు, దుఖాలు ఆయన హృదయాన్ని బహుగా గాయపర్చాయి. ఆయన జీవితం ఆత్మ ఉపేక్షతోను, చింతల బాధలతోను నిండి ఉన్నప్పటికీ ఆయన మానసికంగా కుంగిపోలేదు. ఆయన ముఖంలో దుఃఖం బాధల ఛాయలు కనిపించలేదు. ఆయన ముఖంలో శాంతి ప్రశాంతతలు ఉట్టిపడేవి. ఆయన హృదయం జీవపు ఊటల నిలయం. ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ విశ్రాంతి, సమాధానం, సంతోషం, ఆనందాన్ని పంచాడు.

మన రక్షకుడు గంభీరత, చిత్తశుద్ధి కనపర్చాడు. విచారం, అసంతృప్తి ఎన్నడూ కనపర్చలేదు. ఆయనను అనుకరించేవారి జీవితంలో చిత్తశుద్ధితో కూడిన కార్యదీక్ష ఉంటుంది. వ్యక్తి విషయంలోవారికి నిబద్ధత ఉంటుంది. నిర్లక్ష్య స్వభావాన్ని పెరగ నీయరు. అల్లరితో కూడిన

వినోదం అసభ్య హాస్యం ఉండవు. యేసు మతంలో సమాధానం నదిలా ప్రవహిస్తుంది.అది ఉత్సాహజ్వాలనుర్పివేయదు. ఆనందాన్ని నియంత్రించదు. ముఖం మీదచిరునవ్వునుమరుగువర్చదు. క్రీస్తువచ్చింది సేవచేయడానికేగాని, సేవచేయించు కోవడానికి కాదు.హృదయంలో ఆయన ప్రేమరాజ్యమేలినప్పుడు మనంఆయన ఆద ర్శాన్ని అనుసరిస్తాం.

ఇతరులు చేసిన అన్యాయాల్ని చూపిననిర్దయను మరిచిపోకుండా మనసులో ఉంచుకుంటే క్రీస్తు మనల్ని ప్రేమిస్తున్నట్లు వారిని ప్రేమించటం మనకు కష్టమౌతుంది. అలాకాక, మనపట్ల క్రీస్తు ప్రేమ కనికరాల్ని మననం చేసుకున్నట్లయితే అదే స్ఫూర్తితో మనం ఇతరులకు సేవచేస్తాం, ఇతరులలోని పొరపాట్లు అసంపూర్ణతలు మనకు కొట్టుకొచ్చినట్లు కనిపిస్తున్నా, మనం ఒకరినొకరు ప్రేమించి గౌరవించుకోవాలి. వినయ మనస్సు, సార్థోపేక్ష పెంపొందించు కోవాలి. ఇతరుల అపరాధాల విషయంలో సహనం, దయాళూ త్వం

చూపించాలి. ఇది స్వార్థాన్ని నిర్మూలించి మనల్ని విశాలహృదయుల్ని ఉదార స్వభావుల్ని చేస్తుంది.

కీర్తనకారుడిలా అంటున్నాడు, “యెహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము, దేశమందు నివశించి సత్యము ననుసరించుము” (కీర్త37:3) “యెహోవా యందునమ్మికయుంచుము” ఏనాటిభారాలు, చింతలు, ఆందోళనలు ఆనాటికి ఉంటాయి. మనం ఒకరినొకరు కలుసుకొన్నప్పుడు పరస్పర కష్ట సుఖాల్ని గురించి సహజంగా మాట్లాడుకుంటాము. ఎరువు తెచ్చుకున్న కష్టాలెన్నో అందులో వుంటాయి. ఎన్నో భయాందోళనలు వ్యక్తమవుతాయి. మన కష్టాల మొర ఆలకించి, మనప్రతీఅవసరములో సహాయం చేయడానికి దయగల, ప్రేమగల రక్షకుడు లేడా అని ఎవరైనా భావించేటట్లు వాటిని హావ భావాలతో ఆంధోళనగా నివేదిస్తాం.

కొందరైతే నిరంతరం భీతి చెందుతూ లేనిపోని శ్రమలు తెచ్చిపెట్టుకుంటారు. ప్రతి దినమూ దైవ ప్రేమా చిహ్నాలు వారిచుట్టూవుంటాయి. ప్రతి

దినమూ ఆయన అనుగ్రహించేసదుపాయాల్ని అనుభవిస్తుంటారు. కాని ఆ ఉపకారాన్ని వారు విస్మరిస్తారు. నిత్యమూవారిమనసులుఏదో అ ప్రియమైనదాన్నిగురించి ఆలోచించి అదిజరుగు తుందని భయపడతారు. లేదా ఏదో సమస్య ఏర్పడవచ్చు. అది చిన్నదే అయినా తాము పొందిన మేళ్ళ నిమిత్తము కృతజ్ఞతలు తెలపకుండా అది వారికి గుడ్డితనము కలిగిస్తుంది. తమకు ఎదురయ్యే సమస్యలు వారిని దేవుని చెంతకు నడిపించే బదులు ఆయన నుంచి వేరు పర్చుతాయి. ఎందుకంటే అవి అశాంతిని, ఆందోళనను రేపుతాయి.

ఇలా అవిశ్వాసం కనపర్చడం మంచిదేనా? మనం కృతఘ్నులం, అవిశ్వాసులం ఎందుకవ్వాలి? యేసు మన మిత్రుడు. మన సంక్షేమం పరలోకవాసులకు అమితాసక్తి. మన అనుదిన జీవిత ఆంధోళనలు ఆవేదనలు మనసును పాడుచేసి మొద్దుబార్చనీయ కూడదు. అలా జరగనిస్తే మన ఉద్రేకాన్ని, ఉద్వేగాల్ని రెచ్చగొట్టేది ఏదో ఒకటి ఎన్నడూ ఉంటూనే ఉంటుంది. కష్టాలు

భరించడంలో తోడ్పడకపోగా మనల్ని బలహీనపర్చే ఆంధోళనలకు మనం గురి కాకూడదు. వ్యాపారంలో మీకు ఆందోళనలు కలుగవచ్చు. వ్యాపారంలో మీభవిష్యత్తు ఏమంత ఉజ్వలంగాకనిపించకపోవచ్చు. నష్టం వస్తుందన్న జంకుపుట్టవచ్చు. అయినా నిరుత్సాహపడవద్దు. మీఆంధోళన, చింతదేవుని ముందు ఉంచి ప్రశాంతముగా సంతోషముగా నుండండి. మీ వ్యవహారాల్ని విజ్ఞతతో నిభాయించి నష్టం వాటిల్లకుండా చూసేందుకు వివేకంకోసం ప్రార్థించండి. మంచి ఫలితాలు సాధించడానికి మీశక్తి మేరకుకృషి చేయండి. యేసు తన సహాయాన్ని వాగ్దానం చేస్తున్నాడు. కాని అది మన వంతు కృషి చేసిన తకువాతే మన సహాయకుడు, యేసుపై ఆధారపడి మీ శక్తి మేరకు కృషి చేసిన మీదట కలిగే ఫలితాన్ని సంతోషంగా అంగీకరించండి.

తన ప్రజలు చింతలతో కృంగిపోవాలన్నది దేవుని చిత్తంకాదు. మన ప్రభువు మనల్ని వంచించడు. "భయపడకుడి, మీ మార్గములో అపాయములులేవు" అని మనతో చెప్పడు.

శ్రమలు, అపాయాలు పొంచివున్నాయని ఆయనకు తెలుసు. ఆయన మనతో దాపరికం లేకుండా వ్యవహరిస్తాడు. తన ప్రజల్ని పాపం, దుర్మాగత నిండిన ఈ లోకంలో నుంచి తీసుకుపోతానని ఆయన అనడంలేదుగాని వారికి నిత్య ఆశ్రయ దుర్గాన్ని చూపిస్తాడు. తన శిష్యులకోసం ఆయన ఇలా ప్రార్థన చేసాడు, “నీవు లోకములో నుండి వారిని తీసుకొని పొమ్మని నేను ప్రార్థించుటలేదుగాని, దుష్టునినుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను” “లోకములో మీకు శ్రమలు కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి,
నేనులోకమునుజయించియున్నాను’‘ (యోహాను17:15,16:33) అంటున్నాడాయన.

దేవునియందు నమ్మకముంచడం అవసరం అన్న అంశంపై క్రీస్తు తన శిష్యులకు కొండమీది ప్రసంగంలో విలువైన పాఠాలు నేర్పించాడు. ఆ పాఠాలు అన్ని యుగాల్లోని దైవ జనులకోసం ఉద్దేశించబడ్డాయి, ఉపదేశం, ఆదరణ, అందించేందుకు అవి ఇప్పుడు మనకు

వస్తున్నాయి. చీకు చింతా లేకుండా స్తుతి గీతాలు పాడుకుంటూ ఆకాశ విశాలంలో ఎగిరే పక్షుల వంక చూపిస్తూ తన అనుచరులతో యేసు " అవి విత్తవు, కోయవు" అన్నాడు. అయినాపరమ జనకుడు వాటికి ఆహారం సమకూర్చుతున్నాడు. "మీరు వాటికంటే బహు శ్రేష్ఠులుకారా?" (మత్తయి6:26) ప్రశ్నిస్తున్నాడు రక్షకుడు. విశ్వపోషకుడెన్ల దేవుడు తన చేయి తెరచి మానవులు, జంతువులు సమస్త ప్రాణులకు పోషణ కల్పిస్తున్నాడు. ఆకాశ పక్షులుకూడ ఆయన గుర్తింపును పొందాయి. ఆయన వాటినోళ్ళలోనికి ఆహారం విడువడు, గాని వాటి అవసరాలు తీర్చడానికి ఏర్పాట్లు చేస్తాడు. వాటినిమిత్తం ఆయన చెల్లాచెదురుచేసిన గింజల్ని అవి ఏరుకొని తినాలి, తమ బుల్లిబుల్లి గూడులకు అవసరమైన్ల సామాగ్రిని అవి సమకూర్చుకోవాలి. అవి తమ పక్షి కూనల్ని సాకుకోవాలి. అవి పాటలు పాడుకుంటూ పనికి వెళ్ళిపోతాయి, ఎందుకంటే, "మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు "మీరు వారికంటే బహు శ్రేష్టుకారా?"

జ్ఞానంగల ఆధ్యాత్మిక ఆరా ధికులుగా మీరుఆకాశ పక్షులకన్నా ఎక్కువ విలువేన్లవారు కారా? మన సృష్టికర్త,మన జీవానికి ఆధారభూతుడు, తన స్వరూపంలో మనల్ని సృజించినవాడు అయినా దేవుడు తనను నమ్మిన మనకు అవసరమైన్ల వాటిని అనుగ్రహించడా? పొలంలో విస్తారంగా పెరిగే అందమైన పువ్వులపైకి శిష్యుల గమనాన్ని త్రిప్పాడు క్రీస్తు,

మానవుల యెడల తన ప్రేమకు ప్రతీకగా ఆయన వాటిని సూచిస్తున్నాడు. “అడవి పువ్వులు ఎలాగు పెరుగుచున్నవో ఆలోచించుడి అన్నాడు ఆయన. సామాన్యమైన, స్వాభావికమెన్ల ఈ పువ్వుల సౌందర్యం సొలోమోను రాజు వైభవం కన్నా ఎంతో గొప్పది. మానవ కళా నైపుణ్యం ఉత్పత్తి చేయగల అతి రమ్యమైన వస్త్రం, దేవ సృష్టిలోని అతి సామాన్యమైన, సుందరమైన పువ్వులతో సరితూగలేదు. “నేడుండి, రేపు పొయ్యిలో వేయబడుడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయునుగదా’

(మత్తయి6:28-30). అని యేసు ప్రశ్నిస్తున్నాడు. ఒకరోజుండి ఎండిపోయే పువ్వులకు ఆ దివ్యకాళాకారుడు వివిధమైన రంగులువేస్తే, తన పోలిక చొప్పున తాను సృజించిన మనుషుల విషయములో ఆయన ఇంకేంత ఎక్కువ శ్రద్ధ తీసుకుంటాడు? విశ్వాసంలేని హృదయంలో పుట్టే ఆంధోళన, సందిగ్ధత, సంశయాలకు క్రీస్తు నేర్పిన ఈ పాఠం ఒక గద్దింపు.

తన బిడ్డలందరూ సంతోషముగా, సమాధానంగా, విధేయులుగా ఉండాలని ప్రభువు ఆకాంక్షిస్తున్నాడు. "శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నాశాంతినే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రహించుటలేదు. మీ హృదయమును కలవరపడనివ్వ్య కుడి, వెరవనీయ్యుకుడి " "మీయుందు సంతోషముఉండవలెననియు, మీసంతోషము సంపూర్ణము కావలెననియు ఈ సం గతులు మీతో చెప్పు చున్నాను" (యోహాను 14:27,15:11)

స్వార్థ ప్రయోజనాల దృష్టితో విధి నిర్వహణ వెలుపల మనం పొంద జూసే ఆనందం సమతూకాన్ని కోల్పోయి, క్షణికమే గతించిపోతుంది. ఆత్మ ఒంటరితనానికి దుఖ్ఖానికి లోనవుతుంది. అయితే ఆత్మకు దేవుని సేనలో ఆనందం, సంతృప్తి కలుగుతాయి. అనిశ్చత మార్గాల్లో నడవడానికి దేవుడు క్రైస్తవుణి విడిచిపెట్టడు. సంతాపాలు, ఆశాభంగాలు, అనుభవించాడనికి అతణివిడువడు. ఈ జీవితంలో ఆనం దాన్ని పొందలేక పోయినా నిత్య జీవానికి నిరీక్షించడంలో ఆనందాన్ని మనం పొందవచ్చు.

ఈలోకంలో సయితం క్రైస్తవులకు క్రీస్తుతో సహవాస సంతోషం కలుగవచ్చు. ఆయన ప్రేమ, ప్రకాశత, ఆయన సన్నిధీ, ఓదార్పు వారికి లభించవచ్చు. జీవితంలో ప్రతీ మెట్టు మనల్ని క్రీస్తుకు మరింత దగ్గరచేయవచ్చు. ఆయన ప్రేమలో మరింత లోతైన అనుభూతి కలిగించవచ్చు. ధన్యమెన్ల ఆ సమాధాన గృహానికి ఒక మెట్టు దగ్గరకు చేర్చవచ్చు. అందుచేత మన నమ్మకాన్ని విడిచి పెట్టక ముందు స్థిరమైన నిశ్చయతను కలిగి

ఉందాం. "ఇంతవరకు యెహోవా మనకు సహాయము చేసెను"(1సమూ9:12).

అంతం వరకు ఆయన మనకు సహాయం చేస్తాడు. సంహారకుడి చేతినుంచి మనల్ని రక్షించడానికి, మనల్ని ఓదార్చడానికి ప్రభువు చేసిన కార్యాల్ని స్మరణకుతెచ్చే చిహ్నాలని మన ముందు ఉంచుకొందాం. దేవుడు, మన యెడల కనబర్చుతున్న కృపాతిశయాల్ని ఆయన తుడిచివేసిన కన్నీరు, చల్లార్చిన ఆవేదనలు, తొలగించిన భయాందోళనలు, తీర్చిన అవసరాలు, కుమ్మరించిన దీవెనలు, స్మృతి పథంలో తాజాగా ఉంచుకొని మన జీవిత యాత్ర శేష భాగంలో మన ముందున్న సమస్తాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైనన్ల బలాన్ని, శక్తిని సంపాదించుకొందాం.

మనముందున్న పోరాటంలో క్రొత్త ఆందోళనలు ఎదురవ్వడం తథ్యం. అయితే జరిగిపోయినా దాన్ని జరగాల్సినదాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలా చెప్పవచ్చు, "ఇంతవరకు యెహోవా మనకు సహాయము చేసెను" నీ కముములు

ఇనువనియు, ఇత్తడివియునై యుండును" (ద్వితి 33:25) మనకు కలిగే శ్రమ, దాన్ని భరించడానికి దేవుడు మనకిచ్చే శక్తిని మించివుండదు. కనుక చేయాల్సినవని ఎక్కడ ఉంటే అక్కడ చేపట్టి ఏది ఏమైనా శ్రమకు చాలినంత శక్తిని ఆయిన అనుగ్రహిస్తాడని విశ్వాసంతో దాన్ని నిర్వహిద్దాం.

నిర్ణీతకాలంలో దేవుని బిడ్డల ప్రవేశం కోసం పరలోక ద్వారాలు తెరవ బడతాయి. మహిమరాజు పలికే ఈ మాటలు హృదయ రంజకమైన్ల సంగీతంలా వారి చెవులకు వినిపిస్తాయి. "నాతండ్రి చేత ఆశీర్వదింపబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్దపరచబడిన రాజ్యము స్వతంత్రించుకొనుడి" (మత్తయి 25:34).

యేసు తమ కోసం సిద్ధం చేస్తున్న గృహాన్ని స్వతంత్రించుకోవడానికి రక్షణ పొందినవారు అప్పుడు ఆహ్వానింపబడతారు. అక్కడ వారికుండే మిత్రద్రోహులు, అబద్ధికులు, విగ్రహారాధికులు, నీతిబాహ్యులు, అవిశ్వాసులుకాదు. దైవ కృప వల్ల సాతానుపై విజయం సాధించి, పరిపూర్ణ ప్రవర్తనలు

గలవారే వారికి మిత్రులు. వారిని ఇక్కడబాధించే ప్రతీ పాప స్వభావాన్ని, ప్రతీ అసంపూర్ణతను క్రీస్తు రక్తం తుడిచివేస్తుంది.

సూర్యకాంతిని తలదన్నే ఆయన మహిమ ప్రకాశత, ఔన్నత్యం వారీ కనుగ్రహింప బడుతుంది. ఆయనమానవసౌందర్యం, అనగాఆయన ప్రవర్తన సంపూర్ణత్వం వారి ద్వారా ప్రకాశిస్తుంది. బహిర్గతమైన్ల ఈ ఔన్నత్యానికన్నా ఇదెంతో విలువగలది. ఆ మహా శ్వేత సింహాసనం ముందువారు నిర్దోషులుగా నిలిచి దేవదూతల ఘనత, ఆధిక్యాల్లో పాలు పంచుకొంటారు.

తాను పొందనున్న మహిమకరమైన్ల స్వాస్థ్యం దృష్ట్యా ‘ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగానేమియియ్యగలడు” (మత్తయి 16:26). అతడు నిరుపేదేకావచ్చు. అయినా లోకం ఇవ్వలేని భాగ్యం, గౌరవం, అతనిలో దాగి వుంటాయి. పాపం నుంచి విమోచన, శుద్ధీకరణ పొంది దేవ సేవకు తన సర్వ శక్తుల్ని అంకితం చేసుకున్న ఆత్మ అపారమైన విలువను సంతరించుకొంటుంది.

పరలోకంలో పెద్ద సన్నిధిలోను దూతల మధ్యను విమోచన పొందిన ఒక్క ఆత్మను గురించి ఆనందం వెల్లువిరుస్తుంది. ఆ ఆనందం పరిశుద్ధ విజయ గీతాపాలతో వ్యక్తం చేయ బడుతుంది.

గ్రంధకర్త అయిన ఎలెన్ వైట్ ఈ పుస్తకమును వ్రాసినారు (1827-1915) ఆమె రచియిత్రిగాను, మత బోధకురాలుగాను మూడు ఖండములలో గొప్ప ప్రసిద్ధి పొందినారు. పోలెండ్లోవున్న మైనీ ప్రాంతములో జన్మించారు. న్యూ ఇంగ్లాండు రాష్ట్రములో ఆమె బాల్యం గడిపారు. సువార్త సేవకై (దేశాంతర సేవకై) అమెరికా సంయుక్త రాష్ట్రములలో మధ్య ప్రాంతము మరియు ఉత్తర భాగములో నివిశ్రామముగా ప్రయాణించారు. 1885 నుండి 1887 (సంవత్సరముల) వరకు ఐరోపా ఖండములో ఉన్న ప్రముఖ దేశములో గొప్ప సభలలో ప్రసంగించారు. అలాగే పరిచర్యకు సమర్పించుకొనినప్పటికినీ ఆమె గ్రంధాలు వ్రాస్తునేవున్నారు. ఆస్ట్రేలియాలోను మరియు న్యూజిలాండ్ లోను తొమ్మిది సంవత్సరములు ఉజ్జీవముగా గడిపారు. ఆమె కలమునుండి

వేదాంతం, విద్య, వైద్య గృహము మరియు క్రైస్తవ
అనుభవమునుగూర్చి చిన్న, పెద్ద గ్రంధములు
నలుబది ఐదు వాల్యూములు వెలువడినవి. ఇంకా
అనేక భాషలలో తర్జుమా చేయబడి, లక్షల కొలది
ముద్రించబడి పంపిణీ చేయబడినవి. అందులో
ప్రజాదరణపొంది, గొప్ప ప్రసిద్ధి కెక్కిన పుస్తకం
క్రీస్తుయొద్దకు మెట్లు.